

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

27-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 116, పేజీలు : 10+4 వెల : 6.50

## రాహుల్ పాస్‌పోర్టు జారీకి కోర్టు అనుమతి
5లో

## సోనియా కుటుంబానికి ఢిల్లీ హైకోర్టులో ఎదురు దెబ్బ



శుక్రవారం కొత్త పార్లమెంటు భవనాన్ని పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# జాతి గర్వించే రీతిలో కొత్త పార్లమెంటు

**ఉభయసభల ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ**

**స్పీకర్ ఛాంబర్, మిగిలిన ప్రాంగణంలో కలయదిరిగిన పిఎం**

**రేపు తెల్లవారుజామున యాగం, బహుమత ప్రార్థనలతో వేడుక ఆరంభం**

**నాలుగు అంతస్తుల భవనం 64,500 చ.మీ. విస్తీర్ణంలో నిర్మాణం**

**న్యూఢిల్లీ, మే 26:** ప్రతిభారతీయుడు గర్వించదగిన రీతిలో కొత్త పార్లమెంటు భవనం ఉందని ప్రధాని మోడీశుక్రవారం వెల్లడించారు. కొత్తగా నిర్మించిన పార్లమెంటు కాంప్లెక్స్ విడియోను తన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. మై పార్లమెంట్ మై ప్రైడ్ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకోవాలని ప్రజలను కోరారు. తాను రీట్వీట్‌చేసే విడియోను వారే స్వీయ స్వరంతో సోషల్ మీడియాలో ప్రచారంచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం కొత్త పార్లమెంటు భవనంలోని లోక్‌సభ ప్రాంగణంలో మోడీ స్వయంగా పర్యటించి అన్నింటినీ పరిశీలించారు. స్పీకర్ ఛాంబర్‌తోపాటు సభాప్రాంగణం మొత్తం కలియతిరిగారు. అనంతరం విడియోను సైతంతన ట్విట్టర్‌ఖాతాలో ట్వీట్‌చేసారు. లోక్‌సభ, రాజ్యసభ ప్రాంగణాలను మొత్తం ప్రధాని పరిశీలించారు. కాగా కొత్త పార్లమెంటు భవనాన్ని ఆదివారం ≫2



రూ. 75 ప్రత్యేక నాణెం

**న్యూఢిల్లీ, మే 26:** దేశరాజధానిలో కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.75 నాణేన్ని విడుదలచేస్తోంది. ఈ నాణెంపై ప్రధానంగా పార్లమెంటుభవనం ముందు ఉంచిన అశోకస్తంభంపైఉన్న సింహం గుర్తుతో ≫2



## రాజదండం రూపశిల్పులకు ఆహ్వానం
5లో

# ఇది పేదల విజయం

**అమరావతిలో సామాజిక సమతుల్యత సాధిస్తున్నాం**

**50,793 మందికి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ**

**వెంకటపాలెం బహిరంగసభలో ఇళ్ల పట్టాలు, స్థలాల పంపిణీ చేసిన సిఎం**

**సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి విజయం సాధించాం: సిఎం జగన్**



శుక్రవారం వెంకటపాలెం ఆర్-5జోన్‌లో ఇళ్ల స్థలం లబ్ధిదారుకు పట్టాలు అందజేస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు

**విజయవాడ, మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ విద్వేషకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రభుత్వం సాగించిన సుదీర్ఘ న్యాయపోరాటం ఫలితంగానే అమరావతిలో పేదలకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ సాధ్యమైందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పెత్తందారులపై పేదల విజయానికి చిహ్నంగా సామాజిక అమరావతి ఏర్పడిందన్నారు. దేశ చరిత్రలోనే చిరస్థాయిలో నిలిచిపోయే ఘట్టంగా 50,793 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ కార్యక్రమం నిలిచిపోతుందన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్లు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని, మురికివాడలు ఏర్పడతాయని కొన్ని దుషశక్తులు వాదించాయన్నారు. కోర్టులను ఆశ్రయించి భంగపడ్డాయన్నారు. అమరావతి అందరిదన్నారు. పెత్తందారులపై ప్రజలు సాధించిన ఘన విజయానికి నిదర్శనమన్నారు. అమరావతిలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక సమతుల్యత ఏర్పడుతుందన్నారు. రాజధాని అభివృద్ధి సంస్థ(సీఆర్‌డీఏ) పరిధిలో ఇళ్లపట్టాలను అందజేయాలని నిర్ణయించింది. నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకం కింద ఈ పట్టాలను ఇస్తారు. ఈ ప్రాంతంలో ఆర్‌జోన్-5ను ఏర్పాటు చేసి, 1,402.58 ఎకరాల్లో 25 లేఅవుట్లలో 50,793 పాట్లను పేదలకు అందించేందుకు నిర్ణయించింది. వీటితో పాటుగా సీఆర్డీఏ ప్రాంతంలో రూ.433.71కోట్లు నిర్మించిన5,024 టిడ్కోఇళ్లను కూడా లబ్దిదారులకు ఇవ్వదలిచింది. శుక్రవారం గుంటూరుజిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని భారీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు, టిడ్కో లబ్దిదారులకు ప్లాట్లు అప్పగింత పత్రాలను అశేష జనవాహిని హర్షధ్వనుల నడుమ లాంఛనంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముందు సీఎం జగన్ ఆర్‌జోన్-5 లేఅవుట్లు ప్రదర్శన తిలకించారు. పలువురు లబ్దిదారులతో కలిసి గ్రూప్‌ఫోటో దిగారు. అనంతరం సభా స్థలికి చేరకుని వేదికపై ఉన్న దివంత సీఎంవైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు. అనంతరం ఆయన సభావేదికపై నుంచి ప్రజలను ≫2

# టిడిపి మహానాడుకు అంతారెడీ

**రాజమహేంద్రవరంలో నేడు, రేపు 'పసుపు' పండుగ**

**పార్టీ శ్రేణుల్లో ఉరిమే ఉత్సాహం**

**దేశ, విదేశాల నుంచి ప్రతినిధుల రాక**



శుక్రవారం రాజమహేంద్రవరంలో మహానాడు వేదికను పరిశీలిస్తున్న అచ్చెన్నాయుడు, తదితరులు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 26,ప్రభాతవార్త:** ప్రతీ ఏటా తెలుగుదేశం పార్టీకి మహానాడు పండగే. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించడం తెల్సిందే. ఈ సారి మహానాడుకి రాజమహేంద్రవరం వేదిక అయ్యింది. ఈ నెల 27,28 తేదీల్లో నిర్వహించే మహానాడు కోసం వేమగిరిలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొలిరోజు శనివారం తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా వచ్చే ప్రతినిధులతో సభకోసం ఒకవైపు, రెండోరోజు లక్షలాది పట్టే విధంగా విశాల ప్రాంతంలో బహిరంగ సభకు మరోవైపు ఏర్పాట్లుచేశారు. వేసవి తీవ్రతతో పాటు, వర్షం వచ్చిన సరే తట్టుకునే విధంగా పక్కా ఏర్పాట్లు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని వేమగిరి జాతీయ రహదారిని ఆనుకుని మహనుడు కోసం చేసిన ఏర్పాట్లతో ఎటు చూసినా పసుపుమయం పరచుకుంది. పెద్ద పెద్దచక్రాలతో కూడి ఫ్లెక్సీలు, పసుపు జెండాలతో మహానాడు ప్రాంగణప్రాంతమంతా కళకళలాడుతోంది. ఇక మహానాడుకు వివిధప్రాంతాల నుంచి పార్టీశ్రేణులు ఉవ్వెత్తున తరలి రాబోతున్నారు. మళ్లీ మహానాడుకి ఎన్నికలు పూర్తవుతాయి. అందుకే ఇది ఎన్నికల మహానాడు కావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

**రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనున్న మహానాడు:** ఎన్టీఆర్ పుట్టినరోజున మహానాడు జరపడం సహజమే అయినప్పటికీ ఈసారి ఎన్టీఆర్ శతజయంతి కావడం ఒక విశేషం. ఎన్టీఆర్‌కి ఇష్టమైన రాజమహేంద్రవరంలో సెంటిమెంట్‌గా మహానాడు నిర్వహిస్తుండటం విశేషం. గోదావరి జిల్లాలు ఆదినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. ఇక్కడ ఎటు గాలివీస్తే అటే రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు సంభవిస్తాయి. ఎదురుగాలిలో సైతం గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలు టిడిపి పార్టీకి పట్టం కట్టాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా 2006లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా మహానాడు జరపడంతో 2007లో జరిగినమున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపిపార్టీ ఘనవిజయాన్ని అందుకుంది. ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌లో మళ్లీ రాజమహేంద్రవరం మహానాడుకి వేదిక అయ్యింది. పైగా వచ్చేది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈమహానాడు సహజంగానే ప్రాధాన్యత సంతరించుకుంది. గోదావరి ప్రాంతంలో జనసేనకు కూడా పట్టు ఉండటం, ఆ పార్టీతో చెలిమి ఉంటుందన్న సంకేతాలు వస్తున్న తరుణంలో ఇక్కడ జరిగే మహానాడు రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పుతుందని భావిస్తున్నారు. ఎన్నికల శంఖారావాన్ని పూరించే విధంగా ఈ మహానాడులో తీర్మానాలు చేసేఅవకాశంఉంది. ఇప్పటికే అధికార వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనను, పెచ్చు మీరుతున్న వైకాపా వాళ్ల ఆగడాలను ఎండగడుతూ పలు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్న టిడిపి పార్టీ క్యాడర్‌ని మరింత ఉత్తేజితులను చేసే విధంగా ఈ మహానాడు మార్గనిర్దేశం చేస్తుందనడంతో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికే పార్టీ జాతీయ ప్రధాన ≫2



# ప్రముఖ దర్శకుడు కె. వాసు కన్నుమూత

**హైదరాబాద్, మే 26,ప్రభాతవార్త:** సినీపరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్‌నటుడు శరత్‌బాబు మరణవార్త మరవకముందే ప్రముఖ దర్శకుడు కే.వాసు కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఆయన ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సినీపరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ దర్శకుడు ≫2

# నేడు ఢిల్లీలో నీతిఆయోగ్ సదస్సు

**హాజరుకానున్న సిఎం జగన్**

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల27న ఢిల్లీ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరుగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొననున్నారు. ఇందు కోసం ఆయన శుక్రవారం మధ్యాహ్నం తరువాత విజయవాడ (గన్నవరం) విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరారు. నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం జగన్ ఏపీ సాధించిన ప్రగతి, ఆరోగ్యం, పౌష్టికాహారం, వైద్యం, విద్యతదితరంశాలపై సీఎం జగన్ ప్రస్తావిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, నిర్దిష్ట లక్ష్యాలు తదితరంశాలపై సమావేశంలో సీఎం జగన్ తెలియజేస్తారు. రాష్ట్రానికి ఆయా సంక్షేమ రంగాలకు అవసరమైన నిధులు విషయం ప్రస్తావిస్తారు. వీటితో పాటు పలుఅంశాల గురించి సీఎం జగన్ సమావేశంలో వివరిస్తారు. ఈ సమావేశంలో ఏయేఅంశాలు ప్రస్తావించాలి అనే అంశంపై సీఎం జగన్ ఇటీవల అధికారులతో ఉన్నత స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం తరువాత సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షాలను విడిగా కలుసుకునే అవకాశం ఉందంటున్నారు. ఆయన వారితో భేటీ అయి రాష్ట్రానికి రెవెన్యూలోటు నిధులు రూ.10వేల కోట్లుకు పైగా కేటా ≫2

# నేడు మళ్లీ అవినాష్ కేసు విచారణ



**సిబిఐ విచారణలోనే లోపాలున్నాయన్న అవినాష్ న్యాయవాదులు**

**ఇంప్లీడ్ అయిన వివేకా కుమార్తె సునీత తరపు వాదనలు**

**ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేకపోయారంటూ ప్రశ్న**

**నేడు కోర్టు నిర్ణయం వచ్చే అవకాశం**

**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :** ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ అంశంలో వాదనలు కొనసాగుతూ ఉన్నాయి. ఆయన బెయిల్ పై సాధారణంగా నెలకొన్న ఆసక్తిని తాజా జాప్యం మరింత పెంచుతోంది. గురువారం జరగాల్సిన విచారణ శుక్రవారం ఉదయానికి వాయిదాపడింది. వాదనలు ప్రారంభం కాగానే అవినాష్ తరఫున న్యాయవాదులు చాలా సమయం తీసుకున్నారు. తర్వాత సిబిఐతో పాటు ఇంప్లీడ్ అయిన వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. అంతటితో సమయం మీరిపోయింది. దీంతో సిబిఐ వాదనలు విన్పించే అంశాన్ని శనివారానికి వాయిదా వేశారు. ఇది ఇలా ఉండగా కర్నూల్‌లో వారం రోజులుగా కొనసాగిన హైడ్రామా శుక్రవారం ఉదయంకు తెరపడింది. లక్ష్మమ్మ ఆరోగ్యం మెరుగ్గానేఉందని మరింత మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాదుకు తరలిస్తున్నామని అవినాష్ ప్రకటించారు. అంతేకాక తన తల్లి ఆరోగ్యం బాగుండాలనికోరుకున్న కర్నూలు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అవినాష్‌రెడ్డి బెయిల్ విషయంలో రోజురోజుకు ఆసక్తి పెరిగిపోతుంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ విచారిస్తోంది. అయితే విచారణ పేరుతో పిలిచి అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. చాలా మలుపుల తర్వాత శుక్రవారం ముందస్తు బెయిల్‌పై విచారణ జరిగింది. వివేక హత్య కేసులో సిబీఐ ఇంతకాలం చేసిన విచారణలో లోపాలు ఉన్నాయని అవినాష్ తరఫున వాదించారు. ఆ కేసులు మొదట స్టేట్మెంట్ ఇచ్చిన రంగన్న అనే వ్యక్తి విచారణ నుండి తాజా సంఘటనల వరకు అవినాష్ న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఇందులో సిబిఐ అధికారులు ఈ కేసును సెన్సేషనల్‌గా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు తప్ప చేయాల్సిన విచారణ చేయలేదని కోర్టుకు విన్నవించారు. అంతేగాక ముఖ్యంగా అవినాష్ రెడ్డిని ఇంతవరకు విచారిస్తున్నారు తప్ప ఆయనను దోషిగా ఎక్కడ పేర్కొనలేదని కోర్టుకు వివరించారు. అవినాష్ రెడ్డిపై ఇప్పటివరకు ఎలాంటి చార్జెస్ ఫ్రేమ్ చేయలేదని వివరించారు. కేవలం ఆయన విచారణలో ఆయన చెప్పే విషయాల ఆధారంగా ఆయనను దోషిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందన్నారు. కావున ఆయన విచారణకు సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమేనని కావున ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారని వైఎస్ వర్గీయులు వివ రించారు. ఇది ఇలా ఉండగా ఈ కేసులో సిబిఐతో పాటు వివేకానంద రెడ్డి కుమార్తె సునీత తరఫు న్యాయవాదులు కూడా వాదనలు విన్పించారు. వారి వాదనలో ప్రధానంగా ఇప్పటివరకు సిబిఐ ఎందుకు అరెస్టు చేయ లేకపోయింది. విచారణకు వచ్చిన ప్రతిసారి ఎందుకు పంపించారు తెలియాల్సి ఉందన్నారు. అంతేగాక వారం రోజులు కర్నూలులో హైడ్రామా కొనసాగితే ఎందుకు అరెస్టు చేయలేకపోయారని ప్రశ్నించారు. అరెస్టు చేసేందుకు సిబిఐకి చేతకాలేదా లేక అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడానికి సాధ్యపడనంత పరిస్థితులు ఉన్నాయా అని ప్రశ్నించారు. అదే వాస్తవమైతే వారం రోజులుగా ఎదురుగా ఉన్న మనిషిని అరెస్టు చేయలేని సిబిఐ బెయిల్ ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం జగన్

# పెండింగ్ నిధులు మంజూరు చేయండి

**ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరిన సిఎం జగన్**

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రూ.10వేల కోట్లకు పైగా రెవెన్యూలోటు నిధులు అందించినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం జగన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్ సాయంత్రం ఏడుగంటల ప్రాంతంలో నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. రాష్ట్రాభ్యున్నతికి అవసరమైన సమయంలో భారీ నిధులు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమెకు సముచిత రీతిన సత్కరించారు. అనంతరం ఆమెతో సుమారు 40 నిమిషాలు భేటీ అయ్యారు. తమ రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కోరారు. వివిధ అభివృద్ధి పథకాల్లో కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ఆయన శ్లాఘిస్తూనే పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని సీఎం జగన్మోహనరెడ్డి ప్రధాని మోడీకివిజ్ఞప్తి చేసారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ≫2

# ఇది పేదల విజయం

ఉద్దేశించి ఉద్వేగంగా మాట్లాడుతూ అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం న్యాయస్థానాల్లో పోరాటం చేయాల్సి వచ్చింది. అమరావతిలో తనకు తెలిసిన సమాచారాన్ని అనుసరించి గజం స్థలం రూ.17వేల నుంచి రూ20వేల వరకు ఉందన్నారు. ఈ ఖరీదైన ప్రాంతంలో పేదలకు సెంటు భూమి ఇస్తే రూ.10లక్షల దాకా ఆస్తినిచ్చినట్లు అవుతుందన్నారు. ఆర్థికంగా వారు కొంత పరిపుష్టమవుతారన్నారు. అందుకే ఇక్కడ పేదలకు ఇళ్ళపట్టాలు ఇవ్వకూడదని రాక్షసులు లాంటి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయన్నారు. ప్రభుత్వం ఇప్పుడు పేదలకు ఇస్తోంది ఇళ్ళ పట్టాలు కాదు, సామాజిక న్యాయపత్రాలు అన్నారు. ఇక్కడ వేసిన 25లేఅవుట్లులో ఇళ్ళ పట్టాల పంపిణీ వారం రోజుల పాటు జరుగుతుందన్నారు. స్థలాలన్నింటి జీయో ట్యాగింగ్ చేస్తామన్నారు. వారం తరువాత ఇళ్ళ పట్టాల పంపిణీ పండుగ ముగుస్తుందన్నారు. ఆ వెంటనే ఇళ్ళు కట్టడానికి బీజం పడుతుందన్నారు. ఇళ్ళ పట్టాలను మహిళల పేరుతో ఇస్తామన్నారు. దివంగత మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా జూలై8వ తేదిన ఇళ్ళు కట్టించే కార్యక్రమం చేపడతామన్నారు ఇప్పటికే లేఅవుట్లులో మౌలిక సదుపాయాలు పూర్తయ్యాయని తెలిపారు. జూలై8వ తేదిలోపు ఇళ్ళకు సంబంధించిన జియో ట్యాగింగ్ పూర్తవుతుందన్నారు. ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి మూడు ఆప్షన్లు ఉంటాయన్నారు. సొంతంగా ఇళ్ళు కట్టుకుంటే రూ.1.80లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తామన్నారు. రెండో ఆప్షన్‌లో నిర్మాణ కూలీ మొత్తాన్ని జమచేస్తామన్నారు. ఇళ్ళ నిర్మాణానికి ఇసుక ఉచితంగా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. రెండో ఆప్షన్‌లో నిర్మాణ కూలీ మొత్తాన్ని జమచేస్తామన్నారు. ఇళ్ళ నిర్మాణానికి ఇసుక ఉచితంగా ప్రభుత్వమే అందిస్తోందన్నారు. స్టీల్, సిమెంట్, డోర్ ఫ్రేమ్‌లు రాయితీపై అందిస్తామన్నారు. మెటీరియల్ నాణ్యత విషయంలో రాజీ పడేది లేదన్నారు. ఇది కాకుండా గృహనిర్మాణానికి లబ్దిదారులైన మహిళలకు పావలా వడ్డీపై రూ.35వేల వరకు రుణాలను అందిస్తామన్నారు. పేదలకు ఇళ్ళ పట్టాలు అమరావతిలో ఇస్తామని చెప్పాం, ఇందుకోసం న్యాయపోరాటం చేసాం, పట్టాలను అప్పగించామన్నారు. సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వ ఎప్పటికి రాజీపడదన్నారు. కోవిడ్ సమయంలో తీ వ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నామన్నారు. అయితే సంక్షేమ పథకాల లబ్దిదారులకు వాటి ప్రయోజనాన్ని కలిగించామన్నారు. ఏపీలో అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ.2లక్షల కోట్లు నుంచి రూ.3లక్షల కోట్ల సంపద ఉంచామన్నారు. ఇళ్ళ స్థలాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల పరిధిలో టిడ్కో ఇళ్ళపట్టాలు ఇస్తున్నామన్నారు. ఈ ఇళ్ళ నిర్మాణానికి కేం ద్రం ఇచ్చే సహాయం రూ.175కోట్లు ఉంటే రూ.250కోట్లు వరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు. నవరత్నాలు పథకాల అమలుకు శక్తివంచనలేకుండా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తమ పాలనలో లంచం, అవినీతి, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందజేసామన్నారు. ఎన్నికలు వస్తున్నాయి, ఇక చంద్రబాబు మోసపూరిత మాటలు చెపా_డన్నారు. అమలు కానీ మేనిఫెస్టో ప్రచారంలోకి తెస్తాడంట ఆరోపించారు. నరకాసురుడినైనా నమ్మండి, నారా


శుక్రవారం వెంకటాపురంలో జరిగిన సిఎం జగన్ సభకు హాజరైన అశేష జనవాహిని

చంద్రబాబును మాత్రం నమ్మొ ద్దన్నారు. తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు. దేవుని దయ వలన, ప్రజల చల్లని దీవెన వలన ఎన్నికల మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసామన్నారు. పేదవాడికి స్కూళ్ళలో ఇంగ్లీషు మీడియం వద్దని గజదొంగల ముఠా అడ్డుకోవాలని ప్రయత్నించిందన్నారు. సంక్షేమ పథకాల వల్ల పేదలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారన్నారు. ఇది చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ఇతర దుష్టలకు కంటగింపుగా మారి విష ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఆయన హయంలో పేదలకు సెంటు భూమి కుడా ఇవ్వలేదన్నారు. ఇళ్ళ స్థలాల విషయంలోను ప్రజలను మోసం చేసారన్నారు. 2014-2019 వరకు ఒక్క పట్టా కుడా ఇవ్వలేదన్నారు. తన హయంలో చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేసారన్నారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మళ్ళీ ప్రజలపై ప్రేమ చూపడానికి బాబు సిద్దమవుతున్నాడన్నారు. ఇదేళ్ళ తన పాలనలో దోచుకో, పంచుకో, తినుకో అనే పాలసీని మాత్రమే చంద్రబాబు ముఠా అనుసరిం చిందన్నారు. ప్రభుత్వం ఎస్సీ. ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లో పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేస్తోందన్నారు. పేదలు ఆర్థికంగా పరిపుష్టం కావాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. అమరావతిలో పట్టాలు వచ్చిన పేదలందరికి ఇళ్ళ స్థలాలు కట్టించి ఇస్తా_మన్నారు. ముఖ్యమంత్రి జగన్ సభలో ప్రసంగించడానికి ముందుకు మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ళ రామకృష్ణారెడ్డి, మంత్రులు మెరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్. జోగి రమేష్ మాట్లాడారు. సభా నిర్దేశిత సమయానికి అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత, ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరు నాగేశ్వరరావు, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత, ఎంపీ నందిగం సురేష్ ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. నిర్వాహకుల అంచనాలకు మించి సీఎం జగన్ పాల్గొన్న బహిరంగ సభకు ప్రజలు తరలివచ్చారు. సీఎం జగన్ అమరావతిలో బహిరంగ సభలో పాల్గొనడం ఇదే మొదటి సారి!. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ ఈ సభ జరిగింది. మరో వైపు పట్టాల పంపిణీకి నిరసనగా అమరావతి ప్రాంతంలో కొద్ది మంది ఉద్యమకారులు బ్లాక్‌డే అంటూ ఆందోళన చేసారు. నలపు రంగు బెలూన్లు తమ నిరసన శిబిరాల వద్ద ప్రదర్శించారు.

# టిడిపి మహానాడుకు అంతారెడీ

కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర సాగిస్తూ జనం లోకి చొచ్చుకెళ్తున్నారు. ఇక పార్టీ శ్రేణుల్లో మహానాడు మరింత జోష్ పెంచనుంది.

**మహానాడుతో ఎన్నికల శంఖారావం:ంటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు:** ఎన్టీఆర్ శతజయంతి నేపథ్యంలో నిర్వహిస్తున్న మహానాడు రాష్ట్రంలో ఎన్నికల శంఖా రావం పూరిస్తుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నా యుడు అన్నారు. రెండు రోజులపాటు తూర్పుగో దావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం లోని వేమగిరిలో నిర్వహించనున్న మహానాడు కోసం చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసం దర్భంగా ప్రతినిధుల సభప్రాంగణంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ తొలిరోజు ప్రతి నిధుల సభకు తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. రెండవరోజు బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలి వస్తారని ఆయన చెబుతూ ఈ మహా నాడుతో రాష్ట్రంలోమార్పులు చూస్తారని వ్యాఖ్యానించారు. **మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన నేతలు:** రెండురోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని వేమగిరిలో నిర్వహించనున్న మహానాడు కోసం చేస్తున్న ఏర్పాట్లు తుదిదశకు చేరాయి. మహానాడు బహిరంగ సభ ప్రాంగణంలో ఏర్పాట్లను రూరల్ ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరిశీలించారు. తగు సూచనలు చేశారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు కూడా పరిశీలించారు. అలాగే ప్రతినిధుల సభ ప్రాంగణంలో ఏర్పాట్లను టిడిపి రాష్ట్రఅధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, పార్టీ కార్యాలయ కార్యదర్శి టిడి జనార్ధనరావు, రాజ మహేంద్రవరం సిటీఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, తదితరులు పరిశీలించారు.


రాజమహేంద్రవరంలో మహానాడుకు సిద్ధమైన వేదికలు

## పెండింగ్ నిధులు మంజూరు చేయండి

2019 ఫిబ్రవరిలో సాంకేతిక సలహాకమిటి పోలవరం కోసం సవరించిన అంచనాలు రూ.55,548.87కోట్లు చెల్లించాలని కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణ దశలో ఉందని, పూర్తి కావాలంటే ఇంకా 31,188కోట్లు కావాల్సి వుందని, ఈ నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో 58శాతం జనభా ఏపీకి రాగా, కేవలం 45శాతం రెవెన్యూ దక్కిందని వివరించారు. 2015-16లోతెలంగాణరాష్ట్ర తలసరి ఆదాయం రూ.15,454 ఉంటే, ఏపీకి రూ.8,979 మాత్రమే ఉందన్నారు., తమ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు ఈ గణాంకాలు చాలునన్నారు. రా ష్ట్రంలో అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ధిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు కూడా గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ బిల్లులను చెల్లించేలా తగిన ఆదేశాలు కేంద్రం ఇచ్చినా ఆ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు, బిల్లు తెలంగాణా ద్వారా తమకు అందించే విధంగా చర్యలు తీసుకుకోవ్వాలని కోరుతున్నాం. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రజా పంపిణీ వ్యవస్థలో 61శాతం మంది, పట్టణ ప్రాంతాల్లోని జనాభాలో 41శాతం మంది లబ్దిదారులు ఉన్నారు. కాకపోతే దేశవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గణాంకాలను చూస్తే జాతీయ స్థాయిలో సగటు లబ్ధిదారుల్లో గ్రామీణ ప్రాంత జనాభాలో 75శాతం మంది, పట్టణ ప్రాంత జనాభాలో 50 శాతం మంది లబ్దిదారులు ఉన్నారు. ఆర్థికంగా గణనీయ ప్రగతి సాధించిన పొరుగు రాష్ట్రాల్లో పిడిఎస్ లబ్దిదారులు ఏపిలో కన్నాకనీసం 10శాతం ఎక్కువగా ఉన్నారు. అర్హత ఉన్న చాలా మంది జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కవర్ కావడం లేదు. అదనంగా 56లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే పిడిఎస్ ద్వారా అందిస్తోంది. ఇది రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతోంది. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్యరంగంలో రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలు గురించి సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాష్ట్రానిక నిధుల కేటాయింపుల్లో సహకరిస్తామని సీఎం జగన్‌కు నిర్మలా సీతారామన్ బదులిచ్చినట్లు సమాచారం. ఈ రాత్రికి సీఎం జగన్ హోంమంత్రి అమిత్‌షా, జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌ను కలుస్తారంటున్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:26/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 636584
2nd Prize Rs.7000/- 48419
3rd Prize Rs.3500/-
10878 15338 50358 64338 68096
85701 86149 91688 93900 94810
4th Prize Rs.200/-
1067 1456 2291 2470 4547 4610 5077
5414 6094 7076
5th Prize Rs.100/-
0150 0302 0734 1284 2173 2476 3301
8366 8659 9366
6th Prize Rs.50/-
0108 0955 2412 3218 4940 6789 8400
0145 1069 2422 3265 4983 6923 8518
0155 1150 2463 3360 5009 6937 8698
0278 1259 2473 3627 5015 6990 8920
0374 1411 2573 3653 5232 7094 9180
0395 1519 2583 3707 5553 7183 9385
0462 1709 2638 3963 5684 7192 9782
0477 1748 2662 4331 5772 7247 9874
0483 1793 2663 4355 5842 7281 9907
0505 1873 2702 4417 5858 7752 9941
0609 1984 2809 4623 6027 7769
0784 2044 2824 4698 6086 7933
0889 2083 2923 4716 6250 7943
0905 2114 3085 4870 6628 8277
0914 2208 3109 4926 6691 8399

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 344618
2nd Prize Rs.7000/- 32324
3rd Prize Rs.3500/-
31210 41852 41895 48236 55923
63098 63237 70972 81397 87556
4th Prize Rs.200/-
0743 1610 4252 4392 5460 5561 7005
7385 8432 9317
5th Prize Rs.100/-
0725 1070 1501 2768 2791 2930 3363
5931 8512 9338
6th Prize Rs.50/-
0006 1752 2737 4074 5770 7260 8901
0098 1754 2851 4106 5790 7294 9053
0449 1767 2924 4239 5908 7538 9276
0554 1772 2935 4353 5946 7568 9616
0646 1776 2943 4422 6033 7748 9662
0665 1847 2988 4475 6258 7751 9718
0686 1867 3191 4646 6479 7814 9727
0768 2065 3203 4717 6723 7929 9820
0825 2196 3294 4931 6818 7967 9849
0939 2233 3464 5115 6878 8402 9884
1022 2248 3540 5147 6900 8450
1038 2416 3755 5151 7155 8477
1086 2434 3778 5259 7157 8594
1145 2570 3827 5436 7189 8774
1549 2666 3874 5535 7195 8863

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:26/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 528431
2nd Prize Rs.7000/- 07739
3rd Prize Rs.3500/-
04269 11256 16907 27879 28280
59608 69300 76590 82120 86673
4th Prize Rs.200/-
0421 0486 2863 4579 5364 5843 6002
8444 9016 9127
5th Prize Rs.100/-
1349 1731 2009 2187 2433 2777 7413
8290 8897 9611
6th Prize Rs.50/-
0032 1597 3453 5188 6514 7849 9203
0283 1827 3515 5190 6683 7905 9338
0411 2065 3690 5594 6740 7916 9426
0721 2096 3693 5636 6832 7937 9520
1025 2165 3720 5730 6899 7945 9549
1065 2216 3885 5797 6948 8032 9565
1077 2413 3903 5834 6962 8198 9732
1098 2425 3945 5873 7025 8228 9837
1131 2654 3967 5967 7183 8571 9841
1314 3019 4215 6288 7296 8763 9916
1325 3235 4455 6309 7407 8817
1338 3250 4894 6346 7410 8888
1350 3348 4965 6456 7417 8922
1472 3363 5008 6463 7509 9023
1501 3395 5045 6467 7641 9096

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 454176
2nd Prize Rs.7000/- 96850
3rd Prize Rs.3500/-
04541 33792 34531 41088 43265
48849 56617 57240 75730 87454
4th Prize Rs.200/-
0566 0918 1783 3728 4764 5321 7947
8974 9004 9410
5th Prize Rs.100/-
0660 2553 2788 3018 5188 5754 6512
7088 7147 8538
6th Prize Rs.50/-
0273 1244 2129 3664 4701 6660 8097
0304 1279 2197 3806 4918 6680 8123
0464 1314 2248 3814 4940 6823 8143
0589 1489 2346 3824 4972 6884 8169
0710 1547 2373 3899 5066 6937 8325
0805 1549 2380 4021 5318 7004 8412
0849 1603 2544 4082 5401 7050 9161
0857 1653 2633 4179 5438 7269 9279
0885 1663 2845 4240 5614 7361 9635
0912 1731 2891 4353 5664 7437 9929
0919 1739 3010 4360 5984 7472
0924 1800 3136 4447 5989 7756
0965 1885 3169 4496 6356 7809
0980 1889 3212 4508 6363 7821
1056 2109 3341 4584 6367 7841

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 985969
2nd Prize Rs.7000/- 85586
3rd Prize Rs.3500/-
04990 08779 18775 31570 45168
48281 50176 51373 58557 66502
4th Prize Rs.200/-
3749 4565 4998 5254 5812 6382 8459
9091 9246 9678
5th Prize Rs.100/-
0026 0718 1534 3253 3329 6089 6670
7667 7851 8191
6th Prize Rs.50/-
0380 1421 2568 3875 5299 6994 8512
0498 1546 2696 3918 5577 6998 9029
0555 1581 2697 3932 5675 7090 9175
0567 1669 2713 3992 5714 7126 9273
0607 1708 2745 4166 5815 7344 9514
0820 1754 2755 4191 6001 7446 9574
0896 1773 2915 4200 6016 7612 9606
0927 1854 3164 4302 6023 7803 9648
0982 2001 3177 4329 6077 8008 9718
1021 2028 3215 4395 6350 8067 9925
1076 2089 3238 4542 6378 8090
1145 2242 3376 4681 6475 8095
1174 2339 3633 4704 6487 8332
1187 2407 3651 4771 6621 8396
1420 2427 3852 4820 6680 8415

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 723357
2nd Prize Rs.7000/- 60175
3rd Prize Rs.3500/-
04426 16880 18654 25680 50142
52140 62815 72192 87986 98617
4th Prize Rs.200/-
1189 1793 3604 4050 4226 5850 6014
7409 8639 8932
5th Prize Rs.100/-
0707 0968 4019 4600 5812 6005 8466
8881 9661 9702
6th Prize Rs.50/-
0117 1689 3165 4490 5984 7203 8681
0235 1700 3223 4496 6023 7336 8702
0320 1754 3441 4621 6117 7517 9249
0369 1960 3637 4651 6120 7618 9434
0522 2179 3746 4733 6339 7624 9455
0754 2243 3891 4809 6462 7653 9636
0773 2529 3912 4969 6472 7739 9709
0784 2552 4032 5078 6602 7862 9751
0843 2611 4075 5224 6697 7961 9793
0919 2624 4079 5254 6716 8241 9996
1192 2629 4107 5338 6730 8258
1199 2664 4174 5466 6823 8338
1203 2681 4231 5529 6976 8404
1276 2899 4266 5536 7040 8528
1584 3033 4380 5632 7162 8550

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:26/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 421137
2nd Prize Rs.7000/- 15234
3rd Prize Rs.3500/-
07350 19383 20989 21509 37587
57828 59503 75914 81880 96654
4th Prize Rs.200/-
1489 1988 4441 4456 6269 6560 8945
9554 9836 9864
5th Prize Rs.100/-
0288 0956 1590 1691 2344 2553 5968
6456 7148 7961
6th Prize Rs.50/-
0008 1656 2720 3746 5697 7562 8773
0161 1735 2966 3862 5733 7850 8787
0315 1867 2977 3865 5739 7918 8864
0725 1955 3076 4418 5776 7958 8963
0760 2075 3093 4711 5856 8010 8965
0813 2192 3164 4767 5998 8148 9044
0983 2278 3230 4789 6072 8169 9322
1019 2284 3246 4894 6084 8253 9708
1069 2406 3338 4991 6333 8296 9731
1154 2416 3463 5014 6532 8310 9790
1236 2522 3574 5029 6692 8369
1306 2612 3582 5193 6775 8567
1370 2639 3598 5298 7115 8580
1470 2663 3703 5367 7336 8656
1481 2702 3733 5536 7385 8717

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 136974
2nd Prize Rs.7000/- 61466
3rd Prize Rs.3500/-
05252 19980 25538 27773 52558
58886 63267 76638 80390 91155
4th Prize Rs.200/-
1642 1653 4868 4927 4933 5825 6060
6360 7444 9099
5th Prize Rs.100/-
0876 1011 1301 1493 2226 2960 3198
4580 7793 8132
6th Prize Rs.50/-
0022 1422 2646 4221 6063 7919 9259
0045 1489 2732 4255 6075 7958 9308
0062 1513 2828 4289 6367 8231 9460
0297 1970 2864 4362 6440 8316 9582
0543 2010 2902 4661 6750 8357 9591
0584 2110 3157 4891 6757 8358 9605
0595 2147 3173 5019 6842 8391 9666
0668 2201 3453 5052 6880 8443 9730
0684 2278 3549 5237 7100 8648 9828
0778 2301 3630 5304 7201 8719 9930
0894 2340 3998 5310 7353 8781
1191 2373 4000 5675 7541 9010
1346 2483 4010 5803 7547 9084
1361 2562 4100 5892 7579 9105
1378 2644 4211 5928 7837 9124

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:26/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 384438
2nd Prize Rs.7000/- 72183
3rd Prize Rs.3500/-
03732 14453 21132 22287 29450
36562 40053 49236 56965 93367
4th Prize Rs.200/-
1195 1752 2417 2663 3620 3868 3958
5163 6224 7917
5th Prize Rs.100/-
1062 1454 1571 4549 4759 5574 6995
7142 8775 9440
6th Prize Rs.50/-
0039 1649 3241 4255 5256 6968 9087
0117 1788 3411 4258 5325 7118 9100
0229 1902 3418 4297 5417 7130 9224
0645 1951 3468 4311 5602 7268 9354
0663 2083 3560 4437 5867 7423 9483
0768 2240 3652 4496 5900 7469 9627
0769 2264 3680 4518 6104 7489 9755
0835 2270 3681 4530 6317 7728 9964
0863 2362 3773 4532 6438 8023 9965
0981 2374 3888 4624 6522 8134 9970
1121 2407 3924 5059 6567 8247
1224 2752 4004 5144 6718 8464
1270 2840 4016 5223 6768 8893
1483 2852 4123 5229 6886 9004
1527 3085 4166 5236 6912 9047

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 552187
2nd Prize Rs.7000/- 43883
3rd Prize Rs.3500/-
32040 35251 38812 40682 45134
53363 54148 60001 77175 80030
4th Prize Rs.200/-
3289 3398 5888 6545 6645 7304 8279
8895 9400 9541
5th Prize Rs.100/-
3399 3453 3997 5714 5951 6806 8882
9040 9842 9977
6th Prize Rs.50/-
0178 1478 3043 4614 6187 7136 8338
0236 1481 3247 4647 6208 7211 8778
0274 1490 3502 4732 6437 7230 8785
0334 1711 3619 4806 6451 7234 9092
0383 1743 3670 4812 6492 7291 9356
0705 1778 3939 4941 6516 7305 9402
0769 1821 3955 5186 6566 7328 9557
0831 1921 3958 5288 6796 7576 9652
0882 1926 4172 5309 6801 7716 9825
0900 2017 4208 5424 6866 7749 9987
0976 2494 4217 5484 6894 7775
0986 2608 4345 5499 6896 7898
1081 2616 4383 5741 6942 7982
1298 2731 4502 5903 6977 8261
1437 2744 4608 6106 7017 8268

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:26/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 192643
2nd Prize Rs.7000/- 68187
3rd Prize Rs.3500/-
13509 13994 24210 35501 57662
68642 79561 81441 81615 92445
4th Prize Rs.200/-
1570 2593 2943 3083 4812 5768 6420
6601 7230 9349
5th Prize Rs.100/-
2169 2538 2753 3026 4733 4988 5277
6175 6196 8880
6th Prize Rs.50/-
0045 1652 3849 4829 6371 7228 9405
0250 1895 3950 4949 6414 7336 9427
0372 1904 3976 4967 6425 7474 9504
0500 2045 4006 5038 6482 7492 9532
0627 2088 4136 5213 6502 7692 9597
0769 2317 4172 5221 6506 7909 9611
0943 2463 4275 5290 6681 8014 9684
0974 2578 4305 5337 6714 8115 9767
1044 2656 4347 5449 6752 8324 9785
1045 2670 4414 5748 6839 8515 9922
1068 2760 4443 5875 6916 8524
1182 3022 4564 6148 7036 8930
1212 3488 4574 6203 7053 8955
1315 3609 4703 6276 7085 9008
1429 3614 4723 6277 7114 9191

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 434421
2nd Prize Rs.7000/- 89577
3rd Prize Rs.3500/-
12606 23998 34957 45870 56906
67844 78628 89114 91241 91918
4th Prize Rs.200/-
0340 3400 4482 4545 5916 5959 6773
7895 9561 9865
5th Prize Rs.100/-
3966 4193 4563 5071 5074 6238 7095
7663 7731 9063
6th Prize Rs.50/-
0039 1351 3447 5517 6624 7549 8659
0098 1512 3518 5518 6737 7880 8967
0350 1608 3563 5546 6767 7915 9184
0361 1689 3604 5684 6822 7920 9313
0558 1956 3625 5716 6920 7933 9366
0598 1989 3682 5748 6925 8013 9443
0639 2001 3684 5796 6982 8043 9451
0795 2244 3860 5833 7108 8123 9480
0806 2269 3997 5911 7177 8191 9632
0886 2428 4004 5932 7190 8276 9994
0918 2449 4154 5934 7335 8322
0960 2485 4398 6296 7349 8403
0964 2651 4671 6321 7368 8615
0971 2841 5079 6599 7428 8626
1190 2981 5234 6611 7537 8656

# నేడు మళ్లీ అవినాష్ కేసు విచారణ

ఇస్తే తర్వాత అరెస్టు చేయలేదు..కావున బెయిల్ ఇవ్వొద్దు అని సునీత తరపు లాయర్లు వాదించారు. ఈ వాదనలతో చాలా సమయం గడిచిపోయింది. ఇక సీబీఐ తరపు న్యాయవాదులు వాదనలను మరుసటి రోజు వింటామని కోర్టు వాయిదా వేసింది. దీంతో అవినాష్ రెడ్డి శనివారం బెయిల్ ఎపిసోడ్ శనివారం ఉదయానికి వాయిదా పడింది.

హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉండగా కర్నూలులో వారం రోజులుగా కొనసాగిన హై డ్రామ హఠాత్తుగా ముగిసిపోయింది. ఏం జరిగింది, ఇంకేం జరుగుతోంది అనే అయోమయంలో స్థానికులు ఉండిపోయారు. శుక్రవారం ఉదయం సుమారు పది గంటల సమయంలో ఆస్పత్రి వద్ద కొంత హడావిడి నెలకొంది. అవినాష్ తల్లిని తీసుకుని ఆసుపత్రి బయటకు వచ్చారు. అక్కడి వాహనంలో ఆమెను ఎక్కించిన తర్వాత అక్కడ ఉన్న ప్రజలకు, మీడియాకు ఆయన అభివాదం చేశారు, తన తల్లి ఆరోగ్యం ప్రస్తుతానికి నిలకడగా ఉందని మరింత మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలిస్తున్నామని చెప్పారు, కాగా తన తల్లి ఆరోగ్యం బాగుండాలని కర్నూలు ప్రజలు కోరుకున్నారని అందుకు కర్నూలు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తర్వాత అవినాష్ వాహన శ్రేణిఅక్కడి నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళిపోయింది. వారంరోజులుగా విశ్వభారతి ఆసుపత్రి ప్రాంత మంతా హడావిడిగా ఉండిఒక్కసారిగా హై డ్రామాకు తెరపడటంతో ఆ ప్రాంతమంతా బోసిపోయినట్లు అయిపోయింది. ఏదిఏమైనా తిరిగి అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొంది అని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా శుక్రవారం కర్నూలుకు వచ్చిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ.పాల్ కర్నూల్ లోనే ఉన్నారు. శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టి మరో మారు అవినాష్ ఎపిసోడ్‌పై మాట్లాడారు.

వివేకానంద రెడ్డి హత్య కేసులో సీఎం జగన్‌ను ఆయన సతీమణి భారతిని ఇరికించే ప్రయత్నం జరుగుతుందన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కర్నూల్లో బసచేసిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మధ్యాహ్నానికి కర్నూలు విడిచి వెళ్లిపోయారు. కర్నూల్లోని నాయ కులు హమ్మయ్య అంటూ ఊపిరిపీల్చుకొని అందరూ రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఏది ఏమైనా అవినాష్ రెడ్డి హైడ్రామాతో కర్నూలు నగరంలో నెలకొన్న ఉద్రిక్తత తొలగిపోయింది.

# కొత్త పార్లమెంటు

ప్రారంభించనున్నారు. ఈ వేడుకలు తెల్లవారుఝామున హవన్ మరియు బహుళ మత ప్రార్థనలతో ప్రారంభిస్తారు. ఉదయం ఏడు గంటలకు కొత్తభవనం వెలుపల హవనం నిర్వహి స్తారని, శైవక్రమానికి చెందిన ప్రధాన అర్చకులు ఉత్స వ రాజదండాన్ని మోడీకి అందచేస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ అధికారులు తెలిపారు. కొత్తపార్లమెంటు భవనంలో స్పీకర్ కుర్చీకి సమీపంలో సెంగాల్ అంటేఈ రాజదండాన్ని ఏర్పాటుచేస్తారు. ఈప్రారంభోత్స వానికి మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, మాజీ ప్రధాని హెచ్‌డిదేవెగౌడ, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్ తదితరులు హాజరవు తున్నారు.

త్రిభుజాకారంలో నాలుగు అంతస్తుల పార్లమెంటు భవనం 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఈ భవనంలో జ్ఞాన్‌ద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్ అనే మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి. అనంతరం లోక్‌సభను ప్రధానిమోడీ లాంఛనంగా ప్రారంభిస్తారు.

## ప్రత్యేక నాణెం

ఉంటుంది. మధ్యలో సింహం దిగువభాగంలో సత్యమేవ్‌జయతే అన్న అక్షరాలు లిఖించి ఉంటాయి. అశోక స్తంభంపై భారత్ అనే పదాలు దేవనాగరి లిపిలో ముద్రించారు. అలాగే ఆంగ్లంలో ఇండియా అన్న పదం కుడివైపున ముద్రించారు. వెనుకభాగంలో ఈ నాణెంపై పార్లమెంటు కాంప్లెక్స్ చిత్రం ఉంటుంది. 2023 సంవత్సరం కూడా ఈ కాంప్లెక్స్ కిందనే ముదించినట్లు ఆర్థికశాఖ వివరించింది. వృత్తాకారంలో ఉండే ఈ కాయిన్ 44 మిల్లీమీటర్ల డయామీటర్ వైశాల్యంతో ఉంటుంది. 35 గ్రాముల బరువు ఉంది. 50శాతం వెండి, 40శాతం రాగి, ఐదు శాతం నికెల్, ఐదుశాతం జింక్ మూలవనరులుగా ఈ నాణేన్ని తయారు చేసారు. 2023లోనే భారత్ 75వ స్వాతంత్ర్యదినోత్సవ సంవత్సరం జరుపుకుంటోంది.

# కె. వాసు కన్నుమూత

కె.ప్రత్యగాత్మ కుమారుడే కె.వాసు. ఆయన బాబాయి హేమాంబరధరరావు దర్శకులే. కృష్ణాజిల్లా ముదునూరుకు చెందిన ఆయన తండ్రి బాటలోనే సినీపరిశ్రమలోకి అడుగుపెట్టి ప్రేక్షకులను అలరించేలా పలు చిత్రాలు తెరకెక్కించారు. కె.వాసు దర్శకత్వంలో వచ్చిన తొలిచిత్రం "ఆడపిల్ల తండ్రి "కృష్ణంరాజు హీరోగా నటించిన ఈసినిమా బాక్సాఫీసువద్ద మంచి విజయాన్ని అందుకుంది. 'ప్రాణం ఖరీదు'తో ఈయనే చిరంజీవిని నటుడిగా పరిచయం చేశారు. 'కోతలరాయుడు' 'సరదా రాముడు' పక్కింటి అమ్మాయి 'కలహాల కాపురం' అల్లుళ్ళొస్తున్నారు "కొత్తదంపతులు' 'ఆడపిల్ల' 'పుట్టినిల్లా మెట్టినిల్లా' చిత్రాలు వాసుకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. 2008లోవిడుదలైన 'గజిబిజి' సినిమా తర్వాత వాసు దర్శకత్వానికి దూరమయ్యారు.

# నేడు ఢిల్లీలో నీతిఆయోగ్ సదస్సు

యించినందుకు ధన్యవాదాలు తెలిపే అవకాశం ఉంది. రాష్ట్రానికి ఇంకా రావాల్సి న నిధులు, తెలంగాణ డిస్కం బకాయిలు, పోలవరానికి సవరించిన అంచనాలకు అనుగుణంగా నిధులు కేటాయింపు, అత్యవసరంగా రూ.10వేల కోట్ల వరకు నిధుల విడుదల, రామాయపట్టణం పోర్టు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేత, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పన వంటి అంశాలను అంశాలను వారి వద్ద ప్రస్తావించే అవకాశం ఉంది. అమరావతిలో 50వేల మందికిపైగా ఇళ్ళ పట్టాలు పంపిణీ అంశంతో పాటు, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపైన ఆయన వారితో మాట్లాడే అవకాశంఉంది.

## రాజమహేంద్రవరంలో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 26,ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. టిడిపిపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మహానాడు ఏర్పాట్లు, ప్రభుత్వ అడ్డంకులు, తీర్మానాలు వంటి అంశాలపై చర్చ, మహానాడు ఏర్పాట్లు, రెండురోజుల పాటు జరిగే కార్యక్రమాలపై పొలిట్ బ్యూరో సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వివరించారు. **టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుని (2023-25) ఎన్నికకు ఎన్నికల కమిటీ నియమాకం తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశంలో 6గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కమిటీలో సభ్యులుగా పూసపాటి అశోక్ గజపతి రాజు, నక్కా ఆనంద్‌బాబు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్‌ఏ షరీఫ్ నియమించి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 27వ తేదీ శనివారం ఉదయం నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యి సాయంత్రానికి ముగుస్తుంది. సాయంత్రం 4గంటలకు ఓటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారని అచ్చెన్నాయుడు తెలిపారు.



మణిపూర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం ప్రదర్శన జరుపుతున్న ప్రజలు

### వారం - వర్జ్యం

27-5-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
అష్టమి పూర్తి; మఖ రా.09-26
వర్జ్యం ఉ.08-08 ల 09-54
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారస్తులకు లాభం. ఉద్యోగస్తులకు పని వత్తిడి ఉంటుంది.

**వృషభం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. ప్రముఖులను కలుస్తారు.

**మిథునం:** రుణాలు తీరుస్తారు. చిరకాల స్వప్నం ఫలించే సూచనలు అధికం.

**కర్కాటకం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి పదోన్నతి. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగులకు పదోన్నతి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** ఉన్నతాధికారుల వత్తిడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ అధికం. సంయమనం కోల్పోకండి.

**కుంభం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. స్త్రీలకు శుభ యోగం.

**మీనం:** వ్యాపారులకు సమస్యలు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



షార్‌లో సర్టిఫికెట్లు అందుకున్న యువికా విద్యార్థులు

## ముగిసిన యువికా విద్యార్థుల పర్యటన

### ఇస్రో ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న విద్యార్థులు

### షార్‌లో రాజరాజన్‌చే సర్టిఫికెట్ల ప్రదానం

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** చిన్నతనం నుంచే అంతరిక్ష పరిజ్ఞానంలో పరిణత చెందేందుకు ఇస్రో చేపట్టిన యువిక కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఇది వరుసగా ప్రతి ఏడాది జరుగుతున్న కార్యక్రమం. ఎంపిక చేసిన విద్యార్థులను భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన వివిధ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేయడం దీని లక్ష్యం. అంతరిక్ష విజ్ఞానంలో ఆరితేరేందుకు,చిన్నారుల కలలు నెరవేర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది. డెహ్రాడూన్, తిరువనంతపురం,షార్, బెంగళూరు, అహ్మదాబాద్, హైదరాబాద్, షిల్లాంగ్, కేంద్రాలలో ఈ నెల 15 నుంచి 26 దాకా యువికా విద్యార్థులు సందడి చేశారు. శ్రీహరికోటలో 56మంది విద్యార్థులు అనుక్షణం అంతరిక్ష శాస్త్రవేత్తల మధ్య మెలిగారు. రాకెట్ విజ్ఞానం, ఉపగ్రహాల తయారీ, పరిశోధనలు, ప్రయోగాల గురించి తెలుసుకున్నారు. బుల్లి రాకెట్లను తయారు చేసి విజయవంతంగా విడిచిపెట్టారు. శ్రీహరికోటలోని పలు విజ్ఞాన కేంద్రాలతో పాటు సమీపంలోని ప్రముఖ కేంద్రాలు, విశ్వవిద్యాలయాల్లోనూ పర్యటించారు.శుక్రవారం శ్రీహరికోటలో జరిగిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిగా విద్యార్థులు తమ అనుభవాలను వెల్లడించి భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదుగుతామన్న ధీమా వ్యక్తం చేశారు. ఇదేవిధంగా దేశంలోని వివిధ కేంద్రాల్లోనూ చివరిరోజు సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు వర్చువల్ విధానం ద్వారా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సందేశాన్ని కూడా విన్నారు. ఆరంభం నుంచి భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న ఇస్రో ఛైర్మన్ ఉత్సాహంగా మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. త్వరలో జరగనున్న ప్రతిష్ఠాత్మక రాకెట్‌ప్రయోగాల గురించి ఆయన వివరించారు. ఆయా కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మణికంఠేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## శివాలయం సంప్రోక్షణ

**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సమీపంలోని హర హరతీర్థంలో సుమారు వారం రోజుల క్రితం దుండగులు గుప్తనిధుల కోసం శివలింగాన్ని పెకలించిన విషయం విదితమే. అయితే వారం రోజులుగా ఆలయాధికారులు పట్టించుకోలేదు.అయితే శుక్రవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపారు. సంప్రదాయం మేరకు ఇక్కడ పూజలునిర్వహించి లింగాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని మణికంఠేశ్వరాలయానికి తరలించారు. ఇక్కడ సంప్రదాయం మేరకు సంప్రోక్షణ గావించారు. పూజలు జరిపారు. భద్రపరచారు.

**యుద్ధ ప్రాతిపదికపై ఆలయ నిర్మాణం జరగాలి:** హరహర తీర్థంలో శిధిలావస్తకు చేరుకున్న శివాలయాన్ని యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని చైర్మెన్ శ్రీనివాసులు ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురలీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలకు ఆదేశించారు. షార్ట్ టెండర్‌నోటీసుతో పనస కోనలో ఆలయ నిర్మాణం జరగాలని ఆదేశించారు.సంక్రాంతి నాటికి ఇక్కడి ఆలయానికి కుంభాభిషేకం జరిపించాలని కోరారు.ఇక మణికంఠేశ్వరాలయంలో భద్రపరచిన శివలింగానికి నిత్య పూజలు నిర్వహిస్తామని చైర్మెన్ ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో ఎఇఒ లోకకేష్‌రెడ్డి, ఇఇ మురలీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగో పాల్‌రెడ్డి, దేవస్థానం ఉపప్రధానార్చకులు దక్షిణామూర్తి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, స్థపతి కుమార్, వర్క్ ఇన్స్‌పెక్టర్ బాలాజి, వేదపండితులు రాజేశ్‌శర్మ, అర్చకులు గోవింద్‌శర్మ పాల్గొన్నారు.

## మండుతున్న నిత్యావసర సరకుల ధరలు



**శ్రీకాళహస్తి,మే 26 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు బతుకు భారంగా మారుతుంది.ఈ నేపధ్యంలో 15రోజుల క్రితం మార్కెట్లో ఉన్న ధరలకు నేటి ధరలకు ఎంతో వ్యత్యాసంచోటుచేసుకుంది.ముఖ్యంగా పప్పుల ధరలు దడపుట్టిస్తుండగా రాబోవు రోజుల్లో అన్నం మెతుకుకూడా కరువే ఏమో అనే భయం సామాన్యుల్లో పట్టుకుంది. అయితే ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వశాఖలు పట్టించుకో వటంలేదనే విమర్శలుచోటుచేసుకున్నాయి.మరీఇంతధరల పెరుగుదలా?అనిజనం తల్లడిల్లుతున్నారు.

**ఉడకని పప్పులు:** కుటుంబం నడవాలంటే భోజనం చేయాలంటే ప్రతినిత్యం ఏదో పప్పు కావాలి. అయితే గత 15రోజులుగా క్రమంగా కందిపప్పు, మినపపప్పు,పెసర పప్పుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. 15రోజుల్లో సుమారు 40శాతం ధలు పెరిగాయి.దాంతో కొనుగోలు దారుడు బెంబేలెత్తుతున్నాడు. వివరాలను పరిశీలిస్తే మేలురకం కందిపప్పు ధర 15రోజుల క్రితం కిలో రూ.115 నుంచి 120లుండేది. శుక్రవారం మార్కెట్లో సచిన్ బ్రాండ్ కందిపప్పు కిలో రూ.150 దాటింది. ఇక మినప పప్పు ధర కిలో రూ.100 ఉంటే నేడు రూ.120 దాటింది. పెసరపప్పు ధర కిలో రూ.100నుంచి 125లకు పెరిగింది. ఇలా పప్పుల ధరలు పెరుగుతున్నాయి. ఇక కందిపప్పును రేషన్ షాపుల్లోఇస్తారు.కానీ అది నాసిరకంగా ఉందని వాపోతున్నారు.రేషన్ షాపుల్లో ఇచ్చే కిలో,అర్ధకిలో ఎక్కడకు సరిపోతుందని వాపోతున్నారు. అంతేకాక ఇది నాసిరకంగా ఉంటుందని చెబుతున్నారు.

**బియ్యం ధరలకు రెక్కలు:** రోజంతా కష్టపడితే వచ్చే కూలితో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు బియ్యమో, నూకలో కొనుగోలు చేసి గంజి నీళ్ళు తాగే వారు. అయితే గత వారం రోజులుగా మార్కెట్లు బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పచ్చిబియ్యం కిలో రూ.65కు చేరింది. సాధారణ రకాలు రూ.50 నుంచి 60 మధ్య ఉంది.ఇక ఇడ్లి తయారుచేసే బుద్దల బియ్యం రూ.26 ఉండగా నేడు 36కు చేరింది. కొందరుకూలీలు నూకలతో గంజికాసుకొని తాగేవారు. నూకల కిలో రూ.26 ఉండగా నేడు 32కు చేరింది. ఇలా బియ్యం ధరలు పెరుగుతుంటే సామాన్యుడు బెంబేలెత్తుతున్నారు.తాము సంపాదిస్తున్న సంపాదన కనీసం పప్పు,బియ్యానికి కూడా సరిపోవటం లేదని వాపోతున్నారు. మరి ధరలను నియంత్రించాల్సిన వ్యవస్థలు మౌనం వహించటం సామాన్యునికి కల వరపెడుతుంది. సామాన్యుని బతుకుభారంగా మారింది.

### టిటిడితో ఎంవిఎస్ ప్రసాద్ అనుబంధం

## ఆయన సేవలను కొనియాడిన ఉద్యోగులు




ఎంవిఎస్ ప్రసాద్(ఫైల్)

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వపు ఇఒ ఎంవిఎస్ ప్రసాద్ ఇఒగా చేసినసేవలను ఉద్యోగులు గుర్తుచేసు కుంటున్నారు. ఎంవిఎస్ ప్రసాద్ ఆలయంలో భక్తు లకు చేపట్టిన సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి తదితర వాటిని చర్చించుకున్నారు. మాజీ ఇఒ ఎంవిఎస్‌ప్రసాద్ అకాలమృతి చెందడంతో శుక్రవారం టిటిడి వర్గాలు, ఉద్యోగసంఘాల నాయకులు, కార్మిక సంఘాలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం మాజీ ఇఒ ప్రసాద్ మృతికి సంతాపం ప్రకటించారు.

# ఎన్వీఎస్ 01 ఉపగ్రహంతో ఎంతో మేలు

### 29న సహచర ఉపగ్రహాలతో చేరనున్న నావిక్

### శ్రీహరికోటలో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్



జీఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య భద్రంగా ఎన్వీఎస్ 01 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), మే 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ స్వదేశీ పరిజ్ఞానంతో నావిగేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవడానికి ఎన్వీఎస్ 01 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. శ్రీహరికోట నుంచి ఈ నెల 29న ఉదయం జీఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా 2232 కిలోల బరువు ఉన్న ఈ నావిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహ సేవలను 12 సంవత్సరాల పాటు పొందాలని లక్ష్యంగా అత్యంత శ్రేష్ఠవంతంగా దీన్ని రూపొందించారు. నావిక్ సిరీస్‌లో ఐఆర్ఎన్ఎస్ఎస్ 1జి అనే ఉపగ్రహం సేవలు నిలిచిపోవడంతో దానికి బదులుగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ఉపగ్రహంలో పొందుపరిచారు. నావిక్ అంటే మన మొత్తం భారతదేశంతో పాటు మరియు దేశ సరిహద్దుకు ఆవలివైపు 1500 కిలోమీటర్ల దాకా కవరేజి ఉండే విధంగా రూపొందించబడిన ఉపగ్రహాల శ్రేణి. అంటే ఇది మన రక్షణ రంగానికి కూడా ఎంతో ఉపయోగపడనుంది.

ఈ ఒక్క ఉపగ్రహాన్ని ఒక అతిపెద్ద రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగిస్తోంది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్‌వెహికల్ ద్వారా కేవలం మన స్వదేశీ నావిక్ ఉపగ్రహం కోసమే ప్రయోగిస్తున్నారంటే దీని ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఉపగ్రహం ప్రవేశించిన అనంతరం దీన్ని శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి సరైన కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అనంతరం ఈ ఉపగ్రహ సేవలు భూకేంద్రాల్లోని శాస్త్రవేత్తల కు అందుతాయి. నావిక్ సిరీస్ సేవలను మరింత విస్తృత చేయడానికి ఈ ఉపగ్రహంలో అదనంగా ఎల్1 బ్యాండ్ సిగ్నల్‌లను అమర్చారు. అత్యాధునిక స్వదేశీ వ్యవస్థను కూడా ఇందులో పొందుపరిచారు. ఇదిలావుంటే జీఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ప్రయోగానికి సంబంధించి తనిఖీలు, లాంచ్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు.షార్‌లో ఆదివారం ఉదయం నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. సోమవారం ఉదయం ఈ రాకెట్ షార్‌లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి నింగికి ఎగరనుంది.

# హత్యకేసులో ఆరుగురు ముద్దాయిల అరెస్టు, రిమాండ్

### వాడిన ఆయుధాలు, వాహనాలు స్వాధీనం

**శ్రీకాళహస్తి, మే 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వరదయ్యపాళెంలో గత ఏడాది జూలై 26వ తేదీన జరిగిన విశ్రాంత అసిస్టెంట్‌లైన్‌మెన్ హత్యకేసుకు సంబందించి బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ వి.భీమారావు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హత్యకు సంబందించి వివరాలను వెల్లడిస్తూ కృష్ణాజిల్లా గుడివాడ గ్రామానికి చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖలో అసిస్టెంట్‌లైన్‌మెన్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం వరదయ్యపాళెంకు చేరుకున్నారు. విద్యుత్‌శాఖలో అసిస్టెంట్ లైన్‌మ్యాన్‌గా పదవీవిరమణ చెందిన బోలపాటి వెంకటేశ్వర్లు(63) మిస్సింగ్‌పై ఆయన సోదరుడు బోలపాటి.ఆజంనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యస్.విక్రమ్‌ను దర్యాప్తుకి ఆదేశించడంతో ఈకేసులో తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తుని వివిధ కోణాల్లో పరిశీలించి ఈకేసులో అనుమానితులు మరియు అతని అనుచరులపై ప్రత్యేక నిఘా ఉంచగా ఈనెల 24వతేదీన శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డులోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ క్రాస్‌లో ఉన్న నలుగురుని అదుపులోకి తీసుకుని విచారించారు. అదుపులోకి తీసుకున్న వారు చెప్పిన వివరాల మేరకు తొట్టంబేడు తహాశీల్దార్ సుధీర్‌రెడ్డి,శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో వైద్యుల బృందం, అటవీశాఖ సిబ్బంది మరియు నలుగురు ముద్దాయిల సమక్షంలో ఈకేసులో ప్రధాన ముద్దాయి విజయయకుమార్ అలియాస్ విక్కీ మరియు అతని అనుచరులు మృతుడు వెంకటేశ్వర్లు(61)ను గుప్త నిధులు ఉన్నాయని చెప్పి నమ్మించి తొట్టంబేడు మండలం బోనుపల్లి రెవెన్యూ పరిధిలోని రిజర్వు ఫారెస్టుకు రాత్రి 11గంటలకు తీసుకువచ్చి గుప్త నిధులకోసం అక్కడికి వెళ్ళి అందరు ఉన్న సమయంలో వెంకటేశ్వర్లును చంపి ఆతని శరీరభాగాలు వేరు వేరుగా పూడ్చిపెట్టారు. తిరిగి పలుమార్లు వెంకటేశ్వర్లు శరీరభాగాలను పూడ్చిపెట్టిన ప్రదేశాలకు చేరుకుని వాటిని బయటకుతీసి ఆధారాలను చెరిపివేసిన ప్రదేశంలో అధికారులు బృందం మృతదేహం మరియు ఇతర భాగాలు పూడ్చిన ప్రదేశాన్ని వెలికి తీయగా అక్కడ దానికి తారుమారు చేసి, సాక్ష్యాన్ని అక్కడ



హత్యకేసులో నిందితుల అరెస్టును మీడియాకు చూపుతున్న డిఎస్పీ, సిఐ, ఎస్ఐలు

లేకుండా చేసి తెలుగుగంగ కాలువలో పడేసినట్లు వివరించారు. ఈమేరకు మండల తహాశీల్దార్ అక్కడ దొరికిన వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీంతో ఈనెల 25న ఉదయం రాబడిన సమాచారం మేరకు వరదయ్యపాళెం బజారువీధికి చెందిన పసుపులేటి విజయకుమార్ అలియాస్ విక్కీ(35), వరదయ్యపాళెం అంబూరు యానాది సెంటర్‌కు చెందిన తుపాకుల చిన్నపుట్టయ్య(35)అలియాస్ పుట్టయ్య, వరదయ్యపాళెం మండలం చావలి లింగమనాయుడుపల్లి గ్రామంకు చెందిన పోలూరు మహేష్ అలియాస్ పాండా(35)లతో పాటు వరదయ్యపాళెం మండలం చెంగాలమ్మ గుడి సమీపంలోని బిసి కాలనీకి చెందిన కాసుల లోకేష్(21)లను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు ఈనెల 25వతేదీన కొత్తకండ్రిగ గ్రామం ఉన్న నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలం రామకృష్ణనగర్, ప్రస్తుతం వరదయ్యపాళెంలో నివాసం ఉంటున్న పసుపులేటి దుర్గాప్రసాద్ అలియాస్ ఠాగూర్(21), వరదయ్యపాళెం మండలం చావాలి లింగమనాయుడుపల్లి ఎస్టీ కాలనీకి చెందిన తుపాకుల చెల్లయ్య అలియాస్ ప్రకాష్(23)లను అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈకేసులో ముద్దాయిలను రిమాండ్ తర్వాత పూర్తిస్థాయిలో విచారించి మిగిలిన ఇద్దరి పాత్ర ఏమేరకు ఉందోవిచారణ చేపడుతామని డిఎస్పీ వివరించారు. ఈకేసును చేధించడంలో ప్రధానంగా ఉన్న బుచ్చినాయుడుకండ్రి సిఐ విక్రమ్, సత్యవేడు సిఐ శివకుమార్,ఎస్ఐ నాగార్జున, తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర, బిఎన్‌కండ్రిగ ఎస్ఐ మంజునాధరెడ్డి, మరియు సిబ్బందిని అభినందించారు.

# 'ఉపాధి హామీ'లో నిత్య కూలీగా అమరాపురం ఎంపిపి

### జగన్ ఆశీస్సులతో నాకు ఎంపిపి పదవి



ఉపాధి హామీ పనులు చేస్తున్న ఎంపిపి కింకెర ఈరన్న
( లుంగీ కట్టుకొని చేతిలో గుణపం పట్టుకున్న వ్యక్తి)


**అమరాపురం,మే 26,ప్రభాతవార్త:** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల ప్రథమ పౌరుడు ఎంపీపీ జాతీయ ఉపాధి హామి పథకంలో నిత్యం కూలిగా పనులు చేస్తు అనంతరం యేతావిధిగా మండల పరిషత్ కార్యలయంనకు విచ్చేసి అధికారులతో కలసి ప్రభుత్వ కార్యకలాపలలో పాల్గొని,స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిదులతో కలసి ప్రజల సమస్యల సరిష్కారానికి చొరవ తీసుకోంటున్నారు.ప్రస్తుతం వార్డు మెంబర్, సర్పంచ్‌స్థాయిలో ఉంటేనే దర్జాగా తెల్ల చోక్కా,ప్యాంట్ వేసుకొని మోటర్ బైక్, కార్లలో తిరిగే ఈ కాలంలో ఏంపీపీగా ఉండి ఉపాధి హామి పనులలో పాల్గొనడం పట్ల అమరాపురం ఏంపీపీ కింకెర ఈరన్న శైలి విభిన్నంగా ఉంది. ఉపాధి హామీ పనుల్లో ఏంపీపీ కూలిగా వెల్తున్నారన్న సమాచారం తెలుకొన్న ప్రభాత వార్త కింకెర గ్రామంలో ఉపాధి హామి పనులు జరుగుతున్న పోలంను సందర్శించగా ఉపాధి హామీ కూలిగా పనులు చేస్తున్న ఏంపీపీ ద్వారా పలు వివరాలను సేకరించింది.ఏంపీపీ ఈరన్న మాట్లాడుతూ మాది చాలా నిరుపేద కుటంబం,కుటుంబ పోషన సాగేందుకు వైస్ రాజశే కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశ పేట్టిన ఉపాధి హామి పథకం ద్వారా అమ్మ,నాన్న పనులు చేసి ముగ్గురు కుమారులను చదివించారని ఇది మా కుటుంబానికి ఓ వరంగా మారిందన్నారు.నేను ఎంఏ బిఈడి, రెండో తమ్ముడు బికాం, బిఈడి,మూడో తమ్ముడు బిఎస్సీ,బిఈడి చదువు పూర్తి చేయడానికి వైస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ఫీజ్ రియంబర్సిమెంట్ ఏంతో ఉపయోగపడిందన్నారు.2009 నుంచి సేలవుల సమయంలో ఉపాధి పనులకు పోతు చదువు పూర్తి చేసుకోన్న తర్వత కుటుంబ పోషన కష్టతరంగా మారిన తరుణంలో 2016 నుంచి 2020 వరకు పూర్తిగా ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగించానన్నారు.ఉన్నత విద్యా చదివి వైయస్సార్ అభిమానిగా ఉన్న తనకు జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత స్థానికంగా ఎంపీటీసీ ఎన్నికల్లో పోటి చేయడానికి అవకాశం వచ్చిందని మా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సహకారం,స్థానిక నాయకులు,ప్రజలు సహోకారంలో ఎంపీటీసీగా 612 ఓట్ల మోజార్టీతో గెలుపొందాను.ఈలాంటి సమయంలో ముఖ్యమంత్రి జగన్ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం ఏంపీపీగా సేవ చేయడానికి నిరు పేద కూలి అయిన నాకు అవకాశం కల్పించిన జగన్‌కు రుణపడి ఉంటాన న్నారు. ప్రస్తుతం కూడా ఉపాధిహామీ పనులలో కూలీగా పాల్గోంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన తెలిపారు.

# 122 మంది ఆర్టీసీ డ్రైవర్లకు పదోన్నతులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 26 ప్రభాతవార్త:** తిరుపతి-చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ డిపోలలో పనిచేస్తున్న 122 మంది గ్రేడ్-2 డ్రైవర్లకు గ్రేడ్-1 డ్రైవర్లుగా,అలాగే 82 మంది గ్రేడ్-2 కండక్టర్లకు గ్రేడ్-1 కండక్టర్లుగా పదోన్నతి కల్పించడం జరిగిందని ఏపిఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.అలాగే 2016 జనవరి 1 నుండి 2019 డిసెంబర్ 31 మధ్య కాలంలో ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ 29న వారికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి,అనంతరం మే 15న ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్(పిఇటి) నిర్వహించాము.ఇందులో అర్హత సాధించిన 14 మంది అభ్యర్థులకు ట్రెడ్ విన్నర్ పథకం(టిడబ్ల్యూఎస్) కింద ఆర్టీసీలో కానిస్టేబుల్/శ్రామిక్ ఉద్యోగాలకు ఎంపిక చేశాము.వీరికి మెడికల్ టెస్ట్,శిక్షణ అనంతరం ఉద్యోగాలలో నియమించడం జరుగుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి వెల్లడించారు.

# నాణ్యతలో రాజీలేకుండా సంస్థ అభివృద్ధికి కృషి

### లక్ష్యసాధనకు ఆర్థిక క్రమశిక్షణ అవసరం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలతోబాటు దేశంలోని అనుబంధ ఆలయాల్లో జరిగే దైనందిన పూజాకార్యక్రమాలు ప్రసారం చేయడంలో నాణ్యతలో రాజీలేకుండా ఎస్వీబిసి పనితీరు సంస్థ అభివృద్ధికి దోహదపడుతోందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. సంస్థ లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. గత మూడేళ్ళలో ఎస్వీబిసి ఈ ఘనత సాధించిందని అన్నారు. ఎస్వీబిసి కార్యాలయంలో శుక్రవారం ఎస్వీబిసిలో పనిచేస్తున్న ఉద్యోగులతో ముఖాముఖి జరిగింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్‌తో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని ఉద్యోగులతో స్వయంగా మాట్లాడి సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు,సలహాలపై వివరించారు. ప్రస్తుత సిఇఒ షణ్ముఖకుమార్ సమర్థవంతంగా సమన్వయం చేసుకుని ఎస్వీబిసి పరిపాలన, ఆర్థిక అంశాల్లోని లోపాలను అధిగమించారన్నారు. భగవద్గీతలోని కొన్ని శ్లోకాలను అర్థంతోబాటు ఉదహరిస్తూ ప్రతి ఉద్యోగి సంస్థను సొంతంగా భావించి,దానిప్రతిష్టకోసం కృషి చేయాలని కోరారు. ీ ఎసుందరకాండ,భగవద్గీత ,యోగదర్శనంమొదలైన కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, ప్రేక్షకుల నుంచి ఎస్వీబిసికి విశేష ఆదరణ, పేరు ప్రఖ్యాతులు లభించాయన్నారు. గత మూడుసంవత్సరాల నుండి ఎస్వీబిసి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆధ్యాత్మిక ఛానెల్‌లలో అగ్రస్థానంలో ఉందని, ప్రసారమయ్యే కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. 50శాతం దాదాపు అనవసర ఖర్చులను తగ్గించడం ద్వారా ఈ ఘనతను సాధించామని, అదే సమయంలో కార్యక్రమాల నాణ్యతలో ఎక్కడా రాజీపడలేదని, ఇదే స్ఫూర్తితో అందరూ సమిష్టి కృషితో ముందుకెళ్ళాలని పిలుపునిచ్చారు. త్వరలో ఎస్వీబిసిలో భక్తుల కోసం ఏ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు రూపొందించాలని, కార్యక్రమాల నాణ్యతపై ఉద్యోగులు, సిబ్బంది అభిప్రాయాలు,సూచనలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎస్వీబిసి పరిపాలన, న్యూస్, ప్రొడక్షన్, సాంకేతిక, ఆర్థిక,ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



## గోవిందరాజుని బ్రహ్మోత్సవాలకు వైభవంగా ధ్వజారోహణం

### నేటి నుంచి వాహనసేవలు

**తిరుపతి,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం మిథునలగ్నంలో వైభవంగా ధ్వజారోహణం జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడచిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం స్వామివారి ఆస్థానం నిర్వహించారు. అంతకుముందు ఉదయం గోవిందరాజస్వామి,ధ్వజపటం,చక్రత్తాళ్వార్, పరివారదేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాఢవీధుల్లో విహరించారు. ఊరేగింపుద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు స్వయంగా పర్యవేక్షిస్తారని ప్రతీతి. అనంతరం అర్చకులు విశ్వక్సేనారాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షాబంధనం చేపట్టారు. మిథునలగ్నంలో శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. 18గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం ధ్వజారోహణం ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఎపి శ్రీనివాసదీక్షితులు, ఆగమ సలహాదారుడు సీతారామాచార్యులు,ఆలయ ప్రధానఅర్చకులు శ్రీనివాస దీక్షితులు,ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్లు మోహన్‌రావు,నారాయణ,టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ధనుంజయులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టుకు రూ.10లక్షల విరాళం



**తిరుమల, మే 26ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలకు వస్తున్న భక్తులకు నిరంతరాయంగా రుచిగా,శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న అన్న ప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తూనే ఉన్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాసులురెడ్డి 10లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అంద జేశారు. భక్తులకు మరింతగా అన్నప్ర సాదాలు అందించేందుకు వినియోగించాలని కోరారు.

### జోరందుకున్న శ్రీనివాససేతు మూడోదశ పనులు

## జూన్ 15కి పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలకు సిద్ధం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతి స్మార్ట్‌సిటీలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు వారధిని జూన్ 15వతేదీకి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టిటిడి నిర్ణయించింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి ప్రతి రోజూ వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు తిరుపతిలో నిర్మాణంలో ఉన్న 'శ్రీనివాససేతు' ఫ్లయిఓవర్ పనులు మరింత చకచకా సాగడానికి టిటిడిచొరవతీసుకుంది.దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌లో టిటిడి వాటాగా 458.28కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72కోట్ల రూపాయలు నిధులు వ్యయం చేయాలి.టిటిడి ఇప్పటికే 287కోట్లు కేటాయించడంతో మిగిలిన వందకోట్ల రూపాయలు పైగా నిధులు త్వరలోనే విడుదల చేయనున్నారు. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మొదటి దశను ఆర్టీసి బస్టాండ్ శ్రీనివాసం వద్దనుంచి కపిలతీర్థం సమీపంవరకు పూర్తిచేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా 2021లో అందుబాటులోకితీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిచేప్రారంభించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ మూడవదశ పనులు రేణిగుంట వెళ్ళే మార్గంలో, తిరుచానూరు వైపు వెళ్ళే మార్గంలోమేనెలాఖరుకు పూర్తిచేయాలని లక్ష్యంగా తీసుకున్నారు. చెన్నై, పుత్తూరు మార్గంలో వచ్చిన యాత్రికులు తిరుచానూరు వైపుగానీ, ఆర్టీసి బస్టాండు మీదుగా తిరుమలకు చేరుకోవాలన్నా రామానుజ కూడలి కీలకంగా మారనుంది.

## వారాంతం లక్షకుపైగా భక్తులతో కొండ కిటకిట

### వెంకన్న సర్వదర్శనానికి 40గంటలు

**తిరుమల,మే 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెలవులు..ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శుక్రవారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 36గంటలు సమయంపడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్నిఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారిసేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. సాయంత్రం వరకు 54వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు నోటీసు
కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, ఏలూరు వారు క్రింద వివరించిన టెండరు నోటీసు నెం.5/టిఓ/2023-24, తేదీ: 23.05.2023లో పాత కలప వేలం వేయుటకు మొత్తం విలువ: రూ.4.58 లక్షలకు టెండర్ ఆహ్వానించడమైనది. టెండర్ స్వీకరించు తేదీలు: 01.06.2023 నుండి 14.06.2023 వరకు. తదుపరి వివరములకు ఆఫీసు వేళలలో సంప్రదించవలెను. ఫోన్: 08812-230361.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ), ఏలూరు.
DIPR.No.9617/CL/Advt/1/1/2022-23 తేదీ: 26.05.2023

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.09/VMC/CDB/2023-24, Dt: 26-05-2023
GGMP, Roads, Drains, Steps, Water Supply, RCC, Paintings, Repairs, HDPE Pipe Line, Community Halls, Wall, Culverts, Slabs, Appointment of Transaction Advisor for Development of Gandhi Hill 2nd Call, (Offline Tender) (98 works)-Est. Amount: 2256.71 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
Offline Tender can be seen @ https://vmc.ap.gov.in/searchTenders & http://www.ourvmc.org/engg/gentenders.asp
Sd/- For COMMISSIONER

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఉపాధి హామీ పథకం చట్టాన్ని కాపాడుకోవాలి



.ఇరగవరం – ప్రభాత వార్త : మోడీ కబంధ హస్తాల నుండి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు అన్నారు. ఇరగవరం మండలం కొత్తపాడు గ్రామంలోఉపాధి హామీ పనులు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో కొద్దిసేపు ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పనులన్నీ యంత్రాలతోచేయించుకోవడం వలన తమకు ఉపాధి హామీ పనులే దిక్కని కుటుంబానికి వంద రోజులు కాకుండా ఇంకా ఎక్కువ రోజులు పని కల్పించాలని కోరారు. వీరభద్ర రావు మాట్లాడుతూ ఉపాధి హామీ వచ్చిన తరువాత వ్యవసాయ కూలీలే కాకుండా దేశంలో నిరుద్యోగ యువత అనేకమంది టెక్నికల్ అసిస్టెంట్ గా ,కంప్యూటర్ ఆపరేటర్ గా, ఫీల్డ్ అసిస్టెంట్లుగా. ఇలా కోట్లాదిమంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అటువంటి ప్రాధాన్యత కలిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయకుండాప్రతి ఏడాది తన బడ్జెట్లో భారీగా నిధులు కోత పెట్టి నీరు గార్చే ప్రయత్నం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తుందని వీరభద్రరావు మండిపడ్డారు.ఉపాధి పనులుకెళ్లే కూలీలను సోమరి పోతులాని. అధికార పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గు చెటని ఆయన విమర్శించారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టాక సమ్మర్ అలవెన్స్ లకు కోత పెట్టగారాష్ట్ర ప్రభుత్వం తట్ట, బుట్ట,పారా,గడ్డపారవంటి పనిముట్లు కూలీలకు ఇవ్వకుండా ఎగనామం పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడలి సుబ్బారావు, కొప్పి శెట్టి శ్రీరామ్మూర్తి, దొంగ కొండమ్మ, పిల్లి పద్మ, పొట్ల సత్తిబాబు, తోరం మణి,జుత్తిగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పితానిచే శ్రీసాయి వెంకటేశ్వర హాస్పిటల్ ప్రారంభం



పెనుమంట్ర, మే-26, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో డాక్టర్ కడలి సాయిహర్ష నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీసాయి వెంకటేశ్వర హాస్పిటల్ ను గురువారం ఉదయం మాజీ మంత్రి,ఆచంట మాజీ శాసనసభ్యులు పీతాని సత్యనారాయణ, పాలకొల్లు మాజీ శాసనసభ్యులు, ప్రముఖ వైద్యులు సిహెచ్. సత్యనారాయణమూర్తి (బాబ్జి),లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని మాట్లాడుతూ ఒక చిన్న గ్రామమైన వనంపల్లికి చెందిన కడలి వెంకటేశ్వరరావు ఓఎన్జిసి లో చీఫ్ ఇంజనీర్ గా, కడలి పరమేశ్వరి మాజీ సర్పంచ్ గా పనిచేసి ఇద్దరు కుమార్తెలు, కుమారుడునీ ఉన్నత చదువులు చదివించడం, వారు డాక్టర్లు కావడం చాలా గర్వకారణం అన్నారు. డాక్టర్ సిహెచ్ బాబ్జి మాట్లాడుతూ పల్లెలలో అందరికి అందుబాటులో నిపుణతతో కూడిన జనరల్ మరియు అత్యవసర ఉన్నత వైద్యం అందించడానికి ముందుకొచ్చిన డాక్టర్ సాయిహర్ష అభినందనీయుడని అన్నారు. డాక్టర్ సాయిహర్ష మాట్లాడుతూ తను పుట్టి పెరిగిన గ్రామంలో తన వంతు వైద్య సేవలు అందించే లక్ష్యంతో హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగిందని,నిత్యము అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిని వేణు, సర్పంచులు చుక్క అప్పారావు ఎం ధనలక్ష్మి,మట్టా కుమారి రాము, ఎంపీటీసీ కర్రీ అనురాధ జోగిరెడ్డి, రాష్ట్ర రైతు సంఘ నాయకులు మేడపాటి చంద్రమౌళీశ్వరరెడ్డి, సత్తి వెంకటరెడ్డి,కేతా మీరయ్య,నూలి సత్య ప్రకాష్,తమనంపూడి బుల్ల,చిర్ల బాలాజీ రెడ్డి,వెలగల మల్లి,సొసైటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఆల్లం బులిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ సాయిబాల రెడ్డి, కట్టా టారి, తోలేటి రాంబాబు, గుత్తుల సాల్మన్ దొర,పలువురు వైద్యులు నూలీ సందీప్,గుబ్బల హారిక,వీరవల్లి సుధీర్ కుమార్,అశ్విని, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ గుబ్బల సత్యనారాయణ, విశ్రాంత అడిషనల్ ఎస్పీ వీరవల్లి విజయ రావు,విశ్రాంత జిల్లా గణాంకాశాఖ అధికారి కే.రామకృష్ణ, స్థానికులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలలో ప్రస్ఫుటమైన మార్పు - జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పినిపే విశ్వరూప్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపడుతున్న పథకాలతో విద్యా వ్యవస్థలో ఆశించిశ్రీన మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తుందని, విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందన్న జగనన్న ఆలోచనకు ఇది నిదర్శనమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిులల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెంలో రూ. 7.55 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ పేదల తలరాతలు మార్చేది విద్య మాత్రమేనని నమ్మిన వ్యక్తి సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. విద్యాభివృద్ధికి ప్రతీ ఏటా బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాకానుక వంటి పథకాలతో నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామన్నారు. సీఎం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళ్తుందన్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి రాష్ట్రం చేరుకుంటుందన్నారు. ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానం పొందాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. గిరిజన ప్రాంతానికి ముఖ ద్వారమైన జంగారెడ్డిగూడెంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ నెల 30వ తేదిన చింతలపూడిలో నిర్వహించనున్న జాబ్ మేళాలో పాల్గొనేందుకు పాలిటెక్నిక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో కళాశాల విద్య అభ్యసించిన వారికి స్కిల్ డవలప్‌మెంట్‌లో శిక్షణ అందించిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరుస్తున్నామన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే ఎలీజా, జిల్లా కలెక్టర్ ప్రసన్నకుమార్‌లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.ఝాన్సీరాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, జెడ్పీటీసీ బాబ్జీ, ఎంపీపీ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, తహసీల్దార్ స్లీవ జోజి, ఏఎంసీ చైర్‌పర్సన్ జానకీరెడ్డి, మహిళా శిశు సంక్షేమ రీజియన్ చైర్‌పర్సన్ సాయిబాలపద్మ, కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎఫ్ఏపై చర్యలు తీసుకోవాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : అక్రమమార్గంలో మస్తర్లు వేసి సొమ్ములు దోచుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి, పి.రామకృష్ణ ఉపాధి హామీ సమస్యలపై గ్రామాల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో ముత్యాలమ్మ, తుమ్మల సత్యనారాయణ, దానియేలు, వెంకట్రావు, అందుగుల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాలంటీర్ల వందన కార్యక్రమం



పెనుమంట్ర, మే-25, ప్రభాతవార్త: పెనుమంట్ర మండల స్థాయిలో స్థానిక సాయినాథ్ కళ్యాణ మండపంలో ఎంపిపి కర్రి వాసురెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు పాల్గొని ప్రారంభించారు.ముందుగా సేవా వజ్ర ద్వారా కుసుమే వంశీ,పిల్లి సాయి రూ. 30 వేల నగదును 2 ఇద్దరికీ సేవారత్న ద్వారా రూ. 20 వేల నగదును 5మందికి సేవామిత్రా ద్వారా రూ. 10వేల నగదును 258 సాధించిన వాలంటీర్లను అభినందించి సన్మానించి అవార్డులను అందచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే వాలంటీర్లు పురిగా రద్దు చేస్తాము అని ప్రస్తుతం వాలంటీర్లు వ్యవస్థ మరింత పటిష్టం చేస్తాం అని మోసపూరిత హామీలు ఇస్తున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ఒక్క జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తామని మోసం చేస్తే వైసిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంలో సచివాలయం వ్యవస్థ కానీ వాలంటీర్ వ్యవస్థ కానీ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో వాలంటీర్ల బాధ్యత చాలా గొప్పది.ప్రభుత్వ సేవలను ఇంటింటికి వెళ్లి అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమైనదని వారికి ప్రభుత్వం నుంచి గౌరవం దక్కడం వారి పనితీరులో వారు విజయం సాధించారనడానికి నిదర్శనం అని అన్నారు .ఇళ్ల నిర్మాణం చేసుకొనే వారికి అవగాహన కల్పించండి. పేదవారికి భవిష్యత్ లో ఇళ్ల నిర్మాణం చేసే కార్యక్రమం చేపడతామని అన్నారు. వాలంటీర్ అందరూ చిత్త శుద్ధితో పనిచేసి జరిగిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కర్రి గౌరీ సుభాషిణి ,ఎంపిటిసి కర్రి అనురాధ, మార్టేరు సర్పంచి మట్టా లలిత కుమారి, మరియు వాలంటీర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలను నిలువరించాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలో ఇటీవల కాలంలో అప్రకటిత విద్యుత్ కోతలు అధికంగా ఉన్నాయని, ఆ కారణంగా ప్రజలు, అపార్ట్‌మెంట్‌వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ కొప్పాక శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఈ, డీఈ స్థాయి అధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, కాల్ సెంటర్‌కు ఫోన్ చేసినా ఫోన్ రిసీవర్ పక్కన పడేస్తున్నారని, ఇది సరైన చర్య కాదన్నారు. కనీసం పత్రికల ద్వారా కరెంటు కోతల సమయాన్ని తెలియజేయాలని, సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలకు సమాధానం చెప్పాలని, పౌరులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.

# బడా పెట్టుబడిదారులకు అండగా బిజెపి ప్రభుత్వం



పోడూరు,మే 26, ప్రభాత వార్త : బడా పెట్టుబడిదారులను పెంచే విధంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వ%శీ% ఉంది. బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జగన్నాధపురం ఉపాధి పర్యటన లో భాగంగా కూలీలనుకలిసి వారి సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పామనలేక పొగపెట్టినట్లు కేంద్రం ప్రభుత్వం పనిగంటలు పెంచుతుందని విమర్శించారు. పెరుగుతున్న నిత్యాసర సరుకులు ధరలకు అనుగుణంగా పూటకు రూ600లు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో చేసిన పని ఉపాధి పని 10 .20 రోజులు పని బకాయిలు వేంటనే చెల్లించాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏడుకొండలు, తానేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోడూరుపాడు ప్రజలకు తాగునీటి సరఫరా




ఉంగుటూరు (నిడమర్రు), మే 26, ప్రభాతవార్త : భీమడోలు మండలం కోడూరుపాడు గ్రామ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజు శుక్రవారం వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేశారు. ఈ సందరన్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి రాజేష్, అన్నెం రాము, అల్లంశెట్టి కొండలరావు, జనసైనికులు పాల్గొన్నారు.

చానమిల్లిలో....:

నిడమర్రు మండలం చానమిల్లి గ్రామస్తుల మంచినీటి సమస్యను జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరిష్కరించారు. స్థానికులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతుండటాన్ని గుర్తించిన ధర్మరాజు వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేశారు. దీంతో స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటి అధ్యక్షుడు గౌతు వెంకన్నబాబు, బేతు మురళీ, జనసైనికులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిరావాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాజమహేంద్రవరం వేమగిరి ప్రాంతంలో ఈ నెల 27, 28వ తేదిల్లో నిర్వహించతలపెట్టిన మహానాడుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని టీడీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి పట్టణాధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షత వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణం నుంచి 10 బస్సులు, 40 కార్లలో తరలివెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకుడు సత్తిపండు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి బొబ్బర రాజ్‌పాల్‌కుమార్ మాట్లాడారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, నంబూరి రామచంద్రరాజు,కరుటూరి రమాదేవి, పెసరగంటి జయరాజు, అల్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావును ఆశీర్వదించిన జనసేన ధర్మరాజు




ఉంగుటూరు (నిడమర్రు), మే 26, ప్రభాతవార్త : భీమడోలు మండలం కురెళ్ళగూడెం గ్రామానికి చెందిన కానూరి రెడ్డియ్య – పద్మావతి దంపతుల కనిష్ట కుమారుడు శ్రీనివాసరావును జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తి మదన్, మల్లిపూడి కొండలరావు, పాటంశెట్టి సీతారాం, ముకుందం కోటి, యర్రా చందు, తానేటి జోగేశ్వరరావు, జనసైనికులు పాల్గొన్నారు.

# మహానాడుకు సైకిల్ మీదనైనా వెళతాం .... ఎవ్వరూ ఆపలేరు



కొవ్వలి /నరసాపురం – ప్రభాతవార్త : రాజమండ్రిలో ఈ నెల 28వ తేదీన జరిగే మహానాడు కార్యక్రమం ఓ పండుగలా జరగబోతోందని గత నాలుగు దశాబ్దాల్లోనూ ఎప్పుడూ కూడా చరిత్ర సృష్టించిందని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు కృషితో తెలుగు తమ్ముళ్లు రెట్టించిన ఉత్సాహంతో తెలుగురాష్ట్రాల్లో నలుమూలల నుంచి వచ్చి మహానాడును జయప్రదం చేయడానికి సిద్ధంగావున్నారని పార్టీ నియోజకవర్గ నాయకులు కొవ్వలి ట్రస్ట్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌రావు నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాయంలో పార్టీ నాయకులు అభిమానులతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీపై అభిమానంతో కార్యకర్తలు అభిమానులు కూడా ఈ మహాయజ్ఞంలో అవసరమైతే సైకిల్ మీదనైనా వెళ్లి పాల్గొంటారని ఈ పండుగను ఆపే శక్తి ఏ ఒక్కరికి లేదన్నారు. అధికార వైకాపా ఎన్ని అడ్డంకులు సృష్టించినా అవి తెలుగుదేశం బలోపేతానికే కారణమౌతోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వైకాపా అనుసరిస్తున్న తీరు దేశం మొత్తం చర్చిస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్ గుత్తుల సాయి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్రనాథ్ టాగూర్, భాస్కరనాయుడు, కొల్లు పెద్దిరాజు, బళ్ల మూర్తి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమానికి వేలాదిమంది తరలివెళ్లగలరని మహానాడు దిగ్విజయంగా జరుగుతుందని రామరాజు అన్నారు.

# నిడమర్రు గ్రంథాలయంలో క్రాఫ్ట్ పోటీలు



నిడమర్రు, మే 26, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం క్రాఫ్ట్ పోటీలు ఇనర్వహించారు. 35మంది విద్యార్థులు హాజరయ్యారు. న్యాయ నిర్ణేతగా చిలుకూరి మణికంఠ వ్యవహరించారు. గ్రంథాలయాధికారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు విద్యాపరమైన మెళకువలు అవసరం



.అత్తిలి – ప్రభాత వార్త :విద్యార్థులు చదువుతో పాటు విద్యాపరమైన టెక్నిక్కులు నేర్చుకుంటే చదువులో మరింత రాణిస్తారని అత్తిలి గ్రంధాలయాధికారి డి .కృష్ణారావు అన్నారు .అత్తిలి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఉపాధ్యాయిని కోమలి రాష్ట్ర రాజధానులను మైండ్ మాపింగ్ ద్వారా సులభంగా గుర్తించుకునేలా శిక్షణ ఇచ్చారు .డ్రాయింగ్ టీచర్ అమర్ సులభంగా డ్రాయింగ్ వేసే మెళకువలను తెలిపారు .విద్యార్థులచేత దేశభక్తి గీతాలను పాడించారు . హెచ్ వి .రవికిశోర్ బాబు , బండి పావని , ఎం .శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు .

## జగనన్న భూసర్వే

– ఇరగవరం – ప్రభాత వార్త :దాదాపు 100 సంవత్సరాలు తర్వాత జరుగుతున్న రీ సర్వే లో రైతులందరికీ భూ రికార్డులో మేలు చేయుట కొరకు తూర్పు విప్పరు గ్రామంలో జగనన్న భుహక్కు , భూ రక్ష పథకం లో భాగంగా డ్రోన్ ఫ్లై కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు, గ్రామ వాలంటీర్లు, మరియు తూర్పు విప్పరు కె ఇల్లిందలపర్రు సూరంపూడి రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మహానాడు పనులను పరిశీలించిన ఆరిమిల్లి



తణుకు – ప్రభాత వార్త :ఈ నెల 27, 28 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగే మహానాడు ప్రాంగణంలో శర వేగం గా సాగుతున్న పనులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు తో కలిసి తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆరిమిల్లి రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ 27 28 తారీకుల్లో రాజమహేంద్రవరంలో జరుగు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు, తెలుగుదేశం పార్టీ పండగ మహానాడు కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. తణుకు నియోజక వర్గం నుండి 28వ తారీకు జరుగు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు.

## గ్రామ వార్డు వాలంటీర్లు సన్మానించిన మంతెన యోగేంద్ర బాబు



పాలకోడేరు: ప్రభాత వార్త: పాలకోడేరు మండలం కోరుకొల్లు గ్రామ పంచాయతీ నందు 30 మంది వాలంటీర్లకు మంతెన యోగేంద్ర బాబు గారు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మంతెన యోగేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు వాలంటీర్ వ్యవస్థ పై అపారమైన నమ్మకంతో సామాన్య ప్రజల ఇంత ముంగిటే నవరత్నాలు లబ్ధి చేకూర్చే లాగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని అంతేకాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏదైతే నమ్మకంతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు అదే నమ్మకంతో వాలంటీర్ వ్యవస్థ పనితీరు చాలా మెరుగుగా ఉందని మంతెన యోగేంద్ర బాబు ( కోరుకొల్లు బాబు )పేర్కొన్నారు. కరోనా కష్టకాల సమయంలో కూడా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరుకొల్లు, ఎంపీటీసీ శ్రీమతి తంగిళ్ళ మంజుల, కోరుకొల్లు ఉపసర్పంచ్ రామాంజనేయ రాజు, కోరుకొల్లు గృహ సారథులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణతకు తగిన కృషి



పాలకోడేరు: ప్రభాతవార్త : పదవ తరగతి తప్పిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత పొందేందుకు ప్రత్యేక తరగతలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి కోరారు. శుక్రవారం పాలకోడేరు మండలం కుముదవల్లి, పాలకోడేరు, గరగపర్రు గ్రామాలలో పదవ తరగతి తప్పిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత పొందడానికి మోడల్ పేపర్లను అందజేయడం, చదివించడం, చదివింది రాయించడం తదితర ప్రత్యేక చర్యలు తీసుకుని ఉత్తీర్ణతకు దోహదపడాలని ఆమె సూచించారు. సప్లిమెంటరీ పరీక్షలకు తక్కువ రోజులు గడువు ఉందని, ఇదే విధంగా సాంఘిక సంక్షేమం, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చదువు తున్న విద్యార్థులకు కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులలో మంచి శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, తహశీల్దారు షేక్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, తదితరులు వున్నారు.

## విద్యార్థులు తగిన ప్రణాళికతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి




పెనుమంట్ర, మే–25, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల 23వ వార్షికోత్సవం ఏడిఆర్ డా. భారత లక్ష్మి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.ఆదాల విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని, తగిన ప్రణాళికతో వాటిని సాధించి, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా సాంకృతిక పోటీలలో విజేతలైన విధ్యార్ధినీ విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. సభ అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. గుత్తా రామారావు మరియు వ్యవసాయ కళాశాల, రాజమండ్రి, అసోసియేట్ డీన్ డా. సి.హెచ్. శ్యాంరాజ్ నాయక్ విశిష్ట అతిధులుగా హాజరయ్యారు. అలాగే విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ డా. కె. సూర్యనారాయణ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా విస్తరణ సలహా మండలి సభ్యులు శ్రీ. ఎం.వి.ఎస్.ఎస్.ఎస్.ఎన్. రాజు గౌరవ అతిధులుగా హాజరు కాగా, వ్యవసాయ పాలిటెక్నిక్ బోధనా బోధనేతర సిబ్బంది, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు మరియు ఇతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేంద్ర గ్రామంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

## వేంద్ర డిస్పెన్సరీని తొలగించవద్దు. సి. ఐ టి యు




పాలకోడేరు: ప్రభాతవార్త : వేంద్ర గ్రామంలో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ ని అభివృద్ధి చేసి కార్మికులకు వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జే ఎన్ వి గోపాలం అన్నారు వేంద్ర గ్రామంలో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీని కార్మికులకు వైద్యం వందే విధంగా అభివృద్ధి చర్యలు చేపట్టాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ధర్నా చేపట్టారు జే ఎన్ వి గోపాలం మాట్లాడుతూ వ్యాన్ రా ఈఎస్ఐ లో కార్మికులు సంబంధించి 700 కార్డులు 1200 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు ఈ మధ్యకాలంలో వేంద్ర డెల్టా పేపర్ మిల్లును మూసివేయడం వల్ల ఆ పేపర్ మిల్లులో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి వేంద్ర డిస్పెన్సరీలో సరైన వైద్యం ఉందిక ఇబ్బందులు పడుతున్నారన్నారు ఈ డిస్పెన్సరీలో వైద్యుడు తో పాటు ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, సిబ్బంది లేకపోవడం వల్ల కార్మికులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు అన్నారు అదే కాకుండా ఈ డిస్పెన్సరీ ని భీమవరం ఆస్పత్రిలో కలిపే విధంగా తీసుకుంటున్నారని తెలిసిందన్నారు ఆ విధంగా చేస్తే ఊరుకునేది లేదన్నారు ఈ డిస్పెన్సరీ తో పాటు భీమవరం లో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రికి కూడా అభివృద్ధి చేసి కార్మికులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలన్నారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వేంద్ర ఈఎస్ఐ ఆసుపత్రిలో ఉన్న సిబ్బందికి అందించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు వై ఎస్ ఎన్ మూర్తి సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, దుర్గారావు, తాతారావు, నల్లం పెద్దలు, శ్రీనివాస్, సూరిబాబు పరమేష్ విశ్వకర్మ, లక్ష్మణరావు తదితరు కార్మికులు పాల్గొన్నారు

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

:

పాలకోడేరు: ప్రభాత వార్త: పాలకోడేరు మండల బిజెపి కార్యవర్గసమావేశం గుత్తులవారి పాలెం గ్రామంలో మండల ప్రధానకార్యదర్శి సాంబమూర్తి గారి ఇంటి వద్ద. ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ గారి అధ్యక్షతన జరిగినది .ఈ సమావేశానికి ఇంచార్జి గా జిల్లా %యాజ% మోర్చా అధ్యక్షులు శ్రీ ఇంజేటి వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిధిగా ఉండి అసెంబ్లీ కన్వీనర్ కోరా రామ మూర్తి గారు ,పాల్గొన్నారు . పాలకోడేరు మండల ప్రధానకార్యదర్శి గుడాల సాంబమూర్తి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి కనకదుర్గ గారు యూమోర్చా అధ్యక్షులు నాగరాజు సీనియర్ నాయకులూ కొండేపూడి రామారావు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈరోజు పార్టీలో షేక్ షఫి ,పంపన సత్యనారాయణ ,ఆనంద్ మరికొంతమంది పార్టీలో జాయినైనారు .పూర్తిస్థాయిలో బూత్ కమిటీ ల నియమించుట గురించి ,ప్రధాని మోదీ 9 సంవత్సరాల పాలన ప్రచారం గురించి మరియు మండలంలోని వివిధ గ్రామాలలో



ప్రజా సమస్యల గురించి చర్చిండం జరిగినది.

## బీసీ వెల్ఫేర్ జెఏసి జిల్లా ఉపాధ్యక్షురాలిగా రాజశ్రీ



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణానికి చెందిన ఉప్పుగంటి రాజశ్రీ బీసీ వెల్ఫేర్ జెఏసి మహిళా విభాగ పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో హోటల్ ఐలాపురంలో జరిగిన సమావేశంలో బీసీ వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు అంగిరేకుల ఆదిశేషు, గౌరవ అధ్యక్షులు పి వెంకట్రావు, ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య, పద్మశ్రీ సూర్యారావు, మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నాగశ్రీ, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కృష్ణ భగవాన్ చేతుల మీదుగా రాజశ్రీ బీసీ వెల్ఫేర్ జెఏసి జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాజశ్రీ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ఇతర సామాజిక వర్గాలతో సఖ్యతగా ఉంటూ బీసీల అభ్యున్నతి కృషి చేస్తానని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో బీసీ వెల్ఫేర్ జెఏసి కి మంచి పేరు తీసుకువస్తానని అన్నారు. తనపై నమ్మకంతో బీసీ వెల్ఫేర్ జెఏసి జిల్లా ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు అప్పుజెప్పిన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడా విజయలక్ష్మి, ఉమారాణి తదితరులు ఉన్నారు.

# కుట్ర రాజకీయాలను ఛేదిద్దాం
# వలెంటీర్ల పనితీరుతో ప్రభుత్వానికి మంచి పేరు

**- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**




**అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇదే సమయంలో అభివృద్ధిని కూడా పరుగు పెట్టిస్తున్నట్లు చెప్పారు. కానీ కొందరు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, వాటిని ఛేదిద్దామని పిలుపునిచ్చారు. అధికారంలో ఉండగా ఏమీ చేయలేదని తెలుగుదేశం పార్టీ నేతలు.. ఇప్పుడు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వాలెంటీర్లు నిస్వార్థ సేవకులని కొనియాడారు. దేశ చరిత్రలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సరికొత్త విప్లవాన్ని సీఎం జగన్ సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కమిటీలు దోపిడి చేస్తే వైసిపి వచ్చాక సచివాలయ వ్యవస్థతో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయని చెప్పారు.

# ప్రజలందరికి సామాజిక న్యాయం చేసే దిశగా
# సిఎం వైఎస్ జగన్ ప్రభుత్వం : హోంమంత్రి తానేటి వనిత

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలందరికి సామాజిక న్యాయం చేసే దిశగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని



రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణశాఖా మంత్రి తానేటి వనిత అన్నారు.శుక్రవారం అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో నిర్వహించిన పేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఆమె ఆత్మీయ స్వాగతం పలికారు.సభా కార్యక్రమానికి ఆయన చేరుకునే సందర్భంలో సీఎం జగన్‌కు ఆమె కొవ్వూరులో ప్రజలు అర్జీలదా ్వరా అడిగిన,తాను అభ్యర్థించిన పనులన్నింటిని వెంటనే అమలులోకి తీసుకుని వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.కొవ్వూరు సీఎం జగన్ పర్యటన విజయవంత కావడం, సభలో నియోజకవర్గ అభివృద్ధికి సీఎం జగన్ పర్యటన సందర్భంలో ఆయనను కలుసుకున్న బాధితులకు 24గంటల్లో చెక్కులు అధికార యంత్రాంగం ద్వారా పంపిణీ చేయించడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన విజ్ఞప్తిలో భాగంగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ.30కోట్లుతో పాటు మూడు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, కొవ్వాడ కెనాల్ వద్ద కల్వర్ట్, మూడు మండలాల్లో మూడు అంబేద్కర్ భవనాలు, ముస్లింలకు షాదీఖానా,ఎస్సీలకు కమ్యూనిటీ హాలు,కాపుల కల్యాణ మండపం నిర్మాణానికి హామీ ఇవ ్వడం పట్ల ముఖ్యమంత్రి జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత కృతజ్ఞతలు తెలిపారు,అబివృద్ధికి నేను అండగా ఉంటాను,
కార్యచరణకు మీరు శ్రద్ధ చూపండి,ప్రజలతో మమేకం కావాలని సీఎం జగన్ తానేటి వనితతో వ్యాఖ్యానించారు.
అమరావతిలో 51 వేలమంది పేదలకు లేఅవుట్లు కేటాయించడం ముదావహం అన్నారు. ఇంత పెద్ద వెంచర్ ఎక్కడా లేదన్నారు.ఒక్కసారి 51వేలమంది సుమారు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం సంతోషమన్నారు.మంత్రి కారుమూరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైవేపై ప్రమాదం
## -భార్య మృతి భర్తకు తీవ్రగాయాలు

**జగ్గయ్యపేట, మే 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని విజయవాడ- హైదరాబాద్ హైవేపై కొనకంచి-చిల్లకల్లు మధ్య గౌరవరం గ్రామ సమీపంలో ఆగివున్న లారీని కారు ఢీకొనటంతో ఒక మహిళ మృతి చెందగా ఆమె భర్తకు తీవ్రగాయాలయ్యాయి. జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం సమీపంలో శుక్రవారం ఈప్రమాదం జరిగింది. మంగళగిరి డిజిపి కార్యాలయంలో రిపోర్టర్ వింగ్‌లో పనిచేస్తున్న పోలంరాజు రాఘవేంధ్రరావు, ఆయన భార్య లక్ష్మీ శ్రైలజ కారులో విజయవాడవైపు వెళ్తుండగా ఆగివున్న లారీని కారు ఢీ కొట్టింది. దీంతో రాఘవేంధ్రరావు భార్య లక్ష్మీ శ్రైలజ అక్కడికక్కడే మృతి చెందింది. రాఘవేంధ్రకు బలమైన గాయాలు కాగా ప్రథమ చికిత్స చేసిన అనంతర[redacted]ం పోలీసులు అదనపు చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## రైల్వే సిబ్బంది అప్రమత్తతో నాగర్ కోయిల్‌కు తప్పిన ప్రమాదం

*- హాట్ యాక్సిల్‌కు గురైన పాంట్రీ కార్ బోగీ - రైలు నుంచి బోగీ తొలగింపు*

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే యాంత్రిక విభాగం సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, ప్రమాద తీవ్రత, సంకేతాన్ని గుర్తించి పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలుకు ఘోర ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. ముంబై నుంచి



గురువారం రాత్రి నాగర్ కోయిల్‌కు బయల్దేరిన నెంబర్ 16339 నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం ఉదయం గుంతకల్లుకు 10-25 గంటలకు రావలసి ఉంది. అయితే ఈ రైలుకు సంబంధిత పాంట్రీకార్ బోగీ (నెంబర్ యస్‌ఆర్ 181631)కి యాంత్రిక వభాగానికి చెందిన బోగీ చక్రాల వద్దగల యాక్సల్ బాక్స్ కవర్ కంట్రోల్ విరిగిపోయిన ఉన్న స్థితిలో ఉండటాన్ని గుర్తించిన రోలింగ్ ఎగ్జామినేషన్‌లో ఉన్న సిఅండ్‌డబ్ల్యూ విభాగం సిబ్బంది అప్రమత్తమైన వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న అధికారుల బృందం, ప్రాథమిక విచారణ జరిపి చేసేదిలేక పాంట్రీకార్ బోగిని రైలు నుంచి తొలగించాలని నిర్ణయించి పాంట్రీకార్ బోగినీ నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ నుంచి విడదీసి గుంతకల్లు యార్డులో ఉంచి రైలును సాగనంపారు. దీంతో నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 1:45 గంటలకు (2.20 గంటల ఆలస్యంగా) బయల్దేరి వెళ్లింది. ఏది ఏమైనా సి అండ్ డబ్ల్యూ విభాగం సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాద సంకేతాన్ని గుర్తించకపోయి ఉంటే పరిస్థితి తీవ్రత ఎలా ఉండేదో.

## నెలవారీ లక్ష్యంగా రహదారుల పనులు జరగాలి
### రేణిగుంట-నాయుడు పేట రోడ్డు విస్తరణ పనులు డిసెంబర్‌కు పూర్తి కావాలి

**తిరుపతిరూరల్, మే26 ప్రభాతవార్త:** రేణిగుంట - నాయుడుపేట జాతీయ రహదారి 57 కిలోమీటర్ల పనులు వేగవంతం చేసి, డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆర్ అండ్ బి చీఫ్ సెక్రటరీ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరములో రహదారుల పురోగతిపై కలెక్టర్ వెంకటరమణారెడ్డితో కలిసి ఎన్.హెచ్ అధికారులతో కలిసి సమీక్షించారు. సి.ఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జరుగుతున్న రహదారి పనులు నెలవారీ లక్ష్యం నిర్ధేశించుకుని పనులు పూర్తి చేయాలన్నారు. రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, నాయుడు పేట మధ్య పెద్ద జంక్షన్‌లు ఉన్నాయన్నారు. రైల్వేకి సంబంధించిన భూ సేకరణ చేపట్టాలని సూచించారు. వందే భారత్ రైల్ వస్తుందని, నడికుడి-శ్రీకాళహస్తి ఆలస్యం లేకుండా చేపట్టాలని, వెంకటగిరి, దక్కిలి భూసేకరణ పూర్తి చేయాలన్నారు. తిరుపతి- చెన్నై రైల్వే లైన్ రేణిగుంట బై పాస్ అవార్డు పాస్ కావాలని, త్వరగా పనులు పూర్తి కావాలని సూచించారు. కడప-రేణిగుంట భూసేకరణ, పర్యావరణ అనుమతులు పూర్తయిందని, అవార్డు అనుమతులు పూర్తి కానున్నాయని తెలిపారు. మదనపల్లి-పీలేరు రహదారుల పనులు జరుగుతున్నాయని, పీలేరు-కాలూరు అటవీ అనుమతులు రావాలని, అవసరం లేనిచోట పనులు వేగవంతం చేయాలన్నారు. సి.మల్లవరం-గాజులమండ్యం 17 కిలోమీటర్ల రోడ్డు పెండింగ్ లేకుండా 6లైన్ల కలపడానికి ప్రతిపాదనలు కావాలని, అప్పుడే చిత్తూరు-నాయుడుపేట పూర్తయినట్లు ఉంటుందన్నారు. కృష్ణపట్నం పోర్టు ప్రస్తుతం ఒక రహదారి మాత్రమే ఉందని, 2,3,4 ప్యాకేజీతో 4రహదారులు రానున్నాయని, నెల్లూరు ఒక పెద్ద పోర్టు సిటీ కానున్నదని తెలిపారు. గాజులమండ్యం-చెన్నై కూడా రహదారి 6లైన్‌కు వెళ్లాల్సి ఉందన్నారు. మల్లవరం, విద్యానికేతన్ ఆర్ అండ్ బి పనులు పరిశీలించి పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఇన్‌చార్జి జె.సి.శ్రీనివాసరావు, జాతీయ రహదారుల పి.డి.లు వెంకటేశ్వర్లు, దేవేస్ గోయల్, ఆర్డీఓలు కనకనరసారెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రముని, రైల్వే ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





## బెంగళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గంలో భద్రతా పనులు
### - రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, మే 26 ప్రభాతవార్త** నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్ పరిధిలో యలహంక-ధర్మవరం సెక్షన్‌లో, ఉమ్మడి అనంతపురం జిల్లాలోనిరంగేపల్లి రైల్వే స్టేషన్‌లో రైల్వే, రోడ్డు భద్రతా పనులు యుద్ధ ప్రాతిపాదికన జరుగుతున్నాయి. దీంతో బెంగుళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గానికి అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి అనంతపుంర జిల్లాలోని పెనుకొండ రైల్వేస్టేషన్‌ను బైపాస్ చేస్తూ మడకశిర-సోమందేపల్లిలకు వెళ్లే రోడ్డు మార్గాన్ని అనుసంధాన పరుస్తు నైరుతి రైల్వే, బెంగుళూరు డివిజన్ యలహంక-ధర్మవరం సెక్షన్‌లోని రంగేపల్లి రైల్వే స్టేషసన్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న రైల్వే, రోడ్డు అండర్ పాస్ (ఆర్‌యుబి) నిర్మాణపు పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నందున బెంగుళూరు-సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గానికి తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే రైళ్ల నిర్ణీత సమయంకంటే తీవ్ర ఆలస్యంతో తిరుగుతున్నాయి.

# జాతీయ ఖోఖో పోటీలలో ఆంధ్ర జట్టు సత్తా చాటాలి



**- అంతర్‌జాతీయ పోటీల నిర్వహణకు సహకరిస్తాం**
**- పంగులూరుకు స్టేడియం మంజూరు చేయిస్తా**
**- కోకోకు పంగులూరు పుట్టినిల్లు**
**- క్రీడల మంత్రి రోజా**

**ప్రభాతవార్తప్రతినిధి,ఒంగోలు** కోకో క్రీడకు పంగులూరు పుట్టినిల్లులాంటిదని రాష్ట్ర క్రీడల శాఖామంత్రి ఆర్‌కె రోజా అన్నారు. శుక్రవారం రాత్రి అద్దంకి నియోజకవర్గంలోని జె.పంగులూరు మండల కేంద్రంలో జాతీయ కోకో పోటీలలో పాల్గొనే క్రీడా కారులకు శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ఆర్‌కె రోజా ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం మాగుంట సుబ్బరామిరెడ్డి, బాజీ నారాయణమ్మ జూనియర్ కళాశాల అవరణలో 37వ జాతీయ క్రీడలకు ఎంపికైన రాష్ట్ర పురుషుల జట్టు కోచింగ్ క్యాంపును రాష్ట్ర కీడాసాధికార సంస్థ, రాష్ట్ర కోకో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సందర్భంగా నిర్వహించన సభలో మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ కోకో క్రీడను జె.పంగులూరు ప్రాంతంలో ఆదరిస్తున్న తీరును ఆమె అభినందించారు. ఈ క్రీడలో ప్రతిభ కనపరిచిన వారిలో 100మందికి పైగా ఉన్నతస్థాయిలో ఉద్యోగాలలో స్థిర పడ్డారంటే ఆ క్రీడకు వున్న ప్రాధాన్యత ఎమిటో అర్థమౌతుందన్నారు. పంగులూరుకు మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానని జాతీయ స్థాయిలో గోవాలో జరిగే కోకో పోటీలలో ఆంధ్ర జట్టు తన సత్తా చాటాలని ఆమె ఆకాంక్షించారు.
ఆక్టోంబరులో పంగులూరులో నిర్వహించే అంతర్‌జాతీయ కోకో పోటీలకు సహకారం వుంటుందని మంత్రి వెల్లడించారు. పంగులూరులో తనకు లభించిన ఆదరణ చేస్తే పుట్టినింట తనకు లభించిన అదరణగా భావిస్తున్నానని ఆమె అన్నారు. పంగులూరు అంటే కోకోకు పుట్టినిలులాంటిదని ఇక్కడ తనకు లభించిన ఆదరణ మనస్సుకు హత్తుకుందన్నారు. రాష్ట్రంలో అనేక కార్యక్రమాలలో పాల్గొన్నానని పంగులూరు లభించిన ఆదరణ తాను ఎన్నటికీ మరువ లేనినని అన్నారు. ముందుగా పంగులూరు వచ్చిన మంత్రి ఆర్‌కె రోజాకు చిన్నారులు ఘనంగా స్వాగతం. ముందుగా క్రీడాకారులను పరిచయ చేసుకుని క్రీడా జ్యోతిని వెలగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ కోకో క్రీడకు జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. రాష్ట్ర కోకో అసోసియేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ పంగులూరులో కోకో క్రీడా పరంగా 200 శిక్షణ కార్యక్రమాలు జరిగాయని జాతీయ అంతర్‌జాతీయంగా 10 పర్యాయాలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయని పంగులూరు ప్రాంత వాసులు కోకో ఇస్తున్న సహకారాన్ని మరువలేనిదన్నారు. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కోకో క్రీడకు అందిస్తున్న ఆదరణ, సహకారంఅభినందనీయమని అన్నారు. ముందుగా పంగులూరు పర్యటనకు వచ్చిన మంత్రి ఆర్‌కె రోజాకు బాచిన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మంత్రి స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచుగరటయ్య, బాచిన చెంచు ప్రసాద్, రాష్ట్ర కోకో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, ఎస్‌టిపి సి.ఇ.ఒ. పల్లవి, ఆర్‌డిఒ సరోజని, స్పోర్ట్ ఆథారటీ చైర్మన్ కె. హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి కాశి రెడ్డి, ఎంపిపి పి. నాగమ్మ, జడ్‌పిటిసి రాయని ప్రమీలా నాగేంద్రమ్మ, రాయని వెంకటసుబ్బారావుతోపాటు పలువురు మండల అధికారులు, నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు, కోకో క్రీడాకారులు, క్రీడా అభిమానులు, పాల్గొన్నారు.

## సిఎం ప్రసంగం తర్వాత రోడ్లపైకి వచ్చిన అమరావతి రైతులు
### జై జగన్ అంటూ నినాదాలు చేసిన వైఎస్సార్సీ అభిమాని పై దాడి



**తుళ్లూరు, మే26, ప్రభాతవార్త:** అమరావతిలో సీఎం జగన్ పర్యటనను నిరసిస్తూ అమరావతి రైతులు గ్రామాల్లో నల్ల రిబ్బన్లు ధరించి, నల్ల బూరలు ఎగురవేశారు. అమరావతి పరిధిలో జరగుతున్న శిబిరాల నుంచి రైతులు బయటకు రాకుండా పోలీసులను మోహరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటపాలెం ఇళ్ల పట్టాల పంపిణీ సభలో ప్రసంగం పూర్తవగానే అమరావతి రైతులు తుళ్లూరు శిబిరం వద్ద ఆందోళనకు దిగారు. రహదారి పైకి రాగా పోలీసులకు రైతులకు వాగ్వాదం జరిగింది. రైతులు రోడ్లపై బైఠాయించి నినాదాలు చేశారు. అదే రహదారి వైపు వివిధ మండలాల నుంచి తరలివచ్చిన లబ్ధిదారులు వందలాది బస్సులు సభ ముగించుకుని వస్తుండడంతో పోలీసులు వాహనాలను కొద్దిసేపు నిలిపివేశారు. అదే సమయంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కారు అటువైపు వెళుతుండగా ప్రభుత్వానికి, రైతులను వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. లాం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ అభిమాని వెంకటపాలెం సభ నుంచి వెళుతూ తుళ్లూరు సెంటర్‌లో ఆగి జై జగన్ అంటూ నినాదాలు చేయడంతో ఆవేశంలో అమరావతి రైతులు అతనిపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. పోలీసులు అక్కడే ఉండడంతో అతన్ని వెంటనే అదుపులోకి తీసుకుని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సభకొచ్చిన బస్సులు వెళుతున్నంతసేపు రైతులు రహదారి పక్కనే ఉండి సీఎం గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.

## రైతు భరోసా కింద ఈ యేడాది తొలి విడతలో రూ.3,934.25కోట్లు కేటాయింపు
### - ఈ నెల 30న పత్తికొండలో రైతుల ఖాతాలకు జమచేయనున్న సిఎం జగన్

**విజయవాడ,మే26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు భరోసా-ప్రధాని కిసాన్‌సమ్మాన్ కార్యక్రమం కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయాధారులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం సన్నద్ధమైంది. రైతులకు పెట్టుబడి సాయంగా విడుతల వారిగా ప్రభుత్వం రూ.13500లు అందిస్తోంది.ఇందులో ఖరీఫ్ సీజన్‌లో రూ.7500లు,రెండో విడుతగా అక్టోబరులో 4000లు,మూడో విడుతగా జనవరిలో రూ.2000లు అందజేస్తుంది.ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభానికి ముందే తొలివిడుత రూ.7500లను అందించేందుకు ఏర్పాట్లును ఏపీ ప్రభుత్వం చేసింది,ఇందులో భాగంగా రైతులకు ఈ నెల 30న కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగే కార్యక్రమంలో సీఎం జగన్ రైతులకు తొలివిడుత రైతు భరోసా పెట్టుబడి సాయంతో పాటుగా,ఇటీవల అకాల వానలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని వారి,వారి ఖాతాల్లో నేరుగా జమచేస్తారు.ఈ ఏడాది తొలివిడుతలో 52.31 లక్షలమంది రైతులకు రూ.7500ల చొప్పున రూ.3,934.25 కోట్లను సీఎం జగన్ రైతుల ఖాతాల్లో జమచేస్తారు.పెట్టుబడి సాయంతో పాటు మార్చి,ఏప్రిల్, మే నెలల్లో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతు కుటుంబాలకు ఇన్‌పుట్ సబ్సిడీ వారి ఖాతాలకు జమచేస్తారు.అకాల వానలకు మార్చి,ఏప్రిల్,మే నెలల్లో 78,510 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి,వీటిలో 59,230 ఎకరాల్లో వ్యవసాయ పంటలు,19,280 ఎకరాల్లో ఉద్యాన పంటలు ఉన్నాయి.ఈ పంటలకు సంబంధించి నష్టపోయిన 48,032 మంది రైతులకు రూ.46.39 కోట్ల పంట నష్ట పరిహారాన్ని ఈ నెల 30న సీఎం జగన్ జమ చేయనున్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో
# ప్రాజెక్ట్ పవర్ సమావేశం

**విజయవాడ, ఏప్రియల్ 26, ప్రభాతువార్త' :** విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫీల్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం విజయవాడ గుంటూరు మచిలీపట్నం ఒంగోలు అండ్ నరసరావుపేట రీజియన్‌లకు ప్రాజెక్ట్ పవర్ సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంక్ ఉనికిని విస్తరించడానికి ఎంచుకున్న ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రాధాన్యత బ్యాంకుగా మారాలనే ధైర్యమైన ఆశయాన్ని బ్యాంక్ ఏర్పాటు చేసింది. దేశ వ్యాప్తంగా 126 జిల్లాలను కవర చేస్తూ ప్రాజెక్ట్ పవర్ బ్యాంకుల వ్యాపారంలో ఆధిపత్యాన్ని సృష్టించే అధిక సామర్థ్యం ఉన్నట్లు గుర్తించబడింది. 2024 మార్చి 31కి 21.50 ట్రిలియన్ల గ్లోబల్ వ్యాపారాన్ని సాధించి, 3వ అతిపెద్ద పిఎస్‌బిగా అవతరించాలనే బ్యాంకుల జంట ఆకాంక్షను నెరవేరుస్తుంది. ప్రాజెక్ట్ పవర్‌కి ఊతమివ్వడానికి ఆశావహ జిల్లాల సిబ్బందిని చేరుకోవడానికి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఈవో / ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు / సిజిఎంల అధ్యక్షతన పవర్ కాన్‌క్లేవ్‌లు 15 మరియు 26 మే, 2023 నుండి 34 వేరు వేరు ప్రదేశాల్లో షెడ్యూల్ చేయబడ్డాయి. అందులో బాగంగా విజయవాడ జోన్‌లో రెండు సమావేశాలు షెడ్యూలు చేయబడ్డాయి. మొదటి సమావేశం ఈ నెల 19న తిరుపతిలో ఎండి అండ్ సిఈవో ఏ మణిమేఖలై అధ్యక్షతన, రెండవ సమావేశం విజయవాడలో లాల్ సింగ్, సిజిఎమ్‌హెచ్‌ఆర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడమైనది. కార్యక్రమానికి జోనల్ హెడ్ నవనీత్ కుమార్, డిప్యూటీ జోనల్ హెడ్‌లు, విజయవాడ, గుంటూరు,
మచిలీపట్నం, ఒంగోలు అండ్ నరసారావుపేట రీజనల్ హెడ్‌లతో పాటు డిప్యై రీజనల్ హెడ్‌లు మరియు అన్ని బ్రాంచ్ హెడ్‌లు ఆస్పిరేషనల్ శాఖల అధిపతులు శుక్రవారం కన్వెన్షన్ హాల్లో జరిగిన పవర్ కాన్‌క్లేవ్‌కు హాజరయ్యారు.

## 'మా' సభ్యత్వం రద్దుపై న్యాయపోరాటం
### సినీనటి కరాటే కల్యాణి

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యత్వాన్ని రద్దు చేస్తూ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ తీసుకున్న నిర్ణయంపై న్యాయపోరాటం చేయాలని సీనియర్ నటి కరాటే కల్యాణి నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడినందుకే తనను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నుండి సస్పెంచ్ చేశారని ఆరోపించారు. షోకాజ్ నోటీస్ ఇచ్చిన తర్వాత తన తరుపు న్యాయవాదితో వివరణ ఇచ్చానని తెలిపారు. ఇక ఎన్టీఆర్ విగ్రహం విషయమై తాను వేసిన పిటిషన్‌కు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కారణం లేకుండా సస్పెండ్ చేయడంపై న్యాయపోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.

## అంతర్వేది సముద్రంలో ఇద్దరు మునక
### - ఒకరు మృతి, మరొకరు గల్లంతు

**సఃనేటిపల్లి, మే 26,ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఃనేటి మండలం అంతర్వేది బీచ్‌లో విషాదం నెలకొంది. సముద్రంలో గల్ల ంతైన బంధువుల కుమారుడు కొట్టుకుని పోతుండగా కాపాడటానికి వెళ్లిన బెల్ల ంకొండ జ్యోతి ప్రయత్నించగా ఇద్దరు సముద్రంలో నీట మునిగి కొట్టుకుపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిలా సఃనేటిపల్లి మండలంలోని అంతర్వేది పల్లిపాలెం గ్రామంలోని సముద్రం వద్ద అన్నాచెల్లెల గట్టు సముద్రతీరంలో బంధువుల కుమారుడు కొట్టుకుని పోతుండగా కాపాడటానికి వెళ్లిన పశ్చిమగోదావరి జిల్లా విస్సాకోడేరు గ్రామానికి చెందిన బెల్ల ంకొండ జ్యోతి (20) మృతిచెందగా, మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురానికి చెందిన బాలుడు రాజీవ్ కుమార్(5) గల్లంతయ్యాడు. బాలుడు రాజీవ్‌కుమార్ (5) కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం జ్యోతి మృతదేహాం మాత్రం లభ్యమైంది. సరదగా గడపడానికి అంతర్వేది బీచ్‌కి వెళ్లిన కుటుంబ సభ్యుల్లో ఒకరి మరణం,మరొకరి గల్లంతుతో అక్కడ విషాదం నెలకొంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్మూలో శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణకు రండి
### - లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్రమంత్రికి టిటిడిచైర్మన్ ఆహ్వానం



**అమరావతి, మే 26,ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయ మహా సంప్రోక్షణకు హాజరురావాలని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు టిటిడిచైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆహ్వానించారు. శుక్రవారం ఢిల్లీలో చైర్మన్ వీరిని కలిసి మహాసంప్రోక్షణ ఆహ్వాన పత్రిక అందజేశారు.. జూన్ 3 నుంచి 8 వరకు జమ్మూశ్రీవారి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారికి వివరించారు.. జూన్ 8న మహాసంప్రోక్షణ నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్టు చైర్మన్ వైవిసుబ్బారెడ్డి తెలిపారు.. అనంతరం వీరిద్దరినీ శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న నైజీరియన్, శ్రీలంక పౌరుడి అరెస్టు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మాదకద్రవ్యాల స్మగ్లింగ్ చేసేందుకు అడ్డా కోసం వెతుకున్న ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పో లీసులతో పాటు, సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 60 గ్రాముల మెపిడ్రోన్ అనే సింథటిక్ డ్రగ్‌ను జప్తు చేశారు. కాగా పట్టుబడ్డ ఇద్దరు స్మగ్లర్లలో ఒకతను నైజీరియన్ కాగా మరొకడు శ్రీలంక పౌరుడు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫో ర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలోని థానే ప్రాంతంలోగల ముంబ్రాలో వుంటున్న శ్రీలంక పౌరుడు సోహైల్ అహ్మద్ మహమ్మద్ హసన్ షేక్ (40), నైజీరియాకు చెందిన చుక్వుమెక (35) (ఇతను నవీ ముంబాయిలోని కర్గర్‌లో వుంటున్నాడు)తో కలిసి కొంత కాలంగా పలు రకాల సింథటిక్ డ్రగ్స్‌ను అమ్ముతున్నారు. వీరిద్దరు థానే, ముంబాయిలో చిన్నపాటి వ్యాపారాలు చేస్తున్నారు. అయితే తమ వ్యాపారాల్లో ఆశించినంత మేరకు లాభాలు రాకపోవడంతో ఇద్దరు దారితప్పి డ్రగ్స్ స్మగ్లర్లుగా మారారు. ఈ క్రమంలోనే తమకు పరిచయం వున్న డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి తక్కువ ధరకు సింథటిక్ డ్రగ్స్‌ను కొని వాటిని ఎక్కువ ధరకు ఇతరులకు అమ్మసాగారు. ముంబాయి సహా పలు ప్రాంతాలలో వీరు వీటిని అమ్ముతున్నారు. తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కు విస్తరించేందుకు నిర్ణయించిన వీరు కొద్ది రోజులుగా ఇందుకోసం కసరత్తులు చేశారు. ఇందులో భాగంగా మొదట చుక్వుమెక శుక్రవారం నాడు ఉదయం లక్‌డికాపూల్‌కు వచ్చి తన వద్ద వున్న 20 గ్రాముల మె ఫిడ్రోమ్ డ్రగ్స్‌ను విక్రయించేందుకు యత్నిస్తుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృ ందంతో పాటు సెంట్రల్ జోన్ శాంతి భద్రతల పోలీసులు ఏకకాలంలో దాడిచేసి పట్టుకున్నారు.

# మొదటి రోజు ఐసెట్ పరీక్షలకు 92.5 శాతం హాజరు

## తెలంగాణలో 16 రీజనల్ కేంద్రాల్లో.. ఎపిలో 4 కేంద్రాల్లో పరీక్షలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023 పరీక్ష శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు పరీక్షకు 92.92 శాతం విద్యార్థులు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించినట్లు ఐ సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కూడా రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షలకు 75,932 మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 37,112 మంది బాలురు ఉండగా.. 38,815 మంది బాలికలు, 5 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు. మొదటిరోజు మొదటి సెషన్‌కు 18,983 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 17,554 మంది.. రెండో సెషన్‌కు 18,985 మంది దరఖాస్తు చేసుకోగా.. 17,719 మంది పరీక్షకు హాజరయ్యారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జైన ఆల్టో కారు ఇన్‌సెట్-హార్షిత (ఫైల్)

# ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు, కారు ఢీ

## చిన్నారిసహా ఇద్దరు మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**కొల్చారం, మే 26, ప్రభాతవార్త:** ప్రమాదాలకు నిలయంగా మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారికి రోజురోజుకు రక్తసిక్తం అవుతుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం సమీపంలోని జైన దేవాలయం ముందు మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు అదుపు తప్పి శుక్రవారం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో అభం శుభం తెలియని తొమ్మిది నెలల చిన్నారితో పాటు మరో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ముగ్గురికి తీనరవ గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు, క్షతగాత్రులు అందా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కన్నీరు మున్నీరయ్యారు. మెదక్ రూరల్ సీఐ విజయ్, రూరల్ ఎస్ఐ మోహన్‌రెడ్డి, ఏఎస్ఐ తారాసింగ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ నాగరాజుగౌడ్ (30, టేక్మాల్ హర్షిత (9 నెలలు), టేక్మాల్ దుర్గాగౌడ్, టేక్మాల్ లావణ్య, టేక్మాల్ రామమ్మలు ఆల్టో కారులో శుక్రవారం ఉదయం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి విందు వేడులకలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కొల్చారం జైన దేవాలయం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టీఈసీ బస్సు అదుపుతప్పి బలంగా ఢీ కొట్టింది. ఇందులో నాగ రాజుగౌడ్, హర్షిత అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరికి చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మెదక్ రూరల్ సీఐ విజయ్ తెలిపారు.

# జూన్‌లో కొత్త కలెక్టరేట్లను ప్రారంభించనున్న కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలోని కొత్త జిల్లాల్లో కొత్తగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లను నిర్మిస్తున్నది. దీనిలో భాగంగా నిర్మాణాలు పూర్తి అయిన పలు కలెక్టరేట్లలో ఇప్పటికే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మరో నాలుగు జిల్లాల కలెక్టరేట్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. జూన్ 4న నిర్మల్, 6న నాగర్‌కర్నూల్, 9న మంచిర్యాల, జూన్ 12న గద్వాల జిల్లా కలెక్టరేట్లను సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. ఈ నాలుగు జిల్లాల కలెక్టరేట్ల పనులు దాదాపు పూర్తయ్యాయి. దీంతో పరిపాలనను ఆయా నూతన కలెక్టరేట్ల నుంచి ప్రారంభించేందుకు సిఎం కెసిఆర్ లాంచనంగా ఆయా రోజుల్లో శ్రీకారం చుట్టనున్నారు.

# రైతులకు 14వ విడత పిఎం కిసాన్ సాయం

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ము రైతుల ఖాతాల్లో త్వరలో జమ కానున్నాయి రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకంలో ఉన్న రైతులకు 14వ విడత సొమ్ములు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున అందనున్నాయి. మరోపక్క 13 ఇనస్టాల్ మెంట్ కింద ఫిబ్రవరి నెలలో 2 వేల రూపాయలను విడుదల చేసినప్పుడు కొంద మంది రైతులకు వివిధ కారణాల వల్ల వారి ఖాతాల్లోకి ఈ నిధులు జమ కాలేదు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా 8,80,28,357 మంది రైతుల ఖాతాల్లోకి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసింది. అయితే కొందరి రైతులకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోవడం, అబ్దిదారుల పేర్లలో తేడాలు ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల వారికి ఈ సొమ్ములు జమ కాలేదు. ఈ నేపథ్యంలో అటువంటి పొరపాట్లను సరిచేసిన తదుపరి త్వరలో విడుదల చేసే 14 వ విడత నిధులను జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై నిఘా

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** తెలంగాణలోని స్థానిక సంస్థలకు కేంద్రం ఇస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగిస్తున్న తీరుతెన్నులపై నిఘా ఉంచనుంది. స్థానిక సంస్థలు ఆర్థిక సంఘం నిధుల ద్వారా జరిపే లావాదేవీలన్నింటినీ కేంద్ర వెబ్ సైట్ ఈ మార్కెట్ ప్లేస్ (జీఈఎం)లో పొదుపరచాలని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలతో పాటు, వాటి పరిధిలోని వివిధ శాఖలు, సంస్థలు ఈ పోర్టల్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతున్నాయి. ఈ విధంగానే ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు వంటి అవసరాలకు స్థానిక సంస్థలు వినియోగిస్తున్నాయి. తాజాగా అక్టోబరు నెల నుండి జీఈఎం పోర్టల్ ద్వారా కొనుగోళ్లు జరిగితే వాటి వివరాలు కేంద్రానికి చేరతాయి.

# ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలి

**పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి**

**ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి విజ్ఞప్తి**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను చేపట్టాలని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్‌తో కలిసి ఎమ్మెల్సీ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.
అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్టు వారు తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి ట్రెజరీలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు అన్నింటిని వెంటనే మంజూరు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పండిట్స్, పీఈటీలకు పదోన్నతులను కల్పించాలన్నారు. జీవో నంబర్ 317తో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదిన వేతనాలు ఇచ్చేలా చూడాలన్నారు. ఎయిడెడ్ టీచర్లకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యాలు(కేజీబీవీ)ల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి సర్వీస్ రూల్స్‌ను రూపొం దించాలన్నారు. హెల్త్ కార్డులతో ప్రతి ఆసుపత్రిలోనూ చికిత్స పొందేలా ఉత్తర్వులివ్వాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు బదలీలకు అవకాశం కల్పించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను పాత పెన్షన్ స్కీమ్‌లో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అవినాష్‌రెడ్డి తల్లి హైదరాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** కడప ఎంపి అవినాష్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మిని మెరుగైన వైద్యం కోసం శుక్రవారం నాడు కర్నూలు నుంచి హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల ఏఐజి ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజుల నుంచి ఆమె కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఆమె ఆరోగ్యం కా స్త మెరుగడంతో శుక్రవారం నాడు వైద్యుల సూచనల మేరకు అవినాష్ రెడ్డి రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేక అంబులెన్స్‌లో ఏఐజి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెకు వైద్యం కొనసాగుతోంది. కాగా తన తల్లివెంట అవినాష్ రెడ్డి కూడా హైదరాబాద్‌కు వచ్చారు.

**ఉస్మానియా ఆసుపత్రిలో అవినాష్‌రెడ్డి తండ్రికి చికిత్స**

ఇదిలా వుండగా మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా సిబిఐ అరెస్టు చేసిన తరువాత చంచల్‌గూడ జైల్లో వున్న అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యం పాలవడంతో ఆయనను జైలు అధికారులు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఆయనకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా వుందని అధికారులు తెలిపారు.

## యూనివర్సిటీల్లోని పార్ట్‌టైమ్ లెక్చరర్లకు

# అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించాలి

- సిఎం కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్లకు అసిస్టెంట్ ప్రొఫెసర్లు(కాంట్రాక్ట్)గా పదోన్నతులు కల్పించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ్మినేని శుక్రవారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో సుమారు 755 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్లు పనిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఓయూలో 427 మంది, కాకతీయ వర్సిటీలో 180 మంది, మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 28 మంది, తెలంగాణ యూనివర్సిటీలో 48 మంది, పాలయూరు యూనివర్సిటీలో 52 మంది, శాతవాహన వర్సిటీలో 20 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్నారని సీఎంకు రాసిన లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. వర్క్‌లోడ్ మరియు సరిపడా క్లాసులు లేవనే సాకుతో వీరిని పార్ట్‌టైమ్ ప్రాతిపదికనే కొనసాగిస్తున్నారని లేఖలో గుర్తు చేశారు. వాస్తవాన్ని పరిశీలిస్తే వివిధ విభాగాల్లో రెగ్యులర్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వల్ల వీరిపై తీవ్ర పనిభారం పెరిగింది తప్ప.. తగ్గలేదని తమ్మినేని పేర్కొన్నారు. పార్ట్‌టైమ్ లెక్చరర్లంతా ఉస్మానియా యూనివర్సిటీ రూపొందించిన సెలక్షన్ కమిటీ ద్వారా నియమించబడినందున తగిన అర్హతలన్నీ కలిగి ఉన్నారని తెలిపారు. కాబట్టి వారానికి 16 గంటల వర్క్‌లోడ్ ఉన్నచోట పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారందరికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు(కాంట్రాక్ట్)గా పదోన్నతి కల్పించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

# నీతి ఆయోగ్‌ను బహిష్కరించడం మంచిది కాదు

**సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** వివిధ అంశాలపై కేంద్రంతో విబేధించినా, నీతి ఆయోగ్ సమావేశాన్ని మాత్రం బహిష్కరించడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి శుక్రవారం ఒక లేఖ రాశారు. ప్రజా స్వామ్యంలో భావ సారుప్యం కలిగిన రాజకీయ పార్టీఉ ఉంటాయని, అయినప్పటికీ పరిపాలన విషయంలో అవన్నీ రాజ్యాంగానికి లోబడి వ్యవహరిస్తాయన్నారు. రాష్ట్రాలకు తమ పరిధిలోని విషయాలపై పూర్తి అధికారం ఉన్నా అవి స్వతంత్రంగా వ్యవహరించ లేవని చెప్పారు.
చాలా విషయాల్లో రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడి పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నీతి ఆయోగ్ ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రాల సమన్వయంతో దేశాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఫెడరల్ స్ఫూర్తితో గ్రామ స్థాయి నుండి అభివృద్ధి ప్రణాళికలు తదితర వాటిని తయారు చేయడం ఉంటాయన్నారు. అయితే గత కొన్ని ఏళ్లుగా సీఎం నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరు కాకపోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ సమస్యల పరిష్కారానికి నీతి ఆయోగ్ ఒక వేదిక అని ముఖ్యమంత్రి బేషజాలకు పోయి రాష్ట్ర హితవును పణంగా పెడుతూ అటువంటి సమావేశాలను బహిష్కరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఎల 27వ తేదీన జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం హాజరై తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.

# బిసి కులగణనపై కేంద్రమంత్రులు జోక్యం చేసుకోవాలి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మే 26 ,ప్రభాతవార్త:** బిసి కులగణన చేపట్టాలని, 75కోట్ల మంది బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అందుకు కేంద్ర మంత్రులందరూ జోక్యం చేసుకోవాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని కిషన్‌రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లడుతూ కేంద్రప్రభుత్వాలు గత 75ఏళ్లుగా ఏరంగంలో కూడా జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదని ఉద్యోగ ,రాజకీయ ,ఆర్థిక సామాజిక రంగాల్లో కనీసప్రాతినిధ్యం లభించలేదన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కాబట్టి అన్నికులాలకు, సామాజిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత ,శాంతి ఉంటుందన్నారు. అందుకే బిసిలకు రావాల్సిన వాటాకోసం మరోసారి దేశవ్యాప్తంగా అధ్యయం జరగాలన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిసిలకు అన్నిరంగాల్లో సమానవాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని, స్వయానా ప్రధానమంత్రే బిసి అని కేంద్రమంత్రి వర్గంలో 27మంది బిసిమంత్రులు ఉన్నారన్నారు. అలాగే కేంద్రంలో బిసిలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు, బిసిలబడ్జెట్ పెంచడానికి తనవంతు పాత్రగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, నందగోపాల్, రామకృష్ణ, రాజ్‌కుమార్, వరప్రసాద్, రాకేశ్, లలిత ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# నేటి నుండి ఇ-గరుడ బస్సుల్లో స్నాక్స్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు బస్ టికెట్‌తో పాటు స్నాక్ బాక్స్‌ను ఇవ్వాలని టిఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ఇందు కోసం 30 రూపాయలను టికెట్ రేటులోనే కలిపి వసూలు చేయనున్నారు. తొలుత ప్రయోగాత్మకంగా హైదరాబాద్ నుండి విజయవాడ మార్గంలో తిరిగే 9 ఈ గరుడ బస్సుల్లో దీన్ని శనివారం నుండి అమలు చేయనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో సంస్థ తెలిపింది. స్నాక్ బాక్స్‌లో చిరుధాన్యాలతో తయారు చేసిన కారా, చిక్కి ప్యాకెట్లతో పాటు, మౌత్ ప్రెషనర్, టిష్యూపేపర్ ఉంటాయి. ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు వినూత్నకార్యక్రమాల్లో భాగంగా స్నాక్ బాక్స్‌ను ప్రయాణీకులకు అందించాలని నిర్ణయించినట్లు సంస్థ ఎండి సజ్జనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డికి హెచ్ఎండిఏ లీగల్ నోటీసులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి హెచ్ఎండిఏ లీగల్ నోటీసులు జారీ చేసింది. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ లీజు వ్యవహారంలో అవకతవకలు జరిగాయంటూ రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు బేషరతుగా 48 గంటల్లో మీడియా ముఖంగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్ఎండిఏ లీగల్ నోటీసులు జారీ చేసింది. ఓఆర్ఆర్‌ను టోల్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చారు. హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అంతర్జాతీయ బిడ్లు పిలిచి, వాటిలో ఎక్కువ కోట్ చేసిన ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్‌కు లీజుకు ఇచ్చింది. ఈ వ్యవహారంలో అవకతవకలు ఉన్నాయంటూ రేవంత్ ఆరోపించారు. ఐఆర్‌బి ముందుగా చెల్లించాల్సిన 10 శాతం చెల్లించబోమని చెప్పిందని, రూ.లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్ ఆస్తుల్ని తెలంగాణ అమ్మేసుకుందంటూ నిరాధార ఆరోపణలు చేశారు. ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని హెచ్ఎండిఏ పేర్కొంది. ఓఆర్ఆర్‌పై చేసిన ఆరోపణలకు బేషరతుగా మీడియా ముందు బహిరంగ క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 26:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,212పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3443మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,89,12,189 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,40,007 మంది కోలుకోగా (99.50శాతం) శుక్రవారం 20మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 94కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 5 మందికి పాజిటీవ్‌గా నమోదు అయింది.




సమావేశంలో మాట్లాడుతున్న జయశేఖర్, విగ్రహ శిల్పి పట్టాభి వర్మ తదితరులు

# ఎన్టీఆర్ విగ్రహఏర్పాటుపై ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు

## కోర్టు అనుమతి పొందాకే ఏర్పాటు చేస్తాం

### తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా లకారం ట్యాంక్‌బండ్ వద్ద కోర్టు అనుమతి పొందిన తర్వాతే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా )మాజీ అధ్యక్షులు, ఎన్నారై తాళ్లూరి జయశేఖర్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. తానా అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో ఖమ్మం జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. విగ్రహం ఏర్పాటులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని , దానవీర శూర కర్ణా సినిమాలో ఎన్టీఆర్ రూపాన్ని విగ్రహంగా చేయించామన్నారు. అది శిలాఫలకంపై కూడా స్పష్టంగా లిఃంచామన్నారు. మూడేళ్ల క్రితమే విగ్రహాన్ని పెట్టాలకున్నామని ఈమేరకు మంత్రి పువ్వాడ అజయ్‌తో చర్చించి దాతల సహాయంతో విగ్రహాన్ని పూర్తి చేశామన్నారు. అయినప్పటికీ ఇటీవల కొంతమంది విగ్రహ రూపంపై అభ్యంతరం చెప్పడం వల్ల శ్రీకృష్ణుడి రూపం లేకుండా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈసమావేశంలో విగ్రహ శిల్పి పట్టాభి వర్మ, దొడ్డి రవి, ఉప్పలపాటి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల టిజిటి పోస్టుల దరఖాస్తుకు

# నేడు తుది గడువు

### గడువు పొడిగించాలంటున్న అభ్యర్థులు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లోని ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి నేటి(శనివారం)తో గడువు ముగియనుంది. గత నెల 28 నుంచి దరఖాస్తులను స్వీకరణిస్తున్న సంగతి తెలిసిందే. వివిధ గురుకులాల్లోని వివిధ రకాలైన 9210 పోస్టుల భర్తీ కోసం గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు 9 నోటిఫికేషన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. అందులో అత్యధికంగా 4006 పోస్టులున్న టీజీటీ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. దరఖాస్తు గడువు మే 27(శనివారం)తో ముగియనుంది. అయితే ఎక్కువ పోస్టులు ఉండటంతోపాటు.. ఈ పోస్టులకే ఎక్కువ మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నట్టు ఇటు నిరుద్యోగులు, అటు రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మిగిలిన 8 పోస్టులకు సంబంధించిన దరఖాస్తు గుడువు ముగిసింది. నేటితో టీజీటీ పోస్టులకు దరఖాస్తు గడువు కూడా ముగియనుంది. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున దరఖాస్తు చేసుకోవడానికి మరికొంత సమయం ఇవ్వాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

# రైతుకు అందుబాటులో వానకాలం విత్తనాలు

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సీజనులో రైతులకు సరఫరా చేసే విత్తనాల ధరలను తెలంగాణ రాష్ట్ర విత్తనాల సంస్థ ఖరారు చేసింది. వానాకాలం సీజనుకు గాను 15 రకాల వరి వంగడాలను అందుబాటులోకి తెచ్చింది. 25 కేజీల ప్యాకింగ్‌తో విత్తన బస్తాలను అందించనున్నారు. ఇందులో ఉమ రకం వంగడం గత సీజన్ నుండే రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. కేఎన్ఎం 1638 రకం వంగడం ఈ సీజన్‌లో మార్కెట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇది 125 రోజులోలన దిగుబడి వచ్చే సన్నరకం వరి ప్రయోగాత్మక సాగులో మంచి ఫలితాలు రావడంతో పూర్తిస్థాయి సాగు కోసం రైతులకు సరఫరా చేయనున్నారు. ఇక పప్పు దినుసుల విత్తనాలు 4 కేజీల బస్తాల్లో లభ్యమవుతాయని ప్రకటించింది. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 65 శాతం రాయితీ ఇస్తున్నాయి. వరి, కంది, పప్పు దినుసులు, మొక్కజొన్న, కుసుమ, నువ్వుల విత్తనాలను ఎటువంటి రాయితీ లేకుండానే పూర్తి ధరతో విక్రయించనున్నారు. కాగా వరి, మొక్కజొన్న, పప్పుదినుసులు, నువ్వులు తదతర విత్తనాలను నేరుగా డీలర్ గుర్తింపు ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా మార్కెటింగ్ సొసైటీలు, అగ్రోస్ సంస్థల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచుతోంది.

# దేశ చరిత్రలో తొలిసారి.. రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

**893.08 మిలియన్ టన్నుల వెలికితీత**

**2023-24లో 1,012 మిలియన్ టన్నుల లక్ష్యం**

**106 గనుల వేలం బిడ్‌లకు జూన్ 27 వరకూ గడువు పెంపు**

**హైదరాబాద్, మే 26, ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి జరిగింది. 2022-13 ఆర్థిక సంవత్సరంలో 47 శాతం పెరుగుదలతో 893.08 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. ఇది దేశ చరిత్రలో అత్యధికమని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక గత తొమ్మిదేళ్లలో దేశ మొత్తం బొగ్గు ఉత్పత్తి 45.37 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇక తుది కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 1012 మిలియన్ టన్నులుగా నిర్ధారించింది. నూతన సాంకేతిక పద్ధతులు అవలంబించడం ద్వారా మొత్తం బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెంచడంతో పాటు, కొత్త వాటికి బిడ్లను అహ్వానించనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ప్రక్రియ కొనసాగుతుండగా 2022-23 సంవత్సరంలో 33.224 టన్నుల క్యుములేటివ్ పీక్ రేటెడ్ కెపాసిటీ (పిఆర్‌సి) కలిగిన మొత్తం 23 బొగ్గు గనుల కోసం ఒప్పందాలను కుదుర్చుకుంది.
మరోపక్క 6వ రౌండ్ వాణిజ్య వేలానికి వచ్చిన మంచి స్పందనను పరిగణనలోకి తీసుకుంటే 2023-24 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య మైనింగ్ కోసం 25 బొగ్గు గనులను కేటాయించే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. కాగా బొగున మంత్రిత్వ శాఖ 7వ రౌండ్ వాణిజ్య బొగ్గు వేలం కింద బిడ్‌లను సమర్పించేందుకు చివరి తేదీని జూన్ 27వ తేదీ వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసకుంది. ఈ తాజా రౌండ్ వేలంలో బ్లాక్‌లో ఉంచబడిన 106 బొగ్గు గనుల కోసం బిడ్‌లను సమర్పించడానికి ఈ నే 30వ తేదీగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అధిక సంఖ్యలో బిడ్డర్లు నుండి వచ్చిన అభ్యర్థనల దృష్ట్యా వీటి బిడ్లు దాఖలు చేసేందుకు చివరి తేదీని మరో 28 రోజుల పాటు పొడిగించింది. అయితే ఇప్పుడు 7వ రౌండ్ వేలం కోసం బిడ్ సమర్పణకు చివరి తేదీ ఈ నెల 30వ తేదీతో ముగిస్తుండగా, దీన్ని జూన్ 27వ తేదీ వరకూ పొడిగించినట్లు బొగున మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 540 మిలియన్ టన్నుల వార్షిక (ఎంటిపిఎ) క్యుములేటివ్ పీక్ రేటెడ్ కెపాసిటీతో ఇప్పటి వరకూ 133 గనులను కేటాయించడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో క్యాప్టివ్, వాణిజ్య గనుల నుండి 162 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా చేసుకున్న వెల్లడించింది.

# ఐఐఎఫ్ఏ అత్యున్నత పురస్కారం



గ్రాండ్ ఇంటర్నేషనల్ ఇండియన్‌ఫిల్మ్ అకాడమీ (ఐఐఎఫ్ఏ అవార్డులు)కు రంగం సిద్ధమైంది... ఈ మెగా మూవీ వేడుక 23వ ఎడిషన్ మే 26,27 తేదీల్లో అబుదాబి లోని యాస్ ఐలాండ్‌లోని ఎతిహాద్ ఎరీనాలో గ్రాండ్ లెవల్లో స్టార్ట్ కాబోతోంది. హిందీ సినిమా స్టార్లు అభిషేక్ బచ్చన్, విక్కీ కౌశల్ ఈఏడాది ఈవెంట్‌కు హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు.. అబుదాబిలో తెల్లవారుజామున జరిగిన కర్టెన్ రైజర్ ప్రెస్‌మీట్‌లో,ఐఐఎఫ్ఏ మేనేజ్‌మెంట్‌తో పాటు అడ్వైజరీ బోర్డు సభ్యులు, దిగ్గజ నటుడు, దర్శకుడు కమల్ హాసన్‌కు భారతీయ సినిమాలో ఐఐఎఫ్ఏ అత్యుత్తమ విజయ పురస్కారం అంద జేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసింది.. 2023 ఏడాది తమిళ, భారతీయ సినిమాలస్థాయిని మరింతగా పెంచటంలో కమల్‌హాసన్ చేసిన కృషికి ఈ అవార్డును అందజేస్తున్నారు.. ప్రస్తుతం కమల్‌హాసన్ , శంకర్ గ్రాండ్ లెవల్లో తెరకెక్కి స్తున్న భార తీయుడు-2లో నటిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే అందరిలో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.

# సిద్ధార్థ్ 'టక్కర్' నుంచి సాంగ్ రిలీజ్


చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' సినిమాలో సరికొత్తగా అలరించనున్నారు.. ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ ఏడాది



జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ, భాషల్లో భారీస్థాయిలో విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి ఊపిరే.. అంటూ సాగే మూడవ పాటను విడుదలచేశారు.. ఈచిత్రానికి నివాస్ కె.ప్రసన్న సంగీతం అందిస్తున్నారు.. కథానాయికగా హీరోకి ఉన్న ప్రేమను తెలిపేలా ఎంతో అందంగా ఈపాట ఉంది.. అద్భుతమైన సాహిత్యం ఆకట్టుకుంది.. హీరో, హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది.. రొమాంటిక్ యాక్షన్ రైడ్‌ప్రేక్షకులను ఆకట్టుకుని ఘన విజయం సాదిస్తుందని మేకర్స్ నమ్మకంగా తెలిపారు..

# పర్ఫెక్ట్ స్పై థ్రిల్లర్ 'గ్రే'

అరవింద్ కృష్ణ, ఆలీ రెజా, ప్రతాప్ పోతన్, ఊర్వశీరాయ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గ్రే'... రాజ్ మదిరాజు దర్శకత్వం వహించారు. అద్వితీయ మూవీస్ ప్రై.లి. పతాకంపై ప్రొడక్షన్ నెం1గా కిరణ్ కాళ్లకూరి నిర్మించారు. పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌కు ఎంపికైన ఈ మూవీ మే 26న ప్రేక్షకులముందుకు వచ్చింది. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం మనదేశంలో రెండేళ్ల వ్యవధిలో దాదాపు 12 మంది న్యూక్లియర్‌సైంటిస్టులు కనపడకుండా పోయారని, ఇలా గతంలో కూడ చాలా సార్లు జరిగిం



దన్నారు.. వీటన్నింటికికీ కారణం ఏంటంటే ఫారిన్ ఇంటెలిజెన్స్ ఏజన్సీస్ వారుచాలా జాగ్రత్తగా వలపన్ని చేసిన ఆపరేషన్స్ అందులోనుంచి పుట్టిన ఐడియానే గ్రే మూవీ అన్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత బ్లాక్ అండ్ వైట్‌లో వస్తున్నచిత్రమన్నారు. దానికోసం అన్ని అంశాలను రీసెర్చ్ చేయటం జరిగిందన్నారు. ప్రతి ఆలోచన వెనుక మన ఆలోచనలకు కూడ అందని కొన్ని వింతైన ఎక్స్‌ప్రెషన్స్ ఉంటాయని, అదే ఈ స్పై డ్రామా అన్నారు. ఈచిత్రాన్ని పీవీఆర్ పిక్చర్స్ రిలీజ్ చేయటం హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరో అరవింద్ కృష్ణ, నిర్మాత కిరణ్ కాళ్లకూరి తదితరులు మాట్లాడారు.

# 'ప్రియమైన ప్రియ' ట్రైలర్, ఆడియో

గోల్డెన్ గ్లోరి బ్యానర్‌పై అశోక్‌కుమార్ , లీషా ఎక్లెయిర్స్ హీరోహీరోయిన్లుగా ఎజే సుజిత్ దర్శకత్వం వహించిన చిత్రం ప్రియమైన ప్రియ.. ఎజె సుజిత్, ఎ బాబు నిర్మించిన ఈచిత్రం ట్రైలర్, ఆడియో రిలీజ్ వేడుకను ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వమించారు. ప్రముఖ సంగీత దర్శకుడు దేవా కుమారుడుశ్రీకాంత్ దేవా ఈచిత్రానికి సంగీతం అందించారు.. ఆయనకు ఇది 100వ చిత్రంకావటం విశేషం.. తెలుగుఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బసిరెడ్డి, నిర్మాతల మండలి



అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, నిర్మాత ఎంఆర్ చౌదరి వడ్లపట్ల హాజరయ్యారు.. సిహెచ్ సీతారామ్ యాదవ్ నిర్మాణ నిర్వహణలో రూపొందిన ఈచిత్రాన్ని మన స్క్రీన్ మ్యాక్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా థియేటర్లలో రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు. హీరో అశోక్ మాట్లాడుతూ, ఈచిత్రం ఒక మంచి సైకో థ్రిల్లర్ అన్నారు. ఇందులో తాను హీరోగా నటిస్తున్నానని తెలిపారు.. హీరోయిన్ లీషా మాట్లాడుతూ, ఈచిత్రాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.




# సూపర్‌స్టార్ మాటలతో మరింత ఉత్సాహం

లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్‌తో కలిసి చేసిన మరో ఆసక్తికరమన చిత్రం 'మేమ్ ఫేమస్'.. సుమంత్ ప్రభాస్ దర్శకత్వం వహించటంతోపాటు ప్రధానపాత్రలోనటించారు.. మణి ఏగుర్ల , మౌర్యచౌదరి, సార్య, సిరి రాసి నటించారు.. అనురాగ్‌రెడ్డి, చంద్రు మనోహరన్ నిర్మించారు. శుక్రవారం ఈచిత్రం విడుదలైంది.. నిర్మాత అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ, నా జీవితంలో చాలా మిరాకిల్స్



చూశానని, పరిశ్రమకి చదువుని పట్టుకొని వచ్చానన్నారు. ఈచిత్రంలో అందరూకొత్తవాళ్లు నటించారన్నారు.. అందరూ మీకు గుర్తుండిపోతారన్నారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబుగారి స్ఫూర్తితోమంచి సినిమాను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. మాకు సపోర్ట్‌చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అన్నారు. అందులో అందరూ కుర్రాళ్లుచేశారన్నారు.కార్యక్రమంలో సుమంత్ ప్రభాస్, శరత్‌చంద్ర, ,చంద్రు మనోహర్, సార్య, సిరి రాసి తదితరులు మాట్లాడారు.

# '2018' సక్సెస్ సెలబ్రేషన్స్

మలయాళం మూవీ '2018' కేరళలో మే5న విడుదలైంది.. విడుదలైన పదిరోజుల్లో వసూళ్ల వందకోట్లు దాటేశాయి.. నేటికి వసూళ్లు రూ.140 కోట్లకు చేరింది.. దేశవ్యాప్తంగా వసూళ్ల సంచలనం సృష్టిస్నుత్న 2018 ఇతర భాషల్లో విడుదలైంది.. తెలుగులో ప్రముఖ నిర్మాత బన్నీవాసు విడుదల చేశారు.. 2018లో కేరళను ముంచెత్తిన భీకర వరదల్ని, ఆ వరదల్లో బాధితులు ప్రాణాల కోసం వాళ్లు చేసిన పోరాటాన్ని ఆధారంగా చేసుకుని ఈచిత్రానిన రూపొందించారు.. దర్శకుడు జూడ్ అంథనీ జోసెఫ్ హృద్యమైన కథను తీసుకున్నారు.. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లేతోపాటు హార్ట్‌టచింగ్ సీన్స్, యాక్టర్స్ పెర్ఫామెన్స్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.. టోవినో థామస్ మరోసారిఈసినిమాలో తన పాత్రలో జీవించాడనే ప్రశంసలు వస్తున్నాయి.. ఈచిత్రం తెలుగులో సూపర్‌హిట్స్ కావటం కావటం వల్ల గీతా ఆర్ట్స్‌లో సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంశీ, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.





# ఫ్యాన్స్‌కు తీపి కబురు!



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓమూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తిచేసుకుంది. జూన్ నుంచితదుపరి షెడ్యూల్ షూటిం గ్ స్టార్ట్ అవుతుందని తెలిసిది. పల్నాడు బ్యాక్‌డ్రాప్‌లో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాస్ టచ్‌లో కథ ఉంటుందని తెలిసింది.. ఈ సినిమాకు సంబంధించి టైటిల్‌ను మే 31న రిలీజ్ చేస్తారని ప్రచారం జరుగు తున్న విషయం విదితమే.కాగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా టైటిల్‌ను ఆవిష్కరిస్తారని అంటున్నారు. దీనిపై యూనిట్‌క్లారిటీ ఇచ్చిది.. ఒకపోస్టర్ వేసి మరీ టైటిల్‌ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటించింది.. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ ట్విట్టర్ ద్వారా టైటిల్ రివీల్ గురించి అప్‌డేట్ ఇచ్చారు.. మే 31న డైరెక్టుగా బిగ్‌స్క్రీన్‌పై టైటిల్‌ను రివీల్ చేయబోతున్నట్టు ప్రకటించారు.. ఈ చిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు..బాలీవుడ్ సీనియర్ స్టార్ భామ కాజోల్ కీలకపాత్రలోకన్పించనున్నారని టాక్ విన్పిస్తోంది.. పాన్‌ఇండియా స్థాయిలో సూపర్‌స్టార్ మహేష్ నుంచి రాబోతున్న తొలిచిత్రం ఇదే కావటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# చాలా హ్యాపీగా ఉంది: కీర్తిసురేష్



కీర్తి సురేష్.. తెలుగు చిత్ర పరిశ్రమలోస్టార్ నటిగా మంచి సక్సెస్‌లతో రాణిస్తోంది.. ఇటీవల నానితో కలిసి 'దసరా' చిత్రంలో అలరిం చిన సంగతి తెలిసిందే..ఇపుడతామె పలు ప్రాజెక్టు లతో బిజీగాఉంది.. తాజాగా ఆమె సోదరి రేవతి సురేష్ దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. తన సోదరి దర్శకత్వం వహిస్తున్న థాంక్యూ షార్ట్‌ఫిల్మ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కీర్తి సురేష్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసింది.. ఈ స్వీట్ షార్ట్‌ఫిల్మ్ థాంక్యూ కి నా సోదరి దర్శకురాలిగా ఎట్టకేలకు అరంగేట్రం చేయటం చాలా సంతో షంగా ఉందని పేర్కొంది.. రేవతి నీకు చాలా లవ్ మరియు హగ్స్ పంపుతున్నాను అంటూ.. ఆమె పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోది.. ఈ షార్ట్‌ఫిల్మ్ విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నారు.

# 'నేను స్టూడెంట్ సార్' సెన్సార్ కంప్లీట్



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తాజా చిత్రం నేను స్టూడెంట్ సార్.. ఈ చిత్రానికి రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నాంది సతీష్ వర్మ నిర్మించారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది.. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కంప్లీట్ చేసుకుంది.. సెన్సార్ బోరుడ యూబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఈచిత్రంలో గణేష్‌కు జోడీగా అవంతిక దస్సాని నటించింది.. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

# 'ది కేరళ స్టోరీ' రికార్డుల వర్షం!



చిన్నచిత్రంగా 'ది కేరళ స్టోరీ' థియే టర్లలో విడుదలై సంచనల విజయం నమోదు చేసింది. కంటెంట్ బాగుంటే, ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారని మరోసారి ఈచిత్రం నిరూపిం చింది.. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద సూపం స్ట్రాంగ్‌గా కొనసాగుతోంది.. ఈ చిత్రం తాజాగా మరో రూ. 3.10 కోట్ల వసూళ్లను రాబట్టింది.. దీంతో ఈసినిమా ఇప్పటి వరకు 213.47 కోట్ల వసూళ్లకు చేరుకుంది.. ఫిమేల్ లీడ్‌తో ఈ తరహా సినిమా వసూళ్లు రాబట్టటం పట్ల యూనిట్ సంతోషం వ్యక్తంచేసింది.. ఈ తరహా చిత్రం 200 కోట్ల క్లబ్‌లోకి చేరటం ఇదే తొలిసారి.. లాంగ్‌రన్‌లో ఈచిత్రం మరింత వసూళ్లను రాబట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.. సుదిప్తో సేన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రంలో ప్రముఖ హీరో యిన్ ఆదాశర్మ, సిద్ధి ఇర్నానీ కీలకపాత్రల్లో నటించారు.

# సోషల్ మీడియాలో కల్లోలం!

'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ ఇండస్ట్రీలో సొంతగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆరాటపడుతుందనే సంగతి తెలిసిందే.. నటిగా తనను తాను ప్రూవ్ చేసుకునే క్యారెక్టర్లను మాత్రమే ఎంచుకుంటూ కెరీర్‌లో దూసుకెళ్తోంది.. సినిమాలో ఒకింత మామూలుగా కన్పించే ఈ అందాల భామ సోషల్ మీడియాలో మాత్రం మరోస్థాయిలో కల్లోలం సృష్టిస్తూనే ఉంటోంది.. ఫ్యాన్స్‌కు దగ్గరయ్యేలా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది.. తన ఫొటోలను షేర్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లోనే జాన్వీకి 21.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు.. అందుకే వారిని మెప్పించేలా ఎపుడూ కొత్తకొత్త ఫొటోలు షేర్ చేస్తూనే ఉంది. తాజాగా సాగర కన్య మాదిరి మెరిసిన అందంతోమరో బోల్డ్ ఫొటోతోకనువిందు చేసింది.. కెరీర్ పరంగా చూస్తే జాన్వీ త్వరలో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. ఎన్టీఆర్ సరసన ఆయన 30వ చిత్రం 'దేవర'లో నటిస్తోంది.. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.


# మానసిక చికిత్సకు తోడ్పడే ముగ్గు



ఆమె ఓ డిజైనర్.. కెరియర్‌లో దూసుకెలుతున్నారు. అలాంటిది ఓ ప్రమాదం వల్ల మెదడుకీ చేతికీ అనుసందానం తప్పింది. చేస్తున్న పనేంటో.. తన స్నేహితులెవరో మర్చి పోయారు. అలాంటి ఆమె జీవితాన్ని ముగ్గు తిరిగి గాడిలో పెట్టింది. ఆ స్ఫూర్తితో దాన్ని మరెందరికో పనికొచ్చేలా చేస్తున్నారావిడ. అదెలాగో తెలుసుకోవాలంటే భార్గవిమణిని కలుసుకోవాలి.


భార్గవి.. ఇంటీరియర్ డిజైనింగ్ చదివారు. సింగపూర్, దుబాయ్‌ల్లోడిజైన్ సంస్థలు నెలకొల్పారు. దేశానికి తిరిగొచ్చి 2011లో చెన్నైలో 'ఎడ్జ్ డిజైన్ హౌజ్ (తర్వాత భార్గవి మణి అండ్ కన్సల్టెన్సీగా మార్చారు) ప్రారంభించారు. కమ్యూనికేషన్ డిజైన్, ఫొటోగ్రఫీ, యానిమేషన్.. ఇలా వివిధ అంశాల్లో సేవలందిస్తుందీ సంస్థ. కెరియర్ పరంగా రాణిస్తూ గుర్తింపూ సంపాదించరుకున్నారు. 2018లో ప్రమాదంలో పదేళ్ల జ్ఞాపకాలు మర్చిపోయారామె. చుట్టూ ఉన్నవాళ్లు, కెరియర్.. అన్నీ మర్చిపోయారు. మెదడుకీ, చేతికి అనుసంధానం తప్పి.. చేత్తో తినడం, నీళ్ల గ్లాసు పట్టుకోవడమూ కష్టమయ్యేది. తన జీవితమేంటో తనకే తెలియని స్థితిలో పడిపోయారామె.

అప్పుడు వాళ్లమ్మ సలహా ఆమె జీవితాన్ని నిలబెట్టింది. 'మాది చెన్నై. చిన్నప్పుడు రోజూ తెల్లవారుజామున లేచి కోలమ్ (ముగ్గు) వేసేదాన్ని. అదో సరదా జ్ఞాపకం. తరువాత చదువు, కెరియర్‌లో పడి మానేశా. అమ్మ 'కోలమ్ ప్రయత్నించి చూడు కనీసం ఓ వ్యాపకంగా అయినా పనికొస్తుందన్న సలహానిచ్చింది. మార్కెట్‌లో చాలా వెదికా ఏవైనా పుస్తకాలు కనిపిస్తాయేమోనని. అవేవీ నేర్చుకోవడానికీ, ప్రయత్నించడానికీ వీలుగా అనిపించలేదు. దీంతో అమ్మ సాయంతో మొదలుపెట్టా. ఒక్క గీత గీయడానికే రోజులు పట్టింది. అయినా పట్టు వదలకుండా ప్రయత్నించా. వారం రోజుల్లోనే చేతికి, కంటికీ సమన్వయం ప్రారంభమైంది. ఆ ఉత్సాహంతో రోజూ కొన్ని గంటలు ముగ్గు వేయడానికే కేటాయించేదాన్ని. ఇంటి ముందూ రోజుకో రకం వేయడం ప్రారంభించా. బాగున్న రోజు పాల అబ్బాయి నుంచి ఇంటి ముందు వాళ్లవరకు అందరూ వచ్చి చెప్పేవారు. క్రమంగా జ్ఞాపకాలూ తిరిగిరావడం ప్రారంభించాయి. ఒక్కొక్కరూ గుర్తుకు రావడం మొదలైంది. నాకెంతో ఇష్టమైన కెమెరానీ, నా కెరియర్‌నీ మర్చిపోయా కొన్ని రోజులపాటు ఎవరినీ గుర్తించలేక గదికే పరిమితమయ్యా. తర్వాత అవన్నీ గుర్తొచ్చినప్పుడు అనందాన్ని మాటల్లో చెప్పలేను అంటారామె. కోలమ్ (ముగ్గు) మానసిక చికిత్సకీ తోడ్పడుతోంది అని గుర్తించాక దాన్ని అందరికీ చేరువచేయాలనుకున్నారామె.



ఇన్‌స్టా, యూట్యూబ్ మాత్రమే కాదు. 'కోలమ్ పోడు' పేరుతో వెబ్‌సైట్‌నీ ప్రారంభించారు. ఇన్‌స్టాగ్రామ్‌ని దాదాపు లక్షన్నర మంది అనుసరిస్తున్నారు. చుక్కల నుంచి మొత్తం గీయడం వరకూ నేర్చుకునేలా వాటిని తీర్చిదిద్దారు. 'ముగ్గు ఫోకస్‌ను పెంచుతుంది. సృజనాత్మకతతోపాటు సమస్యా పరిష్కార నైపుణ్యాలనూ మెరుగుపరుస్తుంది. నలుగురినీ ఒక చోటికి చేర్చగలదు అనే ఆవిడ తన ఆనెళ్ల ద్వారా వేలమంది పిల్లలు, పెద్దవాళ్లకు సాయపడుతున్నారు కూడా. సంప్రదాయ కళను సులువుగా నేర్చుకోగలుగుతున్నాం. మీ స్ఫూర్తి మేమూ ప్రయత్నిస్తున్నాం, పిల్లలకీ నేర్పిస్తున్నాం. ఏకాగ్రత పెరిగింది, మీ స్ఫూర్తిత మేమూ ప్రయత్నిస్తున్నాం. పిల్లలకీ నేర్పిస్తున్నాం. ఏకాగ్రత పెరిగింది. అంటూ కామెంట్లూ పెడుతుంటారు. ఇంటి ముందు సాధారణంగా వేసే ముగ్గు. వేలమందికి మానసికంగా సాయపడటం గొప్ప విషయమే కదూ!

# పుచ్చకాయతో మోముకి మెరుపు



మోముకి మెరుపు తెచ్చే పుచ్చకాయ కాలాన్ని బట్టి చర్మ సంరక్షణ అవసరం. ముఖ్యంగా వేసవిలో ఎండ, తేమతో కూడిన వాతావరణం నుంచి మేనుని మెరిపించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకోసం పుచ్చకాయ చక్కగా ఉపయోగపడుతుంది. దీన్నెలా వినియోగించాలంటే..

**ఫేషియల్ మిస్ట్:** పుచ్చకాయలో అధికశాతం నీరు ఉంటుంది. ఇది చర్మాన్ని సహజంగా తేమగా ఉంచుతుంది. పుచ్చకాయ ముక్కల్ని చేత్తో నలిపి రసాన్ని వడకట్టాలి. దీనికి కాస్త నిమ్మరసం చేర్చి ముఖానికి స్ప్రే చేస్తే సరి. చల్లదనంతో పాటూ మోము తాజాగానూ మెరిసిపోతుంది.

షుగర్ స్క్రబ్: ఈ పండులో విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లూ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మన్ని మృదువుగా మారుస్తాయి. పుచ్చకాయ రసానికి కొద్దిగా పంచదార, కొబ్బరినూనె కలిపి ఒంటికి రాసుకుని వలయాకారంలో రుద్దాలి. ఇలా ఓ ఇరవై నిమిషాలు చేశాక కడిగేసుకుంటే సరి చర్మం కాంతులీనుతుంది.

**ఫేస్ మాస్క్:** జర్నల్ ఆఫ్ మెడిసినల్ ఫుడ్ అధ్యయనం ప్రకారం. పుచ్చకాయకు యూవీ కిరణాల వల్ల చర్మం దెబ్బతినకుండా కాపాడే శక్తి ఉంది. ఇది వాపునీ తగ్గించగలదట. ఇందులో ఉండే లైకోపీన్ ముఖాన్ని వన్నెలీనేలా చేస్తుంది. దీనికోసం పుచ్చకాయ ముక్కని నలిపి దానిలో కొద్దిగా పెరుగు, కొంచెం తేనె కలిపి ముఖానికి పూత వేసి కడిగితే పై ఫలితం మీ సొంతమవుతుంది.

**తలకు పూత:** ఈ వేసవి వేడికి ముఖమే కాదు జుట్టూ నిర్జీవంగా మారి, చిట్లుతుంది. ఈ ఇబ్బందులు తగ్గాలంటే పుచ్చకాయ రసానికి కాస్త కొబ్బరినూనె, నిమ్మరసం కలిపి తలకు పట్టిస్తే సరి. ఇలా ఓ అరగంట ఉంచి తర్వాత తలస్నానం చేస్తే కేశాలకు కావలసిన పోషణ అంది నిగనిగలాడతాయి. ❑

# వేసవిలో సంప్రదాయ చేనేత







వేసవి మొత్తం కాటన్ డ్రెస్సులతోనే కలర్‌ఫుల్‌గా కనిపించడం ఎలాగా అని ఆలోచించేవారికి అచ్చతెలుగు అమ్మాయిలా లంగావొణీలో కనిపించాలనుకున్నా, లెహంగాలో గ్రాండ్ లుక్‌తో మెరిసిపోవాలన్నా, చుడీదార్‌తో ఆధునికం అనిపించాలన్నా, చీర అంచుతోనే అందాన్ని చుట్టేయాలన్నా మన చేనేతలు ఎప్పుడూ అగ్రభాగాన ఉంటాయి. పట్టుకున్న ప్రాముఖ్యత కాటన్స్‌కు లేదు అనుకునేవారికి సరైన ఎంపిక అవుతున్నాయి. వాటిలో ఖాదీ, మంగళగిరి, ఇక్కత్, నారాయణపేట్, గద్వాల్, వెంకటరిగి వంటి కాటన్ హంగులు తీరైన నిండుదనాన్ని తీసుకువస్తున్నాయి. ఈ వేసవిని ఇంపైన కళగా మార్చేద్దాం.





## చెలి చిట్కా

గ్రే వీల తయారీకి ఇంట్లో ఉల్లి పాయలు లేకపోతే క్యాబేజీ తురుమును ప్రత్యామ్నాయంగా వాడి చూడండి. కూరలు అదే రుచితో నోరూరించడం ఖాయం.

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు-2





డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

రకాలు:

1, బాక్టీరియల్ జింజినోస్టోమటైటిస్ : స్ట్రెప్టోకాకస్ బార్టీరియా వల్ల నోటి అపరిశుభ్రత వల్ల నోటి లోపం, చిగుళ్లపై పొక్కులు పుండ్లు ఏర్పడడం.

వైరల్ జింజినోస్టోమటైటిస్ : (కోల్డ్‌సోర్స్): హెర్పిస్ సింప్లెక్స్, కాక్సకి వైరస్ వల్ల నీటి పొక్కులు, బొబ్బలు, నోటి లోపల, నోరు వెలుపల జ్వరం, గొంతునొప్పి, ఆకలిలేకపోవడంతో వస్తుంది.

థ్రష్: నాలుక, పెదవులు లోపల, బుగ్గల లోపల తెల్లటిపూత ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుంది.

ఆప్థాస్ స్టోమటైటిస్ (కాంకర్ సోర్స్): 20% మందిలో 10-10 సంవత్సరాల ఒక దాని తర్వాత ఒకటి నోటి లోపల వస్తాయి.

హ్యాండ్ ఫుట్ డిసీజ్: నోటి ముందు భాగంలో నోటితో పాటు అరికళ్ళు, అరిచేతుల్లో వస్తుంది.

హెర్పింజినా: వేసవికాలంలో, నోటివెనుక గొంతులో పొక్కులతోపాటు జ్వరం, గొంతునొప్పి 5 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది.

ట్రమాటిక్ స్టోమటైటిస్: గాయాలు, గాట్లు, కోతలు, పగుళ్ళ వల్ల నోటి సమస్యలు వస్తాయి.

రిస్క్ : మెంటల్ రిటార్డేషన్, సెరిబ్రల్ పాల్సీ, ఆటో ఇమ్యూన్ వ్యాధులున్నవారిలో, ఇమ్యూనిటీ ఉన్నవారిలో, ఎయిడ్స్ ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** క్రానిక్ అల్సరేషన్, ... అల్సర్, సెకండరీ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, కార్సినోమా వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి లక్షణాలు :** నోటి ముందు భాగంలో ఎక్కువగా వస్తుంది. నోటిలో మండుతున్నట్లు, ఏదో గ్రుచ్చుకున్నట్లు ఏర్పడకముందు ఉంటుంది. పొక్కులు, పుండ్లు వచ్చిన తర్వాత జ్వరం అలసట, చిగుళ్ళవాపు, లాలాజలం ఎక్కువగా ఊరడం, మ్రింగడంలో ఇబ్బంది. పుండ్లతో పాటు కొద్దిగా రక్త స్రావం, నొప్పి, నోరు దుర్వాసన లింఫ్ గ్రంథులు వాపు, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కల్గుతాయి.

**జాగ్రత్తలు-చికిత్స :** చిన్నవిగా ఉండే మందులు అవసరం లేదు. పొక్కులు 3 వారాలుపైన తరుచుగా ఉండే డాక్టర్ని సంప్రదించాలి. ఉప్పునీరు, బేకింగ్ సోడాతో పుక్కిలించి నోటి శుభ్రత పాటించాలి. మృదువైన బ్రిస్టల్ టూత్ బ్రష్‌తో మృదువుగా తోముకోవాలి. తినకముందు, తిన్న తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తర్వాత నోరు శుభ్రంగా కడగాలి. సమతుల్య ఆహారం తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం, పండ్లు, కూరగాయలు, (జామ, బొప్పాయి, ద్రాక్ష, క్యారెట్, క్యాపికం) తీసుకోవాలి. వేడి చేయకుండా కొబ్బరి నీళ్ల పెరుగు, 2-3 క్లాసుల మజ్జిగ, పండ్ల రసాలు, సూప్‌లు, గంజి తీసుకోవచ్చు. అవసరాన్ని బట్టి బి కాంప్లెక్స్, జింక్, మల్టీవిటమిన్, ఆంటి బయాటిక్స్, కార్టికోస్టిరాయిడ్స్, ఆస్ట్రింజెట్స్, జెల్స్, వకాత్ వాష్ వాడాల్సి ఉంటుంది. పడని పదార్థాలకి దూరంగా ఉండాలి. సోడా, కారం, జంక్‌ఫుడ్ పుల్లవి తినరాదు. నొప్పి ఉన్న పొక్కులు, పుండ్లపై నెయ్యి, తేనె, లవంగ నూనె, తలసిరసం, వెన్న ఆలోవెరా, గ్లిసరిన్ అప్లై చేయవచ్చు. దంత వైద్యుడి దగ్గర చెకప్‌కి వెళ్ళి దంత సమస్యల్ని సరి చేసుకోవాలి.

**హోమియో చికిత్స :** ఆంటిమ్ క్రూడమ్-కారం, పులుపు తినలేరు. నాలుక మీద తెల్లనిపూత, పొక్కులుంటాయి.

సల్ఫర్: క్రానిక్‌గా, తరుచుగా వచ్చేవారికి నాలుక అంచులు ఎర్రగా పొక్కులుంటాయి.

మర్క్యొసాల్: నోటి పుండ్ల వల్ల నోరు దుర్వాసన, పసుపురంగుపూత ఇవేగాక అల్యుమినీ,నైట్రిస్ ఆసిడ్, ఆసిడ్ సల్ఫ్ వాడవచ్చు. ❑

# సకలగుణాభిరాముడు



సృష్టికి స్థితికారకుడు శ్రీ మహావిష్ణువు లోకాకళ్యాణం కోసం ఎత్తిన దశావతారాలలో ఏడవది శ్రీరామావతారం. భారతీయులకు ఆరాధ్యదైవం, ఆదర్శ ప్రాయం శ్రీరాముడే! భగవంతుడు ఎత్తిన మానవతారాల్లో రామావతారం పరిపూర్ణమైన అవతారమని రామాయణం చెబుతోంది. ఈ భూమి మీద పుట్టిన మనవుడేలా ప్రవర్తించాలి? ధర్మం తప్పకుండా ఎలా నడుచుకోవాలి? ఇచ్చిన మాటను తప్పకుండా ఎలా నిలుపుకోవాలి? ఇలా ప్రతి సన్నివేశంలో ఎలా ప్రవర్తించాలో కూడా చేసి చూపించాడు శ్రీరామచంద్రుడు. ఆయన ఆచరణే ఇప్పటికీ అందరికీ ఆదర్శప్రాయం. మూర్తీభవించిన ధర్మమే శ్రీరాముడు.



అప్పటినుంచి ఇప్పటిదాకా అన్ని యుగాల తర్వాత కూడా రామరాజ్యమే మనందరి స్వప్నం. మనసుని రంజింపజేసేది రమ్యమైన రామనామం. ఒక్కసారి 'రామా' అని పలికితే వెయ్యి సార్లు పలికిన ఫలితం వస్తుందనీ సాక్షాత్తు పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడని, ఆయన గుండెల్లో సీతారాములు కొలువై ఉంటారని చెబుతారు. శ్రీరాముని జీవితం ధర్మపరిపాలన, తన రాజ్యంలోని ప్రజలపట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు, పితృవాక్య పరిపాలన కోసం జీవితాన్నిపణంగా పెట్టిన ఆయన ధర్మనిరతి, తమ్ముడికోసం రాజ్యాన్ని అలవోకగా వదిలిపెట్టిన రాముడి త్యాగనిరతి, ఇలా జీవితంలో ఏ సందర్భంలోనైనా,ఏ సన్నివేశంలోనైనా రామయణమే మనకు మార్గదర్శకం. అందుకే సకల సద్గుణ స్వరూపుడు శ్రీరాముడు మనకు ఆదర్శప్రాయుడయ్యాడు. ఆదర్శ పుత్రుడిగా,ఆదర్శ సోదరుడిగా, ఆదర్శ భర్తగా, ఆదర్శ రాజుగా, భక్తజన రక్షకునిగా వెలగొందిన శ్రీరామచంద్రుడు సర్వభక్తజన హృదయాలలో చెరగని ఇలవేల్పు అయ్యాడు.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# ఖర్చు గురించి చర్చించారా ?



పెళ్లికి ముందే అబ్బాయితో ఇష్టాయిష్టాలు, అభిరుచులు వగైరా పంచుకుంటున్నారు. తెలుసుకుంటున్నారు అమ్మాయిలు. ఆర్థిక విషయాలు, భవిష్యత్తు ప్లాన్ చేసేసుకుంటున్నారు. మరి పెళ్లి ఖర్చు సంగతో? వివాహ సమయంలో విభేదాలకు దారితీసే ముఖ్య అంశాల్లో ఇదీ ఒకటి. అందుకే గురించి ముందే చర్చించమంటున్నారు నిపుణులు.

- పెళ్లంటే మామూలు ఖర్చా? మధ్యతరగతి కుటుంబాలకు అది ఇప్పటికీ భారమే. మీ ఇంటి, అమ్మానాన్నల ఆర్థిక పరిస్థితి ఎలాగే తెలిసే ఉంటుంది. కాబట్టి, దాన్ని దృష్టిలో ఉంచుకుని పెళ్లి ఖర్చును పంచుకునే విషయంపై అవతలి వారితో మాట్లాడండి. ఎవరు వేటిని చేసుకుంటారన్నది తెలిస్తే ప్రణాళిక వేసుకోవడం సులువవుతుంది.
- మన సంప్రదాయంలో పెట్టుపోతలకు ప్రాధాన్య మెక్కువ. ఏదైనా సంఖ్య తెలుసుకొని ఊరుకోవద్దు. మీ బడ్జెట్ అంచనా వేసుకొని, దానిలోనే తీసుకోగలమని ముందే చెప్పండి. ఏమేమి ఇవ్వాలనుకుంటున్నారో ముందుగానే తెలియజేసినా అనవసర విభేధాలకు చోటుండదు.
- జీవితంలో ఒక్కసారి జరిగే వేడుక ఘనంగా అన్న ఆలోచనే చాలా మంచిది. దీనికి తోడు నయా దోరణులను అనుసరించాలన్న కోరిక. మరి ఖర్చు? తడిసి మోపెడవుతుంది. అలాగని అశల్ని వదులుకోనవసరం లేదు. మరీ దగ్గరివారితో హాల్దీ, కెమెరాతోనే ఫొటోషూట్‌లు.. ఇలా బోలెడు ప్లాన్ చేసుకోవచ్చు. ప్రాధమ్యాలు గుర్తించాలి. అవతలి వారినీ సర్ అనిపించాలంతే.
- అన్నింటిలోనూ సగం సగం అంటే కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది. నీకు సగం నాకుసగం, అలా అనుకోకుండా వేడుకలను పంచుకోండి. పెళ్లి ఒకరు చేస్తే ఇంకొకరు రిసెప్షన్.. ఇలా ఏమనుకుంటారో అని ఆలోచించొద్దు. వివాహమంటే ఇద్దరు మనుషులే కాదు.. రెండు కుటుంబాల కలయిక కూడ. ఒకరినొకరు అర్థం చేసుకుంటేనే ఇరు కుటుంబాల మధ్య అనుబంధం పెనవేసుకునేది. గొడవలు, భవిష్యత్ ఇబ్బందులకు తావివ్వొద్దంటే చర్చించడం మర్చిపోకండి మరి. ❑

# శాకాహారులకు ప్రొటీన్లు ఎలా!



శారీరక ఎదుగుదలకూ, జీవక్రియల చురుకుదనానికీ ఎముక వృద్ధికీ, కండరాల ఆరోగ్యానికీ .. ప్రొటీన్లు ఎంతో అవసరం. మాంసాహారులకు ఇవి పుష్కలంగా అందుతాయి. మరి శాకాహారుల మాటేంటి అంటారా? మీ కోసమే ఈ ప్రత్యామ్నాయ ఆహారాలు.

- సోయాబీన్స్ నుంచి ఒక రోజుకు అవసరం అయిన మాంసకృతుల్లో 72 శాతం పొందవచ్చు. ఇందుకోసం మనం ఆహారంలో 30 గ్రాముల సోయాబీన్స్‌ని చేర్చుకోవాలి. ఆ తర్వాత పొట్టుతియకుండా వేసే పెసరట్ల నుంచి కూడా అత్యధికంగా ఆ పోషకాలను అందుకోవచ్చు. ఇవి లేనప్పుడు బీన్స్‌ని కూరల్లో వాడుకోవచ్చు.
- నువ్వులూ, అవిసెగింజలూ, గుమ్మడి గింజల్లో ఏదో ఒక రకాన్ని పెద్ద చెంచా చొప్పున ఆహారంలో చేర్చుకున్నా రోజువారీ అవసరాల్లో 30 శాతం మాంసకృత్తుల అవసరం తీరిపోతుంది.
- పిస్తా, జీడిపప్పుతో పోలిస్తే బాదం నుంచి మాంసకృత్తులు అధికంగా అందుతాయి. ఇందుకోసం మరీ ఎక్కువ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఓ ఇరవై గ్రాములు తింటే చాలు.
- దంపుడు బియ్యంతో పోలిస్తే మొక్కజొన్నలో మాంసకృత్తులు అధికం. సగం పొత్తు తిన్నా రోజవారీ అవసరాల్లో 18 శాతం అందుతాయి.
- గుడ్డతో సమానంగా పీనట్‌బటర్ నుంచి ఒక రోజుకు అవసరం అయినా ప్రొటీన్లులో సగం అందుతాయి. అయితే రోజూ కాకుండా అప్పుడప్పుడు తీసుకోవడం మంచిది. పాలతో పోలిస్తే పెరుగు నుంచి అంటే మాంసకృత్తులు అధికం. ❑

# సన్‌రైజర్స్‌పై అభిమానం చాటుకున్న వార్నర్




**న్యూఢిల్లీ:** జట్టునుంచి తనను తొలగించినా, కెప్టెన్సీనుంచి తనను తప్పించినా జట్టు ఫ్రాంచైజీపై ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ తన మమకారాన్ని వీడలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ అంటే ముందుగా గుర్తొచ్చేది కూడా ఆతడిపేరే. హైదరాబాద్ తనకు రెండో ఇల్లు అని వార్నర్ గర్వంగా చెపుతుండేవాడు. గత సీజన్‌లో ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ ఆతడిచేత వాటర్ బాటిళ్లు కూడా మోయించిందని విమర్శలు వచ్చాయి. ఫ్యాన్స్ జీర్ణించుకోలేక పోయారు. తర్వాత సన్‌రైజర్స్‌లో మళ్లీ వార్నర్ కనిపించలేదు. ఇక గత సీజన్‌నుంచి ఢిల్లీకేపిటల్స్ తరపున ఆడుతున్న వార్నర్‌కు తెలుగురాష్ట్రాల్లో భారీ సంఖ్యలోఫ్యాన్స్ ఉంది. వార్నర్‌కు కూడా తెలుగోళ్లంటే విపరీతమైన అభిమానం. తనను తొలగించిన సన్‌రైజర్స్‌పై ఇప్పటివరకూ ఒక్కమాటకూడా మాట్లాడలేదు. ఇటీవలే ఒక షోలో మాట్లాడుతూ సన్‌రైజర్స్‌కు ఆడిన వేళ తాను ఎంతో ఎంజాయ్ చేసానన్నాడు. 2016లో టోర్నీ గెలవాలంటే మరో నాలుగు మ్యాచ్‌లు గెలవాల్సి ఉంది. గెలుపుబాధ్యతను బౌలర్లకు అప్పగించానని, బౌలింగ్‌కు వచ్చినపుడు ఇదే చివరిది అనుకోవాలని చెప్పానని, అలాగే మేం గెలిచామన్నారు. టోర్నీ గెలవడానికి కారణం మా బౌలర్లేనని చెప్పాడు. 2016లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడిన సన్‌రైజర్స్ టోర్నీ విజేతగా నిలిచింది. ఆసీజన్‌లో బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసారు. డేవిడ్ వార్నర్, శిఖర్‌ధావన్ బ్యాట్‌తోసత్తాచూపించారు. 2016లో తొమ్మిది అర్ధశతకాలు చేసిన వర్నార్ 848 పరుగులుచేయగా ధావన్ 501 పరుగులుచేసాడు. అందుకే తనకు సన్‌రైజర్స్ అంటే అభిమానం అంటూ చెప్పుకొచ్చాడు.



# భారత్‌లో ఆఫ్ఘాన్ సిరీస్‌కు సీనియర్లు దూరం!

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన వెంటనే భారత జట్టు సొంతగడ్డపై ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే తీరికలేని షెడ్యూలు కారణంగా ఈ సిరీస్ నిర్వహణపై సందేహాలున్నాయి. కానీ బిసిసిఐ మాత్రం సిరీస్ నిర్వహిస్తామని చెపుతోంది. ద్వితీయ శ్రేణి జట్టుతో ఈ సిరీస్ ముగించాలనిచూస్తోంది. దీనితో డబ్ల్యుటిసి ఆడిన జట్టంతా కూడా ఆఫ్ఘన్ వన్డేసిరీస్‌కు దూరంగా ఉండే ఛాన్స్ ఉంది. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు మాజీ కెప్టెన్ కోహ్లీ ఓపెనర్‌వుభ్‌మన్‌గిలత్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి విశ్రాంతి కల్పిస్తారు. హార్థిక్ పాండ్యా సారథ్యంలో యువ ఆటగాళ్లతో జట్టు ఎంపికచేస్తారని వినికిడి. ఇప్పటికే సెలక్టర్లు జట్టు ఎంపికపై ఫోకస్‌పెట్టారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన ఆటగాళ్లకు ఛాన్స్ఇస్తారని అంచనా. రాజస్థాన్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌తోపాటు రుతురాజ్ గైక్వాడ్, ఆకాశ్‌మధ్వాల్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్, జితేశ్‌శర్మ వంటి యువకులతో జట్టును ఎంపికచేస్తారని అంచనా. సిరీస్ షెడ్యూలు బిసిసిఐ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఐపిఎల్‌ముగిసాకే క్లారిటీ రానున్నదని అంచనా. ఈ సిరీస్ జూన్‌మధ్యస్తంలో జరుగుతుంది. సిరీస్ ముగిసిన తర్వాత భారత జట్టు వెస్టిండీస్ పర్యటనకువెళుతుంది. అక్కడ రెండు టెస్ట్‌లు, మూడు వన్డేలు, ఐదు టి20లు ఆడుతుంది. ఆఫ్ఘన్ సిరీస్‌కోసం అంచనా జట్టు ఈవిధంగా ఉంటుందని తెలుస్తోంది. రుతురాజ్‌గైక్వాడ్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్‌యాదవ్, రాహుల్‌త్రిపాఠి, తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, జితేశ్‌శర్మ, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్‌యాదవ్, ఆకాశ్‌మధ్వాల్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, మోహిసిన్‌ఖాన్, విజయ్‌శంకర్‌లు ఉండవచ్చుని ఫ్యాన్స్ అంచనాలు జోరందుకున్నాయి.

# ఫైనల్‌మ్యాచ్ టికెట్లకోసం క్యూల్లో తొక్కిసలాట!


## జిసిఎ, బిసిసిఐలపై ఆరోపణల వెల్లువ



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ క్వాలిఫయర్2 ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల జారీలో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర విమర్శలపాలయింది. టికెట్ల కోసం ఫ్యాన్స్ వెల్లువెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్నవారు ఫిజికల్ టికెట్లకోసం భారీ క్యూకట్టారు. టికెట్లకోసం గంటలకొద్దీ లైన్లలో నిరీక్షణ తప్పడంలేదు. లక్షమంది సీటింగ్ కెపాసిటీ ఉన్న స్టేడియంలో ఐపిఎల్ క్వాలిఫయర్2తోపాటు ఫైనల్‌మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను ఆన్‌లైన్ వేదికగా అమ్మేసారు. పేటిఎం ఇన్‌సైడర్ యాప్‌ద్వారా టికెట్లన్నీ అమ్ముడుపోగా ఫిజికల్ టికెట్లకోసం ఫ్యాన్స్ పోటెత్తారు. రెండుమ్యాచ్‌లకు సంబంధించిన అభిమానులు రావడంతో పరిస్థితిచేయిదాటిపోయింది. అభిమానులు కంట్రోల్‌చేసే క్రమంలో జిసిసి పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. 45 డిగ్రీల ఎండలో జనాలు టికెట్లకోసం బారులు తీరారని, మ్యాచ్‌కోసం అభిమానులు తమజీవితాలు పణంగా పెడుతున్నారని నెటిజన్లు పోస్టులు పెట్టారు. బిసిసిఐతోపాటు జిసిసి అధికారుల తీరుపై ఫ్యాన్స్ అగ్రహంతోఉన్నారు. కనీస ఏర్పాట్లుకూడా చేయలేదని మండిపడుతున్నారు. అయినా ఆన్‌లైన్ వేదికగా టికెట్లు అమ్మినతర్వాత ఫిజికల్ టికెట్లు ఎందుకని నిలదీస్తున్నారు. ఇంత టెక్నాలజీ అందుబాటులో ఉన్నా బిసిసిఐ ఇంకా పాతపద్ధతిని కొనసాగించడం ఎంతవరకూ సమంజసమని నిలదీస్తున్నారు. చాలా టికెట్లను బ్లాక్‌లో అమ్మారని జిసిఎపై తీవ్ర ఆరోపణలువస్తున్నాయి. ఇపుడే ఇలా ఉంటే వన్డేప్రపంచకప్‌లోభాగంగా భారత్‌పాక్ జట్లమధ్య జరిగే మ్యాచ్ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# గుడ్‌మార్నింగ్ లండన్..

## ఇన్‌స్టాలో కోహ్లీ పోస్ట్



**లండన్:** రెండునెలలపాటు ఐపిఎల్‌తోపూర్తి బిజీగా గడిపిన ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీప్రస్తుతం లండన్‌లో ఉన్నాడు. వచ్చేనెలలో ఆస్ట్రేలియాలో జరగనున్న వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడేందుకు టీమిండియా బ్యాచ్లుగా ఇంగ్లండ్‌కు చేరుతోంది. ఇప్పటికే పుజారా అక్కడికి వెళ్లిప్రాక్టీస్‌ప్రారంభించగా డబ్ల్యుటిసి టెస్టులో ఆడే మిగిలిన టీమిండియా ఆటగాళ్లు బ్యాచ్‌లుగా విడిపోయి ఇంగ్లండ్‌కువెళ్లారు. లండన్ ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ ఆడటం ఇది వరుసగా రెండోసారి. గత ఏడాది న్యూజిలాండ్‌తోజరిగిన డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఓటమి పాలయింది. ఈసారి మాత్రం ఎలాగైనా ఆసీస్‌ను ఓడించి డబ్ల్యుటిసి ఛాంపియన్‌గా అవతరించాలనిచూస్తోంది. లండన్‌చేరినట్లుగా సూచనచేస్తూ కోహ్లీ సెల్ఫీతీసి ఇన్‌స్టా స్టోరీలో షేర్‌చేసాడు. లండన్‌మార్నింగ్స్ అంటూ క్యాప్షన్ జతచేసాడు. లండన్‌లో వాతావరణం ఎంతో బాగుంది. తొలిరోజు ఆహ్లాదకరంగామొదలైంది అంటూ టెలిపాడు. కోహ్లీని ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న వారి సంఖ్య 2.5 కోట్లకు చేరింది. ఐపిఎల్‌సీజన్‌లో కోహ్లీ తన సూపర్‌ఫామ్ కొనసాగించాడు. 14 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 639 పరుగులుచేసాడు. వీటిలో రెండు వరుస సెంచరీలుచేస్తే ఆరు అర్ధసెంచరీలున్నాయి. ఇదే ఫామ్‌ను డబ్ల్యుటిసి ఫైనల్‌లోచూపించేందుకు పట్టుదలతో ఉన్నాడు.

# ప్రపంచ టెస్టుఛాంపియన్ విజేత ప్రైజ్‌మనీ ఎంతంటే...

**దుబాయి:** ఐసిసిసి ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ విజేతకి రూ.13.23 కోట్లు నగదు బహుమతి లభిస్తుందని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసిసి శుక్రవారం అదికారికంగా ప్రకటించింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య జూన్ ఏడునుంచి 11వరకూ ఇంగ్లండ్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరుగుతుంది. ఈ మేరకు ఇప్పటికే కొంతమంది భారత క్రికెటర్లు ఇంగ్లండ్‌కు వెళ్లిపోగా ఈనెల 28న ఐపిఎల్ ముగిసిన తర్వాత మొత్తం అందరూ లండన్‌కు చేరుకుంటారు. టెస్టు ఛాంపియన్‌షిప్‌కి ఆదరణపెరిగినా మొదటి ఎడిషన్‌లో ఇచ్చినంత ప్రైజ్‌మనీ ఈ ఎడిషన్‌లోను ఇవ్వబోతున్నట్లు ఐసిసి వెల్లడించింది. 2019: 2021 ఎడిషన్‌లో న్యూజిలాండ్ టీమ్ విజేతగా నిలిస్తే అప్పట్లో కివీస్‌కి రూ.13.23 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. అలాగే రన్నరప్‌గా నిలిచిన భారత్ జట్టుకి రూ.6.61 కోట్లని ఐసిసి ఇచ్చింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2011: 2023 ఎడిషన్‌కోసం ఓవరాల్‌గా రూ.31.4 కోట్ల ప్రైజ్‌మనీని ఐసిసి కేటాయించింది. ఇందులో విజేత రన్నరప్‌కి పెద్ద మొత్తంలో దక్కనుండగా ఆ తర్వాత టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో ప్లేస్ ఆధారంగా మిగిలిన ఏడు జట్లకి ఐసిసి పంచు తుంది. మొత్తం తొమ్మిది టెస్టుదేశాలు ఈ ఛాంపియన్‌షిప్‌లోభాగంగా మ్యాచ్‌లు ఆడాయి. మూడోస్థానంలో నిలిచిన దక్షిణా ఫ్రికాకు 4.50 లక్షల డాలర్లప్రైజ్‌మనీ దక్కనుంది. పాయింట్ల పట్టికలోనాలుగోస్థానంలోనిలిచిన ఇంగ్లండ్‌కు 3.50 లక్షల డాలర్లు, ఐదోస్థానంలోఉన్న శ్రీలంకకు రెండులక్షలడాలర్లు అందుతాయి. ఆరోస్థానంలోనిలిచిన న్యూజిలాండ్, ఏడోస్థానంలో ఉన్న పాకిస్థాన్, ఎనిమిదోస్థానంలోఉన్న వెస్టిండీస్, చివరిస్థానంలోఉన్న బంగ్లాదేశ్‌లకు ఒక్కొజట్టుకు లక్షడాలర్లు అందనున్నాయి.

# ధోనీకి వచ్చే పాపులారిటీ రోహిత్‌కు ఏదీ?: గవాస్కర్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లోముంబయికి అత్యధికంగా ఐదుసార్లు ట్రోఫీని అందించి గొప్ప కెప్టెన్‌గా రోహిత్‌శర్మ కొనసాగుతున్నసంగతి తెలిసిందే. గత ఐపిఎల్‌లోపేలవంగా ప్రదర్శించి తర్వాత పుంజుకుని ఈ సీజన్‌లో తిరిగి తన జట్టును టైటిల్‌రేసులో నిలిపాడు ధోనీ. చెన్నై సారథి ధోనీకి వచ్చినంత పాపులారిటీ రోహిత్‌కు రాలేదని మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో లక్నోపై ఆకాశ్ మధ్వాల్ అద్భుత ప్రదర్శనచేసాడు. ఆతడికి ఛాన్స్ ఇచ్చి ప్రోత్సహించిన సారథి రోహిత్‌పై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఇలాంటి విషయాల్లో చెన్నై సారధి ధోనీకి వచ్చినంతపేరు హిట్‌మ్యాన్‌కు వస్తుందని భావించడంలేదని గావస్కర్ లన్నాడు. నిజానికి ఆతడిపై అంచనాలు పెద్దగా ఉండవు. అయితే ఆతడు ముంబయి జట్టుకు ఐదు టైటిళ్లు తెచ్చాడు. ఒకవేళ ధోనీ సారథ్యంలో మధ్వాల్ ఈప్రదర్శనచేస్తే క్రికెంట్‌ప్రపంచం ఆతడిగురించి ఎంతో గొప్పగా చెప్పేదని కానీ రోహిత్‌పరంగా అలాజరగదని సన్నీ అన్నాడు. లక్నోతో మ్యాచ్‌లో రోహిత్ వ్యూహాలను గవాస్కర్ ప్రశంసించాడు. వధేరాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా తీసుకున్నారని, తొలుత బ్యాటింగ్‌చేస్తున్నపుడు ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటర్లను తీసుకోరు. రోహిత్ మాత్రం ఇక్కడ ఇలాంటినిర్ణయం తీసుకుని రిజల్టు సాధించాడని గవాస్కర్ పేర్కొన్నారు. ఆతడిదే ఈ క్రెడిట్‌అని కితాబునిచ్చాడు.

# అలీబాబాలో కొత్తగా 15వేల కొలువులు!


**చైనా, మే 26:** ఆర్థిక అనిశ్చితితో ప్రపంచమంతా అనేక కంపెనీల్లో నియామకాలు మందగించి లేఆఫ్‌ల బాటపడుతున్న వేళ చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ గుడ్‌న్యూస్ అందించింది. ఈ సంవత్సరం 15వేల మందిని నియమించుకోనున్నట్లు ప్రకటించింది. చైనీస్ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ తన ఆరు ప్రధాన వ్యాపార విభాగాలన్నింటిలో కలిసి ఈ యేడాది మొత్తంగా 15వేల మందిని నియమించుకోనున్నట్లు అలీబాబా గ్రూప్ చైనీస్ మైక్రో బ్లాగింగ్ వెబ్‌సైట్ వీబో ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్త నియామకాల్లో 3వేల మంది యూనివర్సిటీ గ్రాడ్యుయేటర్లను రిక్రూట్ చేయనున్నట్లు తెలిపింది. అంటే ఫ్రెషర్లకు అవకాశం ఇవ్వనుంది. తమ సంస్థలో భారీగా తొలగింపులు జరగనున్నాయని గతంలో వచ్చిన వార్తలను పుకార్లుగా కొట్టిపారేసింది.




ఉద్యోగులు వెళ్లిపోవడం అనేది సాధారణ ప్రవాహంలో భాగమని పేర్కొంది. కాగా అలీబాబాకు చెందిన క్లౌడ్ విభాగం ఉద్యోగ కోతలను ప్రారంభించిందని, సుమారు 7శాతం సిబ్బందిని తగ్గించవచ్చని కూడా ఇటీవల బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. అలీబాబా 15వేల ఉద్యోగాల నియామకాల గురించి వెల్లడించడం ద్వారా బ్లూమ్‌బర్గ్ నివేదిక అవాస్తవం అని తెలియచేసింది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేనియల్ జాంగ్ మే నెల ప్రారంభంలో మొదటిసారిగా కంపెనీ వివరాలను వెల్లడించారు. 2023 మార్చి నాటికి సంస్థలో 2,35,000 మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు.

# ఆరువేల మందికి మెటా గుడ్‌బై

**న్యూయార్క్ మే 26:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్‌ఫామ్స్ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేసింది. తాజాగా మరో 6వేల మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో భాగంగా ఉద్యోగులను తీసివేయనున్నట్లు మార్చిలో సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించిన విషయం విదితమే. దాదాపు 10వేల మందికి ఉద్వాసన పలుకుతామని మార్చిలోనే మెటా ప్రకటించింది. వీటిని ఏప్రిల్, మేలో రెండు విడతలుగా చేపడతామని వెల్లడిం చింది. అందుకనుగుణంగానే ఏప్రిల్‌లో 4వేల మందిని ఇంటికి పంపింది. మిగిలిన 6వేల మందిని తాజాగా తొలగించింది. మార్కెటింగ్, సైట్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ఇంజినీరింగ్, ప్రోగ్రాం




మేనేజ్‌మెంట్ సహా చాలా విభాగాల్లో తొలగింపులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఇంజినీరింగ్‌యేతర విభాగాల్లో అత్యధిక తొలగింపులు ఉన్నట్లు తెలిసింది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు లింక్డిన్ వేదికగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తొలగింపుల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల నూ మెటా ఇంటికి పంపింది. పింక్ స్లిప్స్ అందుకున్న వారిలో భారత్‌లో పలువురు ఉన్నతోద్యోగులు ఉన్నట్లు తెలిసింది. మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ అవినాశ్ పంత్, మీడియా పార్ట్‌నర్‌షిప్స్ డైరెక్టర్ సాకేత్ ఝా సౌరభ్ కూడా ఉద్యోగాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇలా భారత్‌లో మార్కెటింగ్, అడ్మినిస్ట్రేషన్, మానవ వనరుల విభాగాల్లో పలువురు ఉద్యోగాలు కోల్పోయారు.

# లక్ష మార్క్‌నకు చేరనున్న సెన్సెక్స్: జెఫరీస్

**ముంబై, మే 26:** ప్రముఖ అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ సెన్సెక్స్ ఎప్పుడైనా లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని పేర్కొంది. ప్రస్తుతం సెన్సెక్స్ 62,486 వద్ద ఉంది. అంటే ఇక్కడి నుంచి మరో 60 శాతం పెరిగితే కానీ సెన్సెక్స్ లక్ష మార్క్‌ను చేరుకోలేదు. జెఫరీస్ ఈక్విటీస్ గ్లోబల్ హెడ్ క్రిస్టోఫర్ వూడ్ ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. భారత స్టాక్ మార్కెట్ అనిశ్చితుల్లోనూ ముందుకే కొనసాగుతుందన్న అంచనాలను వ్యక్తం చేశారు. సెన్సెక్స్ 1,00,000 మార్క్‌ను




చేరుకునేందుకు ఎంతో సమయం పట్టక పోవచ్చు. భారత్ దీర్ఘకాల బుల్ మార్కెట్ బాటలోనే ఉంది. అవరోధాలను అధిగమించుకుని ముందుకే సాగుతుంది. రాబోయే 12 నెలలకు సంబంధించి ఒక ఆందోళనకరమైన ప్రశ్న ఉదయిస్తోంది. మోడీ తిరిగి ఎన్నికవుతారా? అన్నదే ఈ ప్రశ్న అని క్రిస్టోఫర్ వూడ్ పేర్కొన్నారు. సెన్సెక్స్ 2026 చివరికి లక్ష మార్క్‌ను చేరుకోవచ్చని గతేడాది ఫిబ్రవరిలో క్రిస్టోఫర్ వూడ్ తన అంచనాను వ్యక్తంచేయడం విశేషం. ఆసియా, వర్థమానదేశాల్లో భారత్ దీర్ఘకాలంలో మంచి పనితీఉ చూపిస్తుందని జెఫరీస్ అంచనా వేసింది. దీర్ఘ కాలంలో వాల్యూయేషన్లు నిదానిస్తాయని, భారత్ వృద్ధి అవకాశాల పట్ల ఇన్వెస్టర్లు నమ్మకం ప్రదర్శించొచ్చని పేర్కొంది. భారత్‌లో స్థానిక డిమాండ్ బలంగా ఉంది. ఇది ఈక్విటీ మార్కెట్ల అంచనాలకు మద్దతుగా నిలుస్తుంది. రుణాల్లో వృద్ధి కొద్దిగా నిదానించినా, ఇప్పటికీ బలంగా ఉంది అంటూ తన అంచనాలను వ్యక్తీకరించింది.

# వాణిజ్యం

# ఇంధన ధరల వల్లే జర్మనీ మాంద్యం

**బెర్లిన్, మే 26:** గత సంవత్సరం విపరీతంగా పెరిగిన ఇంధన ధర జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవడానికి కారణమైంది. అలాగే 2022 చివరి నాటికి యూరప్‌లోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి దెబ్బతింది. ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన డేటా ప్రకారం జనవరి-మార్చి కాలంలో జర్మనీ జిడిపి 0.3శాతం క్షీణించింది. ఇది 2022 చివరి త్రైమాసికంలో యూరప్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో 0.5శాతం తగ్గుదలని అనుసరిస్తుంది. వరుసగా రెండు త్రైమాసికాల్లో జర్మన్ ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది. మొదటి త్రైమాసికంలో గృహ వ్యయం 1.2శాతం తగ్గింది. దుకాణదారులు ఆహారం, బట్టలు, ఫర్నిచర్‌పై స్ప్లాష్ చేయడానికి ఇష్టపడరు. గత త్రైమాసికంతో పోలిస్తే ప్రభుత్వ వ్యయం కూడా 4.9శాతం తగ్గింది. అధికంగా పెరిగిన ఇంధన వ్యయాలు ద్రవ్యోల్బణానికి దారితీసింది. గత యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసినప్పుడు యూరోపియన్ ఇంధన ధరలు విపరీతంగా పెరిగాయి. ఆ తర్వాత రష్యా యూరోపియన్ దేశాలకు గ్యాస్ సరఫరాను నిలిపివేసింది. జర్మనీ అత్యవసర పరిస్థితిని ప్రకటించేలా చేసింది. రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా జర్మనీ ఆర్థిక వ్యవస్థ భారీగా ప్రభావితమైంది. రష్యా సహజవాయువు సరఫరా అకస్మాత్తుగా ఆపివేయబడితే, 2023లో దేశ జిడిపి 2.2శాతం తగ్గుతుందని 2022 ఏప్రిల్‌లో జర్మన్ ఎకనామిక్ ఇన్‌స్టిట్యూట్‌ల నివేదిక వెల్లడించింది.




ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న జర్మనీ మాంద్యంలోకి జారుకోవడం ప్రత్యక్షంగా భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయనప్పటికీ ఆ ప్రకంపనల ప్రభావం కొంత ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ పారిశ్రామిక దేశాలలో ఇది చెత్త పనితీరును కలిగి ఉంది.

# రూ.2వేల నోట్లను నిలిపేసిన ఎన్‌బిఎఫ్‌సిలు!

**న్యూఢిల్లీ, మే 26:** ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీ ఇటీవల ఆర్‌బిఐ ఉపసంహారించుకున్న రూ.2 వేల నోట్లను వినియోగదారులకు ఇవ్వడం నిలిపివేసినట్లు తెలిపాయి. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముత్తూట్ ఫిన్‌కార్ప్, ఇండెల్ మనీతో సహా ప్రముఖ గోల్డ్ లోన్ కంపెనీలు తమ కస్టమర్లకు రూ.2వేల నోట్లను జారీచేయట్లేదని స్పష్టం చేశాయి. ఆర్‌బిఐ సెప్టెంబరు 30 వరకు పెద్దనోటు చట్టబద్ధంగాఉంటుందని చెప్పినప్పటికీ ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలు తాజా నిర్ణయం తీసుకున్నాయి. అయితే ఎన్‌బిఎఫ్‌సీలన్నీ రూ.2వేల నోటును ప్రజల నుంచి తీసుకోవడం కొనసాగిస్తున్నాయని, అవసరమైనప్పుడు కెవైసి వివరాలను కోరుతున్నట్లు పేర్కొంటున్నాయి. వినియోగదారులు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో బంగారంపై రుణంతీసుకునే వారికి రూ.2వేల నోటును ఇవ్వడం లేదని ముత్తూట్ ఫిన్‌కార్ప్ డైరెక్టర్ థామస్ జార్జ్ ముత్తూట్ అన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు రైతులు వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేస్తారు. అలాగే స్కూళ్లు, కాలేజీల కోసం అంటూ రానున్న మూడు నెలల పాటు బంగారంపై రుణాలు తీసుకోవడం పెరుగుతాయి. ఈ సమయంలో రూ.2వేల నోట్లను వారికి ఇవ్వడం వల్ల మార్పిడి విషయంలో ఇబ్బందులు పడవచ్చు.



# గల్ఫ్‌లో భారతీయులకు రూ.2వేల నోట్ల కష్టాలు!

**న్యూఢిల్లీ, మే 26:** రూ.2వేల నోట్లు ఉపసంహరణ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు, భారత పర్యాటకులకు కష్టాలు తెచ్చిపెడుతోంది. వాటిని మార్చుకునేందుకు ఆయా దేశాల్లోని మనీ ఎక్స్‌ఛేంజీలు నిరాకరిస్తున్నాయి. ఫలితంగా నోట్ల మార్పిడి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. మరీ ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లోని మనీ ఎక్స్‌ఛేంజీలు నోట్లు మార్చేందుకు నిరాకరిస్తున్నాయి. భారతీయ టూరిస్టుల నుంచి ఆ నోట్లను తీసుకుంటే మళ్లీ తాము వాటిని మార్చుకోగలమో, లేదోనన్న అనుమానం వారిని వేధిస్తోంది. అందుకనే ఎందుకొచ్చిన గొడవ అంటూ వాటిని తీసుకునేందుకు నిరాకరిస్తున్నాయి. నోట్లను భారతీయ బ్యాంకుల్లోనే మార్చు కోవాలని చెబుతున్నాయని పర్యాటకులు వాపోతున్నారు. దీంతో ఏం చేయాలో తమకు పాలుపోవడం లేదని వాపోతున్నారు. రూ.2వేల నోటును చలామణి నుంచి ఉపసంహరిస్తుండడం వల్ల తమ వద్ద ఇప్పటికే పేరుకు పోయిన నోట్లకు ఎక్స్‌ఛేంజ్ రేటు బాగా తగ్గిపోతోందని వారు భయపడుతున్నారని తెలుస్తోంది. అందుకే కొత్తగా మళ్లీ రూ.2వేల నోట్లను తీసుకోవడం లేదని తెలిసింది.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప నష్టాల్లో కొనసాగిన సూచీలు వెంటనే లాభాల్లోకి మళ్లాయి. చివరి వరకు అదే ట్రెండ్ కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 629 పాయింట్లు పెరిగి 62,502కి చేరింది. నిఫ్టీ కూడా 178 పాయింట్లు పెరిగి 18,499కి చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.79శాతం, సన్‌ఫార్మా 2.36 శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2.02శాతం, హిందుస్థాన్ యూని లీవర్ 1.89శాతం, విప్రో 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.61శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 0.36శాతం, ఎన్‌టిపిసి 0.03శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.